**రిపబ్లిక్ డే శుభాకాంక్షలు**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా॥ గిరీష్ కుమార్ సంఘీ,
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-1-2024 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 356 పేజీలు : 10+4 వెల : 6.50



పారిశ్రామికాభివృద్ధికోసం మాస్టర్‌ప్లాన్: మంత్రి శ్రీధర్‌బాబు 6లో


**తెలంగాణకు 22, ఏపికి 9 రిపబ్లిక్‌డే పోలీసు పతకాలు**








## చిరంజీవి, వెంకయ్యకు
# పద్మ విభూషణ్

### 132 మందికి 'పద్మ'పురస్కారాలు ప్రకటించిన కేంద్రం

### ఐదుగురికి పద్మవిభూషణ్

### 17మందికి పద్మభూషణ్.. 110 మందికి పద్మశ్రీలు

**న్యూఢిల్లీ, జనవరి 25:** వివిధరంగాల్లో సేవలందించిన నిష్ణాతులకు కేంద్ర ప్రభుత్వం పద్మ అవార్డులుప్రకటించింది. కళలు, సాంస్కృతికం, ప్రజావ్యవహారాలు, వైద్యరంగం సామాజిక సేవల రంగాల్లో అనితరసాధ్యమైన సేవలందించినందుకు గాను వివిధ రంగాల ప్రముఖులకు ఈ అవార్డులు లభించాయి. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వంపద్మపురస్కారాలను కూడా ప్రకటించడం విశేషం. ప్రముఖ సినీనటుడు చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో పాటుఐదుగురిని కేంద్రం పద్మవిభూషణ్‌తో గౌరవించింది. ఈ ఏడాది మొత్తం 132 మందికి పురసానకరలుప్రకటించగా వీటిలో ఐదుగురికి పద్మవిభూషణ్, 17 మందికి పద్మభూషణ్, 110 మందికి పద్మశ్రీ అవార్డులు దక్కాయి. దేశ అత్యున్నత పురసానకరమైన భారత రతన్నను బీహార్ జననాయక్

≫2

## అవును.. నేనే తెలంగాణ
# పునర్నిర్మాణ మేస్త్రీని



### గతంలో రైతుబంధు ఆపిన మీరా మాట్లాడేది?

### సోనియా, రాహుల్‌ను వేధించేందుకు ఇడి, సిబిఐలతో కేసులు పెట్టిస్తున్న మోడీ

### బూత్‌లెవెల్ కార్యకర్తల సమావేశంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,జనవరి 25,ప్రభాతవార్త:** విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణ మేస్త్రీని నేను బిఆర్ఎస్ అక్రమాలు వెలికితీసి మిమ్మల్ని వంద మీటర్ల లోతులో పాతిపెట్టి ఘోరీకట్టే మేస్త్రీని అని తెలంగాణ ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఎల్బీ స్టేడియంలో తెలంగాణ కాంగ్రెస్ బూత్ లీడర్స్ కన్వెన్షన్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెలాఖరుకు ఇంద్రవెల్లికి వస్తు న్న కాసుకోండి నా బిడ్డిల్లారా అంటూ ప్రతిపక్షాలను హెచ్చరిస్తూ లోకసభ ఎన్నికల్లో పాల్గొనే బూత్ లెవల్ కార్యకర్తలో సమరోత్సాహం నింపారు.17 పార్లమెంట్ నియోజకవర్గాలలో నేనే బహిరంగసభలు పెడుతాను మొన్నటి ఎన్నికల్లో మీ పార్టీని మాత్రేమ ఓడించాం ఈ ఎన్నికల్లో గెలిచి బిల్లా రంగాలను తెలంగాణ సరిహద్దులు దాటిస్తాము అని హెచ్చరికలు జారీచేశారు. బిల్లా, రంగాలు ఎక్కువ తక్కువ మాట్లాడుతున్నారు. చార్లెస్ శోభరాజ్ ఇంటో దుప్పటి పట్టుకొని పడుకున్నాడు అని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. పులి బయటికి వస్తుంది అన్నాడు కదా రమ్మని చెప్పండి బోను పట్టుకొని రెడిగా ఉన్నాము అని ఆయన అన్నారు. మోడీ కేడి రెండు ఒక్కటే నాణేనికి మోడీ ఒకవైపు కెసిఆర్ మరోవైపు అని ఆయన అభివర్ణించారు. ఇక్కడ ఒకటో రెండో సీట్లు గెలిచినా కెసిఆర్ మోడీకి తాకట్టు పెడుతారని రేవంత్‌రెడ్డి జోస్యం చెప్పారు. కెసిఆర్ నీ పీక పిసుక బాధ్యత మాపార్టీ తీసుకొంది అని ఆయన హెచ్చరించారు. ఇంది రమ్మ కమిటీలు వేస్తాము అందులో భూత్‌లెవల్ కమిటీలు వేస్తాము అందులో బూత్‌లెవల్ కమిటీ సభ్యులు ఉంటారని ముఖ్యమంత్రి తెలిపారు. దేశంకోసం గాంధీకుటుంబం ఎన్నోత్యాగాలు చేశారని

≫2



హైదరాబాద్‌లో గురువారం కాంగ్రెస్ బూత్‌లెవెల్ సమావేశంలో పాల్గొన్న పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, సిఎం రేవంత్, కెసి వేణుగోపాల్ తదితరులు

# కుట్రలు చేస్తున్న మోడీ

### రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేస్తున్నారు..

### ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

7లో

## వారసత్వ సంపదకు
# చిహ్నం 'అయోధ్య'

### 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశం



గురువారం న్యూఢిల్లీలో జాతినుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, జనవరి 25:** చరిత్రాత్మకమైన అయోధ్యరామమందిర ప్రారంభోత్సవంభారత నాగరికత వారసత్వ సంపదకు చిహ్నమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేరొనకన్నారు. ప్రజల నమ్మకమే కాకుండా న్యాయవ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి కూడా ఈ అయోధ్య రామమందిర నిర్మాణం స్పష్టంచేస్తుందన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతిజాతికి సందేశం ఇచ్చారు. ప్రపంచదేశాలన్నింటికంటే నేడు భారత్‌లో సొంత ఇల్లులేని కుటుంబాలు అత్యంత తక్కువగా ఉండటం మనకు గర్వకారణమని సంక్షేమపథకాలు ప్రపంచంలో ఏదేశంలోనూ లేనివిధంగా అమలు అవుతున్నా యని గుర్తుచేసారు. భారత రత్న అవార్డు పొందిన బీహార్ మాజీ

≫2



## వ్యవసాయ రుణ లక్ష్యం
# 24 లక్షల కోట్లు!

### 34 శాతం పెరగనున్న మూలధన వ్యయం

### ద్రవ్యలోటు 5.3 శాతానికి తగ్గించే లక్ష్యం

### ఆదాయ పన్ను కొత్త విధానంలో శ్లాబుల సవరణ

### తుది దశకు 2024-25 కేంద్ర మధ్యంతర బడ్జెట్ కసరత్తు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** మోదీ ప్రభుత్వానికి ఇది చివరి బడ్జెట్ కావడంతో అన్ని వర్గాల వారు 2024-25 మధ్యంతర బడ్జెట్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఏ రాష్ట్రానికి ఎంత బడ్జెట్ కేటాయిస్తారో అనేదానిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో సహా వివిధ రాష్ట్రాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రెండోసారి నరేంద్ర మోదీ ప్రభుత్వ చివరి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇందులో వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వనుంది. ఈ నేపథ్యంలో వ్యవసాయానికి దాదాపు 24లక్షలకోట్ల రూపాయలను కేటాయించే అవకాశ ఉన్నట్లు సమాచారం. ముఖ్యంగా లోటు బడ్జెట్ తీర్చాలని కేంద్రం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ద్రవ్య లోటును తగ్గించే దిశగా వచ్చే 2024-25 మధ్యంతర బడ్జెట్‌కు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ చేస్తున్న రూపకల్పన చివరి దశకు చేరుకుంది. డిజిటలైజేషన్‌ను పెంచడం ద్వారా ఆర్థిక వృద్ధి పటిష్టం చేయడంతో పాటు, అదే సమయంలో వృధా ఖర్చులను తగ్గించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. ఈ నేపథ్యంలోనే ద్రవ్యలోటును 5.3 శాతానికి తగ్గించే లక్ష్యంతో ఓట్ ఆన్ అకౌంట్‌కు నడుం కట్టింది. మొత్తంగా 2025-26 నాటికి ద్రవ్య లోటును జిడిపిలో 4.5 శాతానికి తగ్గించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇక వరుసగా మూడో సంవత్సరం మూలధన పెట్టుబడి వ్యయం 34 శాతం చొప్పున రూ.13 లక్షల కోట్లకు పెరిగింది. స్థూల దేశీయోత్పత్తి (జిడిపి)లో మొత్తం మూలధన పెట్టుబడి వ్యయం దాదాపు 3.6 శాతంగా ఉంటుందని అంచనా. మరోపక్క 2024-25 ఓట్ ఆన్ ఆకౌంట్ బడ్జెట్‌లో వ్యవసాయ రుణ లక్ష్యాన్ని 22 నుండి 25 లక్షల కోట్ల రూపాయలకు పెంచుతున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. ప్రస్తుత 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో వ్యవసాయ రుణ లక్ష్యం 20 లక్షల కోట్ల రూపాయలుగా ఉంది. డిసెంబరు నాటికి వ్యవసాయ రుణ లక్ష్యంలో 82 శాతం సాధించగా, ఈ కాలంలో ప్రైవేటు, ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా దాదాపు 16.37 లక్షల కోట్ల రూపాయలను రైతాంగానికి మంజూరు చేసింది. ప్రస్తుతం ప్రభుత్వం అన్ని ఆర్థిక సంస్థలకు 3 లక్షల రూపాయల వరకూ స్వల్పకాలి వ్యవసాయ రుణాలపై 2 శాతం వడ్డీ రాయితీని అందిస్తోంది. ఈ లెక్కన రైతులు ఏటా 7శాతం రాయితీపై 3 లక్షల రూపాయల వరకూ వ్యవసాయ రుణాలు పొందుతున్నారు. అంతేకాకుండా సకాలంలో రుణాలు చెల్లించే రైతులకు ఏడాదికి 3 శాతం అదనపు వడ్డీ

≫2



# టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌గా మాజీ డిజిపి మహేందర్ రెడ్డి

### కమిషన్ సభ్యులుగా విశ్రాంత ఐఎఎస్ అధికారిణి అనితా రాజేంద్రన్, అమీరుల్లా ఖాన్, ప్రొఫెసర్ నర్రి యాదయ్య, యరబాది రాంమోహన్ రావు, పాల్వాయి రజనీ కుమారి

### మరో 5 మంది సభ్యుల నియామకం.. ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి నియమతులయ్యారు. ఆయనతోపాటు మరో ఐదుమందిని సభ్యులుగా నియమించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం గురువారం జారీ చేసింది. టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్‌గా మాజీ డీజీపీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్ 11ను జారీ చేశారు. కమిషన్ చైర్మన్‌గా

≫2



గురువారం హైదరాబాద్‌లో పలు పరీక్షల తేదీలను వెల్లడిస్తున్న అధికారులు

# ఇఎపి సెట్‌గా మారిన ఎంసెట్

### సెట్స్ తేదీలు ప్రకటించిన విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వివిధ ఉన్నత విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ పరీక్షలు మే నెలలోనే కొన్ని నిర్వహిస్తూ జూన్ రెండో వారంలోగా అన్ని ప్రవేశ పరీక్షలను పూర్తి చేయనున్నారు. ఈ ఏడాది నుంచి ఎంసెట్ పరీక్షను ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ (ఏఈపీ) కామన్ ఎంట్రన్స్ టెస్ట్-(ఏఈపీ సెట్)గా కొనసాగించనున్నారు.

≫2

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా
# కోదండరాం, అమీర్ అలీఖాన్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 25:** రాష్ట్రంలో గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీలు నియామకం అయ్యారు. ప్రభుత్వం సిఫార్సు చేసిన ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీఖాన్ పేర్లకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోద ముద్ర వేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు సంబంధించి ప్రతిపాదనలు పంపింది. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన కోదండరాం, సియాసత్ పత్రిక రెసిడెంట్ ఎడిటర్ జావెద్ అలీఖాన్ కుమారుడు మీర్ అమీర్ అలీఖాన్‌లను ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను గవర్నర్ ఆమోదించారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల కోసం పలువురి పేర్లు పరిశీలనకు వచ్చాయి. షబ్బీర్‌అలీ, అలీ మస్కతి,జాఫర్ జావేద్ పేర్లు కూడా పరిశీలనకు వచ్చాయి. షబ్బీర్ అలీకి ప్రభుత్వ సలహాదారు పదవిని కట్టబెట్టారు. దీంతో ఆయన ఎమ్మెల్సీ రేసు నుంచి వైదొలిగారు. త్వరలోనే 54 కార్పొరేషన్లకు చైర్మన్లు రేవంత్ సర్కార్ నియమించనుంది. పార్లమెంట్ ఎన్నికల నాటికి నామినేటెడ్ పదవుల భర్తీతో పాటు ఎన్నికల హామీలను అమలు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. అందులో కనీసంగా 20 నామినేటెడ్ పోస్టులలైనా భర్తీ చేయాలని యోచిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక వర్గాలను,సంఘాలను ఏక తాటి పైకి తీసుకురావడంతో ప్రొఫెసర్ కోదండరాం ప్రధాన పాత్ర పోషించారు. తెలంగాణ వచ్చాక తెలంగాణ జన సమితిని స్థాపించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. దీంతో కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. టిఎస్‌పిఎస్సీ చైర్మన్‌గా నియమిస్తారని వార్తలు వచ్చినప్పటికీ మాజీ డిజిపి మహేందర్‌రెడ్డిని చైర్మన్‌గా నియమితులయ్యారు. కొద్దిరోజులుగా కోదండరామ్‌ను మండలికి పంపుతారంటూ వార్తలు

≫2



# రాహుల్ గాంధీపై కేసు.. సిఐడికి బదలీ

**గువాహటి, జనవరి 25:** కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అస్సాంలో నిర్వహించిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో ఇటీవల ఉద్రికత్త పరిస్థితులు చోటు చేసుకున్న విషయం విదితమే. దీంతో రాహుల్ సహా ఇతర నేతపై రాష్ట్ర పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా దీన్ని సిఐడికి బదిలీ చేశారు. ఈ వ్యవహారంలో సమగ్రమైన దర్యాప్తు కోసం కేసును సిఐడికి అప్పగిస్తున్నట్లు రాష్ట్ర డిజి వెల్లడించారు. ఇటీవల రాహుల్ యాత్ర గువాహటిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా ఈ ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ట్రాఫిక్ కారణాల దృష్ట్యా నగరంలో ఈ యాత్ర చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. అందుకు బదులుగా బైపాస్ నుంచి వెళ్లాలని సూచించింది. ఈ క్రమంలోనే యాత్ర నగరంలోకి ప్రవేశించకుండా పోలీసులు బారికేడ్లను అడ్డుపెట్టారు. అయితే కాంగ్రెస్ కార్యకర్తలు వాటిని తోసుకుని ముందుకు దూసుకెళ్లారు. దీంతో పోలీసులు, పార్టీ నాయకుల మధ్య తోపులాట జరిగింది. సమూహాన్ని రాహుల్ రెచ్చగొట్టారని ఆరోపిస్తూ ఆయనపై కేసు నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఆదేశించారు. యాత్ర పేరుతో అస్సాంలో శాంతి భనరదతలకు విఘాతం కలిగించడమే కాంగ్రెస్ ఉద్దేశమని, లోక్‌సభ ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీని అరెస్టు చేస్తామని సిఎం పేర్కొన్నారు.

## మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక అసెంబ్లీలో
# చర్చిస్తాం

### కెటిఆర్ భ్రమల్లో బతకడం మానేయాలి: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, జనవరి25,ప్రభాతవార్త:** మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి కుంగుబాటుపై ప్రభుత్వం వేసిన విజిలెన్స్ విచారణ నివేదకను అసెంబ్లీలో

≫2



హైదరాబాద్‌లో గురువారం బూత్‌లెవెల్ సమావేశానికి హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు

# నేనే తెలంగాణ పునర్నిర్మాణ మేస్త్రీని

గుర్తుచేశారు. ఎమ్మెల్యేగానో, ఎంపిగానో ఎన్నికైన ఆరు నెలలు కాకముందే రాష్ట్రమంత్రో కేంద్రమంత్రో కావాలని డిమాండ్ చేసే ప్రస్తుతరోజుల్లో రాహుల్ గాంధీ ఏనాడు తనకు మంత్రి పదవో ప్రధానమంత్రి పదవి అడగలేదని దేశం కోసం పదవులు తృణప్రాయంగ వదిలే కుటుంబం అని ముఖ్యమంత్రి కీర్తించారు. స్వతంత్ర పోరాటంలో బిజెపి పాత్ర ఏంటిదో తెలుపాలని ఆయన నిలదీశారు. తెలంగాణ ఇచ్చిన గాంధీ పార్టీనిని మనం పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మనకు మోడీతో యుద్ధం గల్లిలోని బిల్లా రంగాలతో కాదు అని ఆయన బూత్‌లెవల్ కార్యకర్తలకు ఉద్బోదించారు. జనాలు బిఆర్ఎస్‌ను ఊరికే ఓడగొట్టలేదు జనాలకు ఇచ్చిన హామిలు అమలు చేయలేదు. కాబట్టి జనాలు బిఆర్ఎస్ ఓడగొట్టారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో మేము ఇచ్చి హామిలు అమలుచేస్తాం ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలు చేశామని ఆయన అన్నారు. ఫిబ్రవరిలో మరో రెండు గ్యారెంటీలు కూడా అమలు చేస్తాం అని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు రైతు బంధు పూర్తిగా వేస్తాము అని చెప్పారు. గతంలో మార్చినెల వరకు రైతుబంధు వేయని వీరు మాపై విమర్శించారు. మేం కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా వ్యవహరిస్తామని వారి పార్టీకి చేసిన సేవలు గుర్తించి అవకాశాలు ఇస్తామని తెలిపారు. కెసిఆర్ నువ్వు రాజ్యసభ సభ్యులుగా ఎవరిని చేశావు కరోనా కాలంలో వేల కోట్లు దోచుకున్న పార్థసారథిరెడ్డి, రవిచంద్ర, దామోదరలను రాజ్యసభ సభ్యులను చేశావు అని రేవంత్ అన్నారు. కాంగ్రెస్‌లో చిన్న చిన్న కార్యకర్తలకు టికెట్లు ఇస్తే ఎమ్మెల్యేలు అయ్యారు. మరి నువ్వు ఎవరికి టికెట్ ఇచ్చావు. కాంగ్రెస్ ఒక దళితున్ని ఏఐసిసి చీఫ్ చేసింది మరినువ్వు ఎవర్నీ చేశారు అని ఆయన కెసిఆర్‌ను నిలదీశారు. 14 స్థానాల్లో ఎంపిలు సునాయాసంగా మన పార్టీ గెలుస్తోందని అన్నారు.

**బూత్‌లెవల్ కార్యకర్తలు ఇల్లిల్లు సందర్శించాలి : దీపాదాస్ మున్షీ**

పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో అత్యధిక స్థానాలు గెలుచుకోవడానికి బూత్ లెవల్ కార్యకర్తలు ఇల్లిల్లు సందర్శించి ఓటర్లతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని దీపాదాస్ మున్షీ అన్నారు. మోడీని ఓడించేందుకు రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి చేసేందుకు మనం కృషిచేయాలని అన్నారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటుకు మనం ఎంతో కఠినమైన పనిని చేసిచూపించాం అని అన్నారు. 17 ఎంపి స్థానాలు గెలిపించాలని ఆమె కోరారు.

# వ్యవసాయ రుణ లక్ష్యం 24 లక్షల కోట్లు!

రాయితీని కూడా అంద చేస్తోంది. కేంద్రీకృత విధానంలో భాగంగా వ్యవసాయ మంత్రిత్వ శాఖ క్రెడిట్‌పై ప్రత్యేక విభాగాన్ని కూడా రూపొందించనుంది. దీంతో వివిధ వ్యవసాయ, అనుబంధ కార్యకలాపాల కోసం రుణ పంపిణీ గత 10 ఏళ్లలో లక్ష్యం కంటే ఈ కొత్త బడ్జెట్‌లో ఎక్కువ ఉంటుందని అంచనా. ఇక పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయడం లేదు. అయితే కొత్త విధానంలో పన్ను శ్లాబులను సవరిస్తున్నారు. దీని ప్రకారం ప్రాథమిక మినహాయింపు పరిమితి 2.5 లక్షల నుండి రూ.3 లక్షలకు పెంచబడుతోంది. అయితే పన్ను రాయితీ 2 లక్షల నుండి రూ.7 లక్షలకు పెరిగింది. అలాగే పాత విధానంలో లభించే 50 వేల స్టాండర్డ్ డిడక్షన్ కొత్త దానికి కూడా పొడిగించింది. అలాగే వైద్య, విద్య రంగాలకు ప్రాధాన్యత కల్పించే ఉద్దేశ్యంతో కేటాయింపులు జరుపుతున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు.

# ఇఎపి సెట్‌గా మారిన ఎంసెట్

మిగిలిన సెట్స్ యధావిధిగానే కొనసాగనున్నాయి. మే 6న ఈసెట్‌తో ప్రారంభమయ్యే ప్రవేశ పరీక్షలు జూన్ 10 నుంచి 13 వరకు ఫిజికల్ ఎడ్యుకేషన్ సెట్‌తో ముగియనున్నాయి. ఇందుకు సంబంధించిన తేదిలను గురువారం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ మహమూద్, ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, కేయూ వీసీ ప్రొఫెసర్ టీ రమేష్, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నర్సింహారెడ్డి, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మే 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ విభాగపు పరీక్షలను నిర్వహించనుండగా.. మే 12 నుంచి 13 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను కొనసాగిస్తారు. వివిధ ప్రవేశ పరీక్షలను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ కోసం అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. మే 06న ఈసెట్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. మే 9 నుంచి 13 వరకు ఎంసెట్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఎంసెట్ పరీక్షలను జేఎన్‌టీయూ నిర్వహిస్తుంది. మే 23న ఎడ్ సెట్ పరీక్షను మహాత్మాగాంధీ యూనివర్సిటీ నిర్వహించనుంది. జూన్ 03న లాసెట్, పీజీలాసెట్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీనే నిర్వహించనుంది. జూన్ 4, 5 తేదిల్లో ఐ సెట్ పరీక్షను కాకతీయ యూనివర్సిటీ నిర్వహించనుంది. జూన్ 6 నుంచి 8 వరకు పీజీ ఈసెట్ పరీక్షలను జేఎన్‌టీయూ నిర్వహించనుంది. జూన్ 10 నుంచి 13 వరకు ఫిజికల్ ఎడ్యుకేషన్ సెట్‌ను శాతవాహన యూనివర్సిటీ నిర్వహించనున్నట్లు లింబాద్రి తెలిపారు.

# ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్

వచ్చాయి. అందుకు అనుగుణంగా ఆయన గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవికి ఎంపికయ్యారు. కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి కేబినెట్‌లోకి తీసుకుంటారని ప్రచారం జరుగుతోంది. ఆయనకు విద్యాశాఖ మంత్రిత్వాన్ని అప్పగించవచ్చునని అంటున్నారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:25/01/24

DAY - SINGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 718707
2nd Prize Rs.7000/- 11232
3rd Prize Rs.3500/-
00000 04336 20120 24606 37307
39540 40970 58573 81674 97142
4th Prize Rs.200/-
0361 0598 1238 4838 6152 6178 6888
7570 7601 9283
5th Prize Rs.100/-
0891 1677 2659 3635 4251 6213 7846
8222 8322 9857
6th Prize Rs.50/-
0209 1320 3366 4463 5734 7049 8398
0373 1472 3424 4479 5753 7215 8417
0409 1499 3559 4619 5946 7242 8467
0696 1547 3667 4656 6146 7274 8474
0838 1578 3668 4666 6402 7292 8832
0839 1872 3673 4783 6447 7310 8948
0950 2318 3684 4957 6453 7402 8987
0955 2367 3782 4977 6559 7442 9227
1040 2407 3975 5179 6595 7673 9343
1075 2434 4000 5260 6603 7706 9677
1094 2674 4008 5313 6614 7714
1117 2699 4199 5336 6794 7716
1122 2809 4364 5379 6797 7813
1267 3009 4379 5677 6821 7917
1270 3229 4383 5731 7042 8193

DAY - KUIL SERIES Dr No:223
1st Prize Rs.100000/- 544545
2nd Prize Rs.7000/- 37015
3rd Prize Rs.3500/-
03224 09239 11422 23427 26770
38267 50268 73180 76970 98582
4th Prize Rs.200/-
0325 0627 4419 4589 4863 6735 7506
7517 7617 9172
5th Prize Rs.100/-
1268 1516 3812 4700 6231 6385 7144
7200 8150 8367
6th Prize Rs.50/-
0245 1673 3120 4452 6584 7746 8902
0392 1803 3151 4493 6603 7846 8931
0465 1851 3218 4732 6995 7865 8942
0513 2069 3231 4841 7016 8055 8987
0570 2146 3467 4963 7059 8093 9011
0592 2266 3611 5028 7215 8227 9019
0682 2302 3640 5666 7259 8297 9027
0930 2380 3711 5946 7324 8310 9580
0937 2402 3899 5968 7477 8363 9926
1059 2430 3947 6024 7526 8487 9950
1172 2489 4092 6347 7553 8533
1317 2502 4149 6415 7562 8559
1480 2911 4163 6468 7594 8768
1549 2919 4322 6533 7628 8801
1616 3023 4441 6538 7684 8874

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:25/01/24

DAY - ROSA SERIES Dr No:223
1st Prize Rs.100000/- 379573
2nd Prize Rs.7000/- 28716
3rd Prize Rs.3500/-
04462 30103 42552 47784 66305
69689 70258 72868 74623 87091
4th Prize Rs.200/-
0212 1142 2046 2842 4484 6550 7190
7220 8086 8982
5th Prize Rs.100/-
0288 0822 1190 1290 2964 4338 4734
8017 8445 9234
6th Prize Rs.50/-
0070 1950 2980 4902 6246 7568 8666
0102 2069 3006 4922 6285 7611 8702
0322 2196 3044 5056 6328 7663 8842
0541 2329 3269 5243 6338 7690 8986
0578 2373 3337 5280 6416 7755 9170
0651 2436 3350 5283 6574 7955 9230
0788 2466 3351 5394 6694 8000 9706
1051 2594 3364 5469 6954 8085 9842
1100 2616 3474 5827 7006 8233 9927
1289 2719 3579 5892 7118 8306 9938
1365 2790 3642 5894 7228 8325
1422 2848 3876 5896 7470 8406
1697 2873 4093 5913 7475 8413
1702 2911 4535 6041 7518 8418
1735 2942 4879 6170 7567 8505

DAY - DEAR SERIES Dr No:223
1st Prize Rs.100000/- 273570
2nd Prize Rs.7000/- 76822
3rd Prize Rs.3500/-
00893 08512 09994 14854 42431
62441 65852 69857 72556 95950
4th Prize Rs.200/-
0055 0110 0776 2882 4726 4871 6650
6850 7504 7579
5th Prize Rs.100/-
0213 0940 4629 5735 5919 6446 6514
7987 8159 9708
6th Prize Rs.50/-
0012 1658 2942 3899 5528 6968 8919
0124 1807 3014 4002 5558 7163 8997
0228 1835 3019 4038 5624 7200 9001
0503 1963 3038 4099 5797 7221 9059
0517 2110 3055 4204 5822 7279 9106
0581 2127 3066 4431 5995 7303 9150
0668 2270 3328 4511 6087 7340 9278
0685 2346 3418 4840 6140 7393 9374
0894 2393 3476 4946 6216 7567 9498
0975 2581 3553 4983 6285 7589 9823
1087 2640 3592 5005 6422 7814
1372 2752 3665 5090 6647 7856
1412 2820 3855 5133 6829 8102
1510 2848 3866 5358 6891 8734
1617 2913 3867 5455 6928 8838

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:25/01/24

DAY - THANGAM SERIES Dr No:223
1st Prize Rs.100000/- 914176
2nd Prize Rs.7000/- 05282
3rd Prize Rs.3500/-
05729 10904 25304 31740 38293
46598 62932 74130 91570 93619
4th Prize Rs.200/-
0838 1102 1350 2854 4717 4956 5670
5999 6360 7902
5th Prize Rs.100/-
3160 3599 3909 4336 4693 5577 6045
6692 7324 9879
6th Prize Rs.50/-
0122 1693 3241 4396 5396 6440 8509
0242 1719 3588 4415 5552 6487 8622
0374 1823 3604 4528 5649 6763 8732
0389 1847 3632 4627 5691 6946 9192
0420 1930 3663 4629 5694 7092 9458
0586 2015 3810 4633 5748 7361 9502
0661 2214 3825 4681 5797 7424 9655
0675 2234 3930 4793 5808 7544 9672
0706 2248 3933 4999 6030 7611 9842
0830 2380 3954 5031 6078 7688 9881
0958 2511 3960 5066 6174 7920
1246 2906 4141 5110 6213 7940
1327 3075 4157 5233 6226 8200
1328 3224 4200 5248 6241 8206
1660 3238 4319 5262 6334 8414

DAY - VAIRAM SERIES Dr No:82
1st Prize Rs.50000/- 173701
2nd Prize Rs.7000/- 81611
3rd Prize Rs.3500/-
30535 31233 41590 41850 46483
51155 53228 79407 87203 98303
4th Prize Rs.200/-
1261 1580 2184 2851 3656 5166 5425
5826 6446 7183
5th Prize Rs.100/-
0950 1062 1280 1518 1578 2826 3185
4896 6787 7261
6th Prize Rs.50/-
0062 1669 3267 4445 5858 7422 9308
0213 1678 3419 4684 6058 7794 9344
0476 1813 3585 4734 6186 7864 9440
0480 1815 3643 4778 6309 7945 9684
0484 1820 3734 4902 6454 7968 9705
0684 1995 3999 5063 6492 8275 9871
0687 2068 4012 5113 6546 8296 9891
0758 2415 4056 5147 6577 8403 9907
1004 2441 4117 5173 6963 8860 9924
1060 2713 4159 5215 7079 8916 9957
1183 2732 4172 5240 7086 8919
1460 2752 4177 5395 7098 9008
1500 2859 4247 5447 7255 9080
1538 3099 4404 5452 7332 9197
1562 3110 4414 5761 7367 9224

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:25/01/24

DAY - NALLANERAM SERIES Dr No:223
1st Prize Rs.50000/- 633259
2nd Prize Rs.7000/- 57439
3rd Prize Rs.3500/-
05441 09309 20171 30431 32263
41842 53355 72408 74492 99810
4th Prize Rs.200/-
0030 1869 3194 4417 6695 7767 9069
9489 9844 9882
5th Prize Rs.100/-
0112 1246 1288 1512 2027 2375 6094
6413 7382 9468
6th Prize Rs.50/-
0062 1992 3300 5363 6842 8131 9432
0069 2261 3353 5594 7088 8139 9502
0090 2317 3387 5685 7091 8163 9558
0176 2388 3512 5815 7105 8181 9569
0292 2423 4048 5970 7207 8337 9593
0378 2493 4300 6147 7295 8414 9699
0435 2627 4433 6206 7619 8493 9704
0483 2661 4434 6344 7665 8574 9747
0552 2928 4437 6348 7911 8657 9873
1123 2966 4586 6415 8006 8774 9990
1145 3024 4594 6451 8017 9022
1204 3026 4772 6456 8029 9105
1251 3050 4925 6523 8030 9130
1669 3127 4946 6539 8120 9150
1894 3230 5084 6774 8130 9395

DAY - MANI SERIES Dr No:82
1st Prize Rs.50000/- 449387
2nd Prize Rs.7000/- 90448
3rd Prize Rs.3500/-
00109 01460 07013 25388 64769
64989 71412 71530 83909 99562
4th Prize Rs.200/-
0110 0558 5451 5498 6367 6849 7614
7790 8699 9441
5th Prize Rs.100/-
0737 2059 2326 2367 4168 5884 6551
7603 8185 9007
6th Prize Rs.50/-
0226 2387 4420 5582 6742 7762 9530
0234 2478 4534 5741 6789 7767 9541
0318 2795 4587 5777 6811 7800 9599
0359 2805 4607 5881 6815 7853 9600
0402 2957 4639 5929 6825 7861 9674
0577 3096 4916 5998 6953 8558 9889
0807 3110 4952 6014 6956 8862 9909
0912 3311 4967 6019 7190 8933 9969
1161 3482 5171 6020 7320 8976 9976
1685 3531 5192 6025 7402 9077 9999
1745 3897 5341 6026 7408 9097
1844 4004 5368 6209 7533 9182
1889 4093 5394 6308 7598 9187
1997 4224 5477 6436 7628 9245
2327 4315 5504 6532 7629 9438

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:25/01/24

DAY - KUMARAN SERIES Dr No:223
1st Prize Rs.50000/- 923989
2nd Prize Rs.7000/- 54627
3rd Prize Rs.3500/-
02175 25225 49695 53799 59334
65512 67704 70662 72798 76005
4th Prize Rs.200/-
0402 0990 3199 3494 4084 4949 6055
6998 8051 8479
5th Prize Rs.100/-
0054 0090 2338 2627 2906 3095 4156
4908 4922 9555
6th Prize Rs.50/-
0043 1292 3194 5233 6824 8026 8826
0116 1430 3331 5297 6859 8181 9103
0168 1570 3388 5334 7005 8196 9229
0320 1791 3408 5341 7087 8227 9230
0330 1880 3460 5441 7127 8265 9291
0349 1900 3509 5497 7196 8272 9381
0766 1910 3804 5660 7329 8310 9462
0822 2189 3935 5812 7607 8389 9561
0846 2231 3967 5991 7669 8439 9918
0869 2301 4318 6024 7706 8458 9966
0888 2370 4414 6033 7822 8515
0988 2484 4492 6351 7857 8556
1037 2660 4800 6396 7877 8640
1143 3064 4808 6612 8002 8751
1234 3138 5116 6654 8024 8777

DAY - VISHNU SERIES Dr No:223
1st Prize Rs.50000/- 437506
2nd Prize Rs.7000/- 67919
3rd Prize Rs.3500/-
03595 08670 13481 44330 51371
56308 72125 85727 86170 89224
4th Prize Rs.200/-
1441 2511 2980 3335 5704 6017 8000
8538 9212 9861
5th Prize Rs.100/-
1653 1886 1887 3987 4663 5750 7061
7730 8713 9779
6th Prize Rs.50/-
0010 2456 3710 4471 6176 7803 9366
0043 2583 3856 4494 6278 8019 9437
0156 2657 3957 4659 6487 8151 9489
0181 2761 3975 4662 6504 8191 9503
0350 2849 3989 4800 6682 8209 9598
0396 2920 4042 4844 6782 8497 9619
0762 2967 4072 4912 6796 8589 9639
0811 3001 4075 5059 6834 8598 9659
1236 3009 4207 5088 6982 8935 9832
1241 3305 4245 5096 6987 8988 9959
1366 3352 4268 5156 7192 9041
1416 3449 4363 5214 7355 9146
1591 3515 4402 5348 7407 9197
1791 3625 4456 5831 7606 9255
2259 3707 4463 5936 7693 9339

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:25/01/24

SWARNALAXMI SERIES Dr No:223
1st Prize Rs.50000/- 241501
2nd Prize Rs.7000/- 74121
3rd Prize Rs.3500/-
17283 28663 39694 41936 52843
63525 74637 85504 96170 96830
4th Prize Rs.200/-
0877 1073 1179 1522 2477 3462 4958
5377 6081 9326
5th Prize Rs.100/-
0553 1092 1154 2117 3331 4417 4530
5235 6410 9026
6th Prize Rs.50/-
0175 1201 2927 4157 6026 7479 8843
0349 1320 2974 4178 6028 7506 9235
0365 1321 3059 4644 6334 7591 9414
0370 1403 3069 4682 6361 7627 9436
0392 1448 3114 4687 6380 7632 9453
0617 1503 3130 4690 6441 7814 9688
0716 1666 3295 4697 6585 7890 9714
0763 1671 3371 4790 6819 7955 9843
0773 1813 3428 4888 6824 7963 9865
0786 1881 3437 4912 6972 8316 9914
0832 2207 3713 4994 7076 8338
0850 2291 3847 5380 7121 8387
0857 2446 3892 5748 7204 8419
0960 2636 3992 5821 7441 8474
1150 2889 4154 6007 7442 8700

DAY - LION SERIES Dr No:82
1st Prize Rs.50000/- 262100
2nd Prize Rs.7000/- 51148
3rd Prize Rs.3500/-
16618 27137 38527 38622 49821
51973 62374 73959 84643 95199
4th Prize Rs.200/-
1209 2547 3014 3171 3563 4740 5669
5914 6375 8703
5th Prize Rs.100/-
0914 1641 2221 2566 5069 6743 8230
8913 9720 9881
6th Prize Rs.50/-
0170 1612 2750 3748 5429 6880 8785
0291 1635 2854 3860 5618 6983 8864
0295 1770 2857 3898 5661 7225 8954
0372 1844 2881 3938 5920 7393 9266
0383 1907 3108 4012 5999 7521 9380
0683 2054 3114 4131 6048 7575 9387
0760 2095 3145 4216 6054 7727 9627
0810 2131 3165 4415 6071 7752 9730
0864 2140 3204 4489 6132 7777 9797
1003 2321 3232 4572 6326 7795 9858
1066 2354 3435 4859 6385 7875
1275 2477 3455 5122 6516 8192
1400 2512 3525 5250 6623 8233
1554 2610 3545 5263 6766 8253
1572 2647 3713 5346 6851 8540

# టిఎస్‌పిఎస్‌సి ఛైర్మన్‌గా మాజీ డిజిపి మహేందర్ రెడ్డి

మహేందర్‌రెడ్డి పేరుతో పాటు సభ్యులుగా మరో 5 మంది పేర్లను ప్రభుత్వం ప్రతిపాదించగా.. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను గవర్నర్ ఆమోదించారు. దీంతో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. కమిషన్ సభ్యులుగా విశ్రాంత ఐఏఎస్ అధికారిణి అనితా రాజేంద్రన్, పోస్టల్ శాఖ విశ్రాంత అధికారి అమీరుల్లా ఖాన్, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ నర్రి యాదయ్య, యరబాది రాంమోహన్ రావు, పాల్వాయి రాజనీ కుమారిని సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కమిషన్ ఛైర్మన్‌తోపాటు నియమితులైన సభ్యుల్లో సామాజిక సమీకరణలలను పాటిస్తూ నియామకం చేపట్టారు. గతంలో టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌తోపాటు ఇతర పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైన విషయం తెలిసిందే. ఈ కేసుల విచారణకు సిట్‌ను నియమించారు. అనంతరం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగడం.. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందడంతో .. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. టీఎస్‌పీఎస్‌సీని ప్రక్షాళన చేస్తామని ప్రకటించారు. యూపీఎస్‌సీ తరహాలో నియామకం చేపడతామని ప్రకటించారు. కమిషన్ ఛైర్మన్‌తోపాటు, సభ్యుల నియామకం కోసం నోటిఫికేషన్‌ను జారీ చేశారు. దీంతో 371 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో నుంచి ఛైర్మన్‌గా మహేందర్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ముదిరెడ్డి మహేందర్ రెడ్డి డిసెంబర్ 3, 1962లో ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కిష్టాపురం గ్రామంలో జన్మించారు. నారాయణరెడ్డి, అచ్చమ్మ తల్లిదండ్రులు. ఆయన నల్గొండ జిల్లాలోని సర్వేల్ గురుకుల పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తి చేశారు. అనంతరం వరంగలన ఎన్ఐటీ నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఆ తరువాత ఢిల్లీలోని ఎన్ఐటీలో ఎంటెక్ చదువుతుండగా ఐపీఎస్‌కి ఎంపికయ్యారు. ఉద్యోగంలో ఉంటూనే 2020లో జేఎన్‌టీయూ హైదరాబాద్ నుంచి ఇంపాక్ట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆన్ పోలీసింగ్‌పై పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఆయనకు భార్య అనిత, కుమారు నితేష్ ఉన్నారు. 1986 ఐపీఎస్ బ్యాచ్‌కి చెందిన వ్యక్తి మహేందర్ రెడ్డి. తొలిపోస్టింగ్ కరీంనగర్ జిల్లా ఏఎస్పీగా పనిచేశారు. ఆ తరువాత గుంటూరు, బెల్లంపల్లిలో పనిచేశారు. నిజామాబాద్, కర్నూల్ జిల్లాల్లో ఎస్పీగా చేశారు. 1995లో హైదరాబాద్ తూర్పుజోనన డీసీపీగా, సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో ఫ్యాకల్టీగా, ఇంటలిజెన్స్ చీఫ్, గ్రేహౌండ్స్ ఐజీగా వివిధ హోదాల్లో పనిచేశారు. జూన్ 2, 2014న హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా నియమితులయ్యారు. డీజీపీ అనురాగ్ శర్మ పదవీ విరమణ చేయడంతో నవంబర్ 12, 2017న ఇన్‌ఛార్జ్ డీజీపీగా నియమితులయ్యారు. ఆ తరువాత ఏప్రిల్ 10, 2018న పూర్తిస్థాయి డీజీపీగా నియమితులయ్యారు. డిసెంబర్ 2022లో మహేందర్ రెడ్డి పదవీ విరమణ చేశారు. కమిషన్ నిబంధనల ప్రకారం 62 సంవత్సరాల పదవీ విరమణ చేయాల్సి ఉంటుంది. బాధ్యతలు తీసుకుంటే 6 సంవత్సరాలు పదవిలో కొనసాగే అవకాశం ఉంటుంది.

# వారసత్వ సంపదకు చిహ్నం 'అయోధ్య'

ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు మురృనివాళులర్పించారు. సామాజిక న్యాయంకోసం ఆయన అవిశ్రాంతంగాపోరాడారని కొనియాడారు వెనుకబడిన తరగతుల సంక్షేమానికి జీవితం అంకితంచేసిన నేత ఠాకూర్ అని అన్నారు. భారత దేశం ప్రజాస్వామ్యానికి తల్లివంటిదని పేర్కొన్న రాష్ట్రపతి పాశ్చాత్యప్రజాస్వామ్య భావన కంటే భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ అత్యంత పురాతనమైనదని అన్నారు. భారత్ ప్రస్తుతం అమృత్‌కాల్‌దశలో ఉన్నదని పేర్కొన్న ముర్ము దేశాన్ని కొత్తశిఖరాలకు తీసుకెళ్లే సువర్ణావకాశం దేశప్రజలకు ఉన్నదన్నారు. మనలక్ష్యాలను సాధించడంలోప్రతిపౌరుడి సహకారం చాలా కీలకమని ఆమె అన్నారు. కృత్రిమ మేథ, మెషిన్ లెర్నింగ్‌పైనా రాష్ట్రపతిన ప్రస్తావించారు. టెక్నాలజీ మన జీవితంలో ఎలా సింహభాగం అయిందో కూడా చెప్పారు. అమృత్‌కాల్ కాలం అపూర్వమైన సాంకేతిక మార్పుల కాలం అని పేర్కొన్న ద్రౌపదిముర్ము కృత్రిమ మేథ, మెషిన్ లెర్నింగ్ వంటిసాంకేతిక పురోగతులు మన దైనందిన జీవితంలో కీలకభాగం అవుతున్నాయన్నారు. యువత కొతనత సరిహద్దులను అన్వేషిస్తోందని వారి మార్గంనుంచి అడ్డంకులు తొలగించేందుకు పూర్తిసామర్థ్యం వెలికితీసేందుకు మనం చేయగలిగినంతా చేయాలని యువతను మరింతగా ప్రోత్సహించాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వర్ధమాన్ మహావీర్, సామ్రాట్ అశోక, మహాత్మాగాంధీల భోదనలను ప్రతి ఒక్కరూ మననంచేసుకోవాలని కోరారు. అయోధ్యరామమందిరం ప్రనారంభోతనసవం భవిష్యత్తు చరిత్రకారులకు కరదీపికగా ఉంటుందని అన్నారు. ప్రపంచదేశాలకుధీటుగా ప్రతిష్టాత్మకంగా భారత్‌లో జి20 సదస్సును నిర్వహించామని, వ్యూహాత్మక భాగస్వామ్యంతోపాటు దౌత్యబంధాలను కూడా మరింత పటిష్టంచేసుకోగలిగామన్నారు. దక్షిణాదిప్రపంచ వాణిగా భారత్ నిలిచిందని, ఆఫ్రికా ఖండానికి జి20 కూటమిలో భాగస్వామ్యం భారత్ వేదికగానే జరిగిందని పేర్కొన్నారు. సంక్షేమపథకాలను అమలుచేయడమే కాకుండా కేంద్రప్రభుత్వం వాటి అమలును మరింత విస్తరించిందని అన్నారు. అభివృద్ధిపథంలోభారత్ శరవేగంగా ముందుకుపోతున్నదని, మన స్థూల దేశీయోత్పత్తి వృద్ధి ఇందుకు నిదర్శనమని అన్నారు. 2024లో భారత్ అగ్రరాజ్యాలకు ధీటుగా ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుచుకున్నదన్నారు. నిరుపేదలసంక్షేమానికి ప్రాధాన్యత పెరిగిందని, 81 కోట్లమందికి ఐదేళ్లపాటు ఉచిత బియ్యం పంపిణీ దేశంలోని సంక్షేమపథకాల్లో అత్యంత పెద్దది అని ఆమె కొనియాడారు. ఇంటింటికి కకుళాయి పథకం కింద దేశంలో రక్షితమంచినీటిని అందించగలుగుతున్నారని, ప్రజల కనీస అవసరాలు తీరిస్తే అభివృద్ధి మొదలవుతుందని ఆమె అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విదానయవిధానం వల్ల డిజిటల్ విభనను ఏకీకృతంచేస్తుందని, దేశవానయప్తంగా ఒకేవిధమైన విద్యావ్యవస్థను తీసుకువస్తున్నదన్నారు. దీనివల్ల విద్యకు నోచుకోని వర్గాలకు సైతం చేరువచేస్తున్నట్లయిందన్నారు. ఆయుష్మాన్‌భారత్‌సీనకంక ఇంద అందరు లబ్దిదారులకు ఒకే గొడుగు కిందకు తెచ్చామనిఅందువల్ల కార్పొరేట్ వైద్యం పేదలకు సైతం చేరువ అయిందన్నారు. స్వేచ్ఛ సమానత్వం అనేది ఇపుడు సుసాధ్యం అవుతున్నదని, ఆదిత్య ఎల్‌వన్, చంద్రయాన్ వంటివిచేపట్టి మన అంతరిక్ష శాస్త్రపరిశోధనలు ప్రపంచంలోని అగ్రదేశాలకు ధీటుగా నిలిచాయని అన్నారు.



న్యూఢిల్లీలో గురువారం గణతంత్ర దినోత్సవం వేడుకల రిహార్సల్స్ దృశ్యం

# చిరంజీవి, వెంకయ్యకు పద్మ విభూషణ్

మాజీ సీఎం కర్పూరిఠాకూర్‌కు మరణానంతరం ప్రకటించిన సంగతి తెలిసిందే. పద్మవిభూషణగా తమిళనాడునుంచి వైజయంతిమాల బాలి, ఆంధ్రప్రదేశ్‌నుంచి కొణిదెల చిరంజీవి కళారంగంలోను, ప్రజావనయవహారాలపరంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, బీహార్‌కు చెందిన సామాజిక సేవకుడు బిందేశ్వర్‌పాఠక్, తమిళనాడునుంచి కళారంగంలో పద్మసుబ్రహ్మణ్యంలు ఎఉంపికయానయరు. అలాగే పద్మభూషణలుగా కేరళనుంచి ఎం ఫాతిమా బీవీ, సాహిత్యం విద్య జర్నలిజంలో మహారానరష్టకు చెందిన హర్మస్‌జీ ఎన్‌కామా, బెంగాల్‌నుంచి కళారంగంలో మిథున్ చక్రవర్తి, వాణిజ్యం పరిశ్రమలనుంచి కర్ణాటకకు చెందిన సీతారామ్ జిందాల్, తైవాన్‌కు చెందిన యువాంగ్ లీయు, వమారానరష్టకు చెందిన అశ్విన్ బాలచంద్‌మెహతా, ప్రజావ్యవహారాల్లో సత్యబ్రత ముఖర్జీ బెంగాల్‌నుంచి ఎంపికయ్యారు. ముఖర్జీకి మరణానంతరం ఈ పురస్కారం అందిస్తున్నారు. మహారానరష్టనుంచి ప్రజావ్యవహారాల్లో రామ్‌నాయక్, వైద్యపరంగా గుజరాతనుంచి తేజస్‌మధుసూధన్‌పటేల్, కేరళనుంచి ఓలంచేరి రాజగోపాల్, మహారానరష్టనుంచి దత్తాత్రేన యఅంబాదాస్‌మయాలు, లడ్డాక్‌నుంచి తోగ్దాన్ రిన్‌పోచే, మహారాష్ట్రనుంచి ప్యారేలాల్‌శర్మ, బీహార్‌నుంచి చంద్రేశ్వర్‌ప్రసాద్ ఠాకూర్, ప్రముఖగాయని ఉషా ఉతప్, మరణానంతరం ప్రముఖ తమిళనటుడు కెప్టెన్ విజయ్‌కాంత్, మహారానరష్టకు చెందిన జర్నలిస్టు కుందన్ వ్యాస్‌కు లభించాయి. కాగా తొలుత అన్‌సంగ్ హీరోస్‌పేరిట 34 మందికి పద్మశ్రీ అవార్డులుప్రకటించగా వీరిలో తెలుగు రానరష్టాలకు చెందిన పలువురు కళాకారులున్నారు. ఎపిలోని తూర్పుగోదావరిజిల్లా కపిలేశ్వరపురానికి చెందిన హరికథ కళాకారిణి ఉమామహేశ్వరి, తెలంగాణలో నారాయణపేట జిల్లా దామరగిద్దకు చెందిన బుర్రవీణ వాయిద్యకారుడు దాసరి కొండప్ప, జనగామకు చెందిన యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డుల వరించాయి. పద్మశ్రీ అవార్డుల జాబితా విడుదలయ్యాయి. కళారంగంలో పద్మశ్రీ అవార్డులపరంగా డి.ఉమామహేశ్వరి(ఎపి, తెలంగాణనుంచి గడ్డం సమ్మయ్య, దాసరి కొండప్ప రా.స్థాన్‌కు చెందిన జానకీలాల్, ఒడిశాకు చెందిన గోపీనాథ్ స్వైన్, త్రిపురకు చెందిన స్మృతిరేఖచక్మా, మధ్యప్రదేశ్‌కు చెందిన ఓంప్రకాష్‌శర్మ, కేరళనుంచి నారాయణన్ ఈపీ, ఒడిశానుంచి భాగబత్‌ప్రధాన్, పశ్చిమబెంగాల్‌నుంచి సనాతన్‌రుద్రపాల్, తమిళనాడునుంచి భద్రప్పన్ ఎం, సిక్కింనుంచి మచిహన్‌సాసా ,బీహార్‌నుంచి శాంతిదేవీ పాసవాన్, శివన్‌పాసవాన్, బెంగాల్‌నుంచి రతన్‌కహార్, బీహార్‌నుంచి అశోక్‌కుమార్ బిశ్వాస్, కేరళనుంచి బాలకృష్ణన్ సాథనమ్ పుథియ వీతిల్, ఉత్తరప్రదేశ్‌నుంచి బాబూరామ్ యాదవ్, బెంగాల్‌నుంచి నేపాల్‌చంద్రసూత్రదార్‌లు ఎంపికయ్యారు. ఇక సామాజిక సేవారంగంలో కర్ణాటకనుంచి సోమన్న, అస్సాంనుంచి పార్బతి బారువా, ఛత్తీస్‌గఢ్‌నుంచి జగేశ్వర్‌యాదవ్, జార్ఖండ్‌నుంచి చామి ముర్ము, హరియాణానుంచి గుర్విందర్‌సింగ్, పశ్చిమబెంగాల్‌నుంచి దుఖు మాఝీ, మిజోరంనుంచి సంగ్దాన్‌కిమాలు ఎంపికయానయరు. ఇక వైద్యరంగంలో ఛత్తీస్‌ఘడ్‌నుంచి హేమచంద్ మాంఝీ, గుజరాత్‌నుంచి యజ్జీమాణెక్‌షా ఇటాలియా, కర్ణాటకనుంచి ప్రేమ్‌ధన్‌రాజ్, మహారాష్ట్రనుంచి ఉదయ్‌విశ్వనాథ్‌దేశ్‌పాండేలు ఎంపికయ్యారు. ఇతర రంగాలపరంగా యనుంగ్ జామెహ్‌లెగో, అరుణాచల్‌ప్రదేశ్, అస్సాంనుంచి సర్వేశ్వర్ బాసుమతరి, కేరళనుంచి సతనయనారాయణ బెలేరి, అండమాన్ నికోబార్‌నుంచి కె.చెల్లమ్మాళ్‌లు ఎంపికయ్యారు.

## వారం - వర్జ్యం

తేది : 26-01-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.పాడ్యమి రా.1.20,పుష్యమి ఉ.10.27,
వ.రా.12.37-2.23,దు.ఉ.9.04-9.49
2) మ.12.50-1.35, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.9.45-10.15
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** మీ తెలివితేటలు నైపుణ్యం ప్రదర్శించటానికి ఒక చక్కని అవకాశము మీ ముందుకు వస్తుంది.

**వృషభం :** కొనుగోలు అమ్మకాల విషయంలో జాగ్రత్తలు పాటించండి. ఉద్యోగ యత్నాలపై దృష్టిని సారిస్తారు.

**మిథునం :** ప్రశాంతంగా ఆలోచించి కొన్ని నిర్ణయాలు తీసుకోవడం వలన ఆర్థికంగా లాభపడతారు.

**కర్కాటకం :** ఆర్థిక సంబంధ వ్యవహారాలలో లోటు పాట్లు తప్పక పోవచ్చు. వస్తులాభాలు.

**సింహం :** అనుకున్న కొన్ని కార్యక్రమాలు వాయిదా వేసుకోవలసి వస్తుంది. ధనలాభం.

**కన్య :** రావలసిన బాకీలు సమయానికి అందుతాయి. స్నేహితులతో కాలక్షేపం చేస్తారు.

**తుల :** మీ తెలివి తేటలు మీకన్నా ఇతరులకు ఎక్కువగా ఉపకరిస్తాయి. వైరాగ్య ధోరణిని అవలంబిస్తారు.

**వృశ్చికం :** మీ అనుభవం, సమర్థత మీ వృత్తి ఉద్యోగాలకు చక్కగా ఉపకరిస్తాయి. వాహన కొనుగోలు.

**ధనుస్సు :** బంధువుల నుండి ఆశించిన ఒక ఋణం గురించి వ్యతిరేక వార్తను వినవలసి ఉంటుంది. దైవదర్శనం.

**మకరం :** ఆర్థిక సంబంధమైన వ్యవహారాలలో అనుకూలత బాగుంటుంది. ఋణాలు తీరుస్తారు

**కుంభం :** సాధించింది కొంతైనా ఎంతో సాధించారనే ప్రచారం అధికంగా ఉంటుంది.

**మీనం :** కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు వెన్నుదన్నుగా నిలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో౦, హైదరాబాద్

# విజిలెన్స్ నివేదిక అసెంబ్లీలో చర్చిస్తాం

నివేదిస్తామని బాధ్యులందరిపై చర్యలు వుంటాయని ఉతమ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధుల సమీక్షా సమావేశంలో ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరైన ప్రజా ప్రతనిధులు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, నియోజకవర్గాల్లో పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులతో ఆయన సమావేశమైనారు. నియోజకవర్గాలవారిగా ఆయన సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ లో భాగమైన మేడిగడ్డకు సంబంధించి ఏ విధమైన ప్రాథమిక విచారణ నివేదిక నాకు అందలేదని ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీలో దానిని నివేదిస్తామని అసెంబ్లీ తేదిలు కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ ఉనికి కోల్పోతుందని ఇక కేటిఆర్ భ్రమల్లో బ్రతకడం మానేసి వాస్తవంలోకి రావాలని సలహా ఇచ్చారు. కాంగ్రెస్ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 13 సీట్లు గెలుపొందడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. బిజెపికి కాంగ్రెస్‌కు మధ్యనే పోటీ నెలకొంటుందని ఆయన తెలిపారు. బిఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలనే చర్చ బలంగా ప్రజల్లో నడుస్తున్నదని ఆయన అన్నారు.. రాబోయే ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గాల్లో అభివృద్ది సంక్షేమం పథకాలు చూపి గెలుపొందడానికి ప్రజల్లో ఉండాలని ఆయన కోరారు. సచివాలయంలో ఎప్పుడు కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. మీ సమస్యలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆయన కోరారు. అభివృద్ది పనులకు సంబంధించిన ప్రతిపాదనలు లిఖిత పూర్వకంగా ఇవ్వాలని ఆయన సూచించారు. దశలవారిగా మీ సమస్యలు అభివృద్ది కార్యక్రమాలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారంకు నిరతంరం కలిసి పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. సమన్వయంతో కలిసి పనిచేస్తే సమగ్ర అభివృద్ది త్వరగా జరుగుతుందని ఆయన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేస్తామని ఆయన తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న చెరువుల మరమ్మతు చేసినీటి నిలుపుసామర్థ్యం పెంచుతామని వచ్చే వర్షాకాలం చెరువులు కట్టలు తెగకుండా చూసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుందాం అని అన్నారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని దానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రజా ప్రతినిధులు, ఉద్యోగుల సమన్వయంతో

# సజావుగా సాగుతోన్న పాలన

### మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** ప్రజా ప్రతినిధులు, ఉద్యోగుల సమన్వ యంతో పాలన సజావుగా సాగుతుంది రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాంటివని పేర్కొన్నారు. నాంపల్లిలోని తెలుగు లలిత కళాతోరణంలో టీఎన్జీవోస్ 2024 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉద్యోగులదే కీలక పాత్ర అన్నారు. ఉద్యోగులు చిత్తశుద్ధితో కృషి చేస్తే పథకాలన్నీ విజయవంతం అవుతాయన్నారు. టీఎన్జీవో నాయకుల్లో తమకు అనుకూలంగా ఉన్న వారిని మాత్రమే గత పాలకులు చర్చలకు పిలిచే వారినీ, విందులు ఇచ్చే వారని పేర్కొన్నారు. ఎదిరించే ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నేతలపై కక్షసాధింపు ధోరణితో వ్యవహరించే వారని గుర్తు చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉద్యోగుల మధ్య విభేదాలను సృష్టించడం ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయోజనం పొందేందుకు ప్రయత్నించిందన్నారు. టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం మాట్లాడుతూ పదేళ్ల అధికారం ఉందనే అహంకారంతో వ్యవహరించిన బీఆర్ఎస్‌కు ప్రజలు గత ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని వ్యాఖ్యానించారు. బీఆఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడంతో ఇన్నాళ్లకు నిజమైన తెలంగాణ వచ్చినట్లుందని వ్యాఖ్యానించారు. ఈ సభలో కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్, టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్, హైరదాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్ పాల్గొన్నారు.

## అహంకారానికి పరాకాష్ట

### మాజీమంత్రి కెటిఆర్‌పై విప్ ఆది శ్రీనివాస్ ధ్వజం

**వేములవాడ, ప్రభాతవార్త:** శాసన సభ్యులుగా బిసిలు, ఎస్సీలు ఎన్నిక కావడాన్ని కెటి ఆర్ జీర్ణించుకోలేకపోతున్నాడని, మా ఎమ్మెల్యేల పట్ల అవహేళనగా కెటిఆర్ మాటా ్లడటం దుర అహంకారానికి... దొర అహంకారానికి పరాకాష్ట అని మాజీమంత్రి కెటిఆర్‌పై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిప్పులు చెరిగారు. గురువారం మంత్రి సీతక్కతో కలిసి వేములవాడ రాజరాజేశ్వరున్ని దర్శించుకున్న తరువాత మీడియాతో ఆయన మాట్లాడారు. కరీంనగర్‌లో జరిగిన బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ సమావేశంలో కెటిఆర్ మతి భ్రమించి మాట్లాడారని అన్నారు. హుస్నాబాద్, చొప్ప దండి, మానకొండూర్ ఎమ్మెల్యేలతో సహా తనపై చేసిన వ్యాఖ్యలను కెటిఆర్ వెనక్కి తీసుకో వాలని, ఎస్సీ, బిసి సమాజానికి కెటిఆర్ బహి రంగ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో ఇచ్చిన హామీలన్నిం టిని అమలుపరిచి చూపిస్తామని అన్నారు.

# ప్రపంచంలోకెల్లా భారత్‌లోనే అత్యధిక యువ జనాభా

### దేశాభివృద్ధిలో వారిదే కీలకపాత్ర

### కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట), జనవరి 25, ప్రభాతవార్త:** భారత దేశం ప్రపంచంలోనే అత్య ధిక యువ జనాభా కలిగిన దేశం అని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా ఎలక్షన్ కమిషన్ యంగ్ ఓటర్స్ డేను నిర్వ హిస్తున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'నమో నవ మదత్‌దాత సమ్మేళన్' యువ ఓటర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా కొత్త ఓటర్లను నమోదు చేయాలని ఎన్నికల సంఘం పిలుపు నిచ్చింది. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ఎన్జీవోలు, విద్యాసంస్థలు పాలు పంచుకుంటు న్నాయన్నారు. దేశంలో అర్హత ఉన్న ప్రతిఒక్కరూ ఓటర్ లిస్ట్‌లో పేరు నమోదు చేసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. యంగ్ ఓటర్లందరూ ఓటు హక్కును తమ తమ పోలింగ్ బూత్‌లలో, తమ నివాస ప్రాం తాల్లో ఎన్‌రోల్ చేసుకోవాలని కిషన్‌రెడ్డి విద్యార్థినులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి, సికిందరాబాద్ మహంకాళీ జిల్లా బిజెపి అధ్యక్షుడు బూర్గుల శ్యాం సుందర్‌గౌడ్, అమీర్‌పేట కార్పొరేటర్ సరళ, సీనియర్ బిజెపి నాయకులు నెమలి ఆనంద్(నందూ), మైసూర్ మధు, శ్రీశైలం గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, పెద్ది రవి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సచివాలయంలో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

## ఓటరు ప్రతిజ్ఞ చేసిన సచివాలయ ఉద్యోగులు

### కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సచివాలయంలోని ఉద్యోగులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జాతీయ ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. యువ ఓటర్లు తమ ఓటు హక్కును విని యోగించుకోవడంతో పాటు ఓటు వినియోగాన్ని విధిగా పరిగణించడానికి జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమే జాతీయ ఓటర్ల దినోత్సవ ముఖ్యఉద్దేశం. గురువారం సచివాయలంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవంలో పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

# రాజన్న ఆలయ అభివృద్ధిలో మేమంతా భాగస్వామ్యం

### భక్తులు మెచ్చేలా వసతులు ఏర్పాటు చేస్తాం

### వేములవాడ రాజన్నను దర్శించుకున్న మంత్రి సీతక్క

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయం ఎంతైతే అభివృద్ధి చెందాలో ఆ విధంగా జరగలేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో దేవస్థాన అభివృద్ధికి సంబంధించిన సమావేశం ఏర్పాటు చేస్తామని, రాజన్న ఆలయ అభివృద్ధిలో మేమంతా భాగస్వామ్యం అవుతామని పంచాయతీ రాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మంత్రి సీతక్క తమ కుటుంబసభ్యులు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయ అతిథి గృహానికి చేరుకున్న మంత్రికి కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ పూల మొక్కలు బహూకరించి, సాదర స్వాగతం పలికారు. ఆలయ ఆర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు. అద్దాల మండపంలో వారికి ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ ఇఒ కృష్ణప్రసాద్ స్వామి వారి



తీర్థప్రసాదాలను మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మన పూర్వీ కులు మనకు వారసత్వంగా ఇచ్చిన రాజన్న ఆలయం, సమ్మక్క సారలమ్మ జాతర, ఇతర ఆధ్యాత్మిక క్షేత్రాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉందన్నారు. వీటి ప్రాశస్త్యం దేశం మొత్తం తెలిసేలా విస్తృత ప్రచారం చేయడమే కాకుండా, ఇక్కడకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులు మెచ్చేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. రాజన్న ఆలయం అభివృద్ధిలో మేము భాగస్వామ్యం అవుతామని అన్నారు. నిధుల లభ్యత బట్టి సర్పంచ్‌ల పెండింగ్ బకాయిలను దశలవారీగా చెల్లించనున్నట్లు ఆమె తెలిపారు. పభుత్వం ఏర్పడ్డ నాటి నుంచి ప్రతి పైసా ప్రజా సంక్షేమం కోసమే వెచ్చిస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

#### తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

తెలంగాణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని కోరుకున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అప్రతిహతంగా కొనసాగించేందుకు ఆశీస్సులు అందించాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని దేవున్ని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరకు ముందు శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకోవడం, పూజించడం మా అమ్మ, నాన్న, కుటుంబసభ్యులకు ఆనవాయితీగా వస్తుందని అన్నారు. వారి వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులున్నారు.



ప్రసంగిస్తున్న మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమెల్ల హాసేన్

## ఎస్సీ వర్గీకరణపై 'సుప్రీం' తీర్పును అన్ని పార్టీలు గౌరవించాలి

### మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమెల్ల హాసేన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 25, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకణ అంశం విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అన్ని రాజకీయ పార్టీలు గౌరవించాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమెల్ల హసేన్ సూచించారు. గురువారం మాలమహానాడు రాష్ట్రకార్యవర్గ సమావేశం అధ్యక్షుడు, న్యాయవాది తల్లమల్ల హాసేన్ అధ్యక్షతన జరిగింది. పెరిగిన జనాభా దామాషా ప్రాతిపదికన ఎస్సీ కులాల వారికి 15శాతం నుంచి 20శాతం, ఎస్టీలకు 7శాతం నుంచి 10శాతం రిజర్వేషన్‌లు పెంచాలని, దళితుల ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేట్‌పరం చేయరాదని, మూసివేసిన ప్రభుత్వరంగ సంస్థలను తిరిగి పునరుద్ధరించాలని, ఎస్సీ, ఎస్టీలకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్‌లు కల్పించాలని, హైద రాబాద్‌నగరంలో మాల, మాల అనుబంధ కులాలకు మాల సంక్షేమ భవన్ నిర్మానానికి ఐదెకరాల స్థలాన్ని కేటాయించి రూ.10కోట్లు కేటాయించాలని, ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ కేటాయించాలని, తల్లిదండ్రుల ఆదాయపరిమితిని రూ.10లక్షల వరకు పెంచాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు, జాతీయ ప్రధాన కార్యదర్శి మంచాల వెంకటస్వామి, రాష్ట్రకార్యదర్శి మన్నె కృష్ణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామర్ల జానయ్య, దాసరి దేవయ్య, బాబురావు, అన్ని జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

## ఎబివిపి నేతలపై పోలీసుల దుశ్చర్య అమానుషం

### బిజెపి అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో ఏబివిపి స్టేట్ సెక్రటరీ ఝాన్సీ మీద పోలీసుల దుశ్చర్య అమానుషం, నిరంకుషంగా జుట్టు పట్టి లాగడం, అమానవీయం బిజెపి అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి అన్నారు. ఝాన్సీ మీద దాడిని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనికరం, దయా లేకుండా పోలీసు మార్కు ట్రీట్‌మెంట్‌ను చూపిస్తున్నా రన్నారు. తెలంగాణాలో ఫ్రెండ్లీ పోలిసింగ్ అంటే ఇదేనా ముఖ్యమంత్రిగారూ అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మహిళలకు కావాల్సింది బస్సులో ఉచిత ప్రయాణం కాదు, మహిళలకు కావాల్సింది ఫ్రీడం ఆఫ్‌న ప్రొటెక్షన్ – ఫ్రీడం ఆఫ్ స్పీచ్ అన్నారు. వ్యవసాయ ఉద్యాన వర్సిటీ భూముల జిఒ నెంబరు 55ను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు నిరసరకు దిగారు, వారికి మద్దతుగా నిలిచి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఏబివిపి మహిళా కార్యకర్తలపై లేడి కానిస్టేబుల్ వ్యవహరించిన తీరు చూస్తే సభ్యసమాజం తలదించుకుంటుం దన్నారు. సాటి మహిళా అని కూడా చూడకుండా లేడి కానిస్టేబుల్ వ్యవహ రించడం దుర్మార్గం అన్నారు. వ్యవసాయ వర్సి టీ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సిరులు పండించడంతో పాటు దేశానికి ప్రత్య క్షంగా పరోక్షంగా అన్నం పెడుతున్న గుండె కాయవంటి వ్యవసాయ వర్సిటీని చీల్చడం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం సరికాదు.

## టైం ఫ్రేమ్‌తో కుల జనగణన చేపట్టాలి

### మంత్రి సీతక్కకు

### ప్రజా తెలంగాణ నాయకుల విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టైం ఫ్రేమ్‌తో కుల జనగణను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజా తెలంగాణ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వారు గురువారం సచివాలయంలో మంత్రి సీతక్కను కలిసి కుల గణనను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా తెలంగాణ నాయకులు ప్రొఫెసర్ మురళీ మనోహర్, ప్రొఫెసర్ సింహాద్రి, దేవల్ల సమ్మయ్య, సతీష్ కొట్టే, సంతోష్ గౌడ్ తదితరులు మంత్రిని కలిశారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో గత ప్రభుత్వం బీసీలకు తగ్గించిన రిజర్వేషన్లను సవరించి 42 శాతంగా చేస్తూ ఎలక్షన్స్ జరపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ఎమ్మెల్సీ, కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు, పీఎస్‌యూలకు తదితర నియామకాల్లో జనాభా దామాషా ప్రకారం బీసీ, ఎంబీసీ, డీఎన్‌టీ యూలకు నియామకాలు జరపాలని కోరారు.

# కోరిన కొర్కెలు తీర్చే కోరమీసాల కొమురెల్లి మల్లన్న

### 28న లష్కర్ వారం.. శివరాత్రికి పంచరంగులతో పెద్దపట్నం

### భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



కొమురవెల్లి మల్లికార్జునస్వామివారి విగ్రహం

**కొమురవెల్లి, జనవరి 25, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రం లో భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ కొమురవెల్లి మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులోభాగంగా మల్లికార్జునస్వామి దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్‌దీపాలతో అందంగా అలం రించారు. శివసత్తుల శిగాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పుచప్పుళ్లతో స్వామి క్షేత్రం మార్మోగుతుంది. స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులు నివేదన తయారుచేసి ఒగ్గు పూజారుల ద్వారా పట్నం వేయించడం ఇక్కడ విశేషం, స్వామివారి బోనం సమర్పించిన కుండను భద్రంగా ఇంటికి తీసుకెళ్లి దాంట్లో పాలు పితకడం, పాలు కాచడంచేస్తే కుటుంబంలో అయురారోగ్యాలతోపాటు అష్టఐశ్వర్యాలు చేకురుతాయని భక్తుల నమ్మకం. అలాగే పశుసంపద, పాడిపంటలతో అ ఇల్లు సంతోషంగా ఉంటుం దంటారు. గంగరేగు చెట్టుకు ప్రదక్షిణచేసి ఒళ్లుబండ వద్ద ప్రణమిల్లి చెట్టువద్ద పట్నంవేసి వారి కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. కొబ్బరికాయలు కొట్టడం, ముడుపులు కట్టం అనవాయితీగా వస్తుంది. ఒళ్లుబండ వద్ద ఒళ్లుపట్టుకొని కోడెలు కట్టేస్తామని మొక్కిన వారికి సంతానం కలుగుతుందన్న భక్తుల నమ్మకం. స్వామివారి బండారి, గంగిరేగుచెట్టు ఆకు ఎంతో మహిమ గలదని భక్తుల విశ్వాసం. మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన స్వామివారి కళ్యాణం భక్తుల నేత్రపర్వంలో వైభవంగా నిర్వహించారు. జాతరలో భాగంగా భక్తులు స్వామివారికి పట్నాలువేసి బోనాలు సమర్పించడంతోపాటు అభిషేకాలు, కళ్యాణం నిర్వహించి మొక్కులు చెల్లించకుంటారు. అలాగే గుట్టపై ఉన్న ఎల్లమ్మదేవికి సైతం బోనాలుచేసి మొక్కులు చెల్లించుకుంటారు.

#### 28న రెండో అదివారం లష్కర్ వారం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా మల్లన్న యాదవుల అడబిడ్డ గొల్లకేతమ్మ, వివాహమాడిన క్రమంలో యాదవులకు ఈ వారం అత్యంత ప్రీతికరం. మల్లికార్జునస్వామి దేవా లయం పట్నం ఆదివారం ముగిసిపోగా సోమవారం పెద్దపట్నంవేసి అగ్నిగుండాలు దాటడంతో మొదటివారానికి పట్నం వారంగా పేరువచ్చింది. ఈ నెల 28న రెండో అదివారం లష్కర్‌వారం కావడంతో హైదారాబాద్‌కు చెందిన యాదవులతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. శనివారం రాత్రి స్వామి వారి సన్నిధికి చేరుకొని స్వామికి టన్నులకొలది బండారి(పసుపు) సమర్పిస్తారు. అదివారం స్వామి వారికి బోనాలు, పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకుంటారు. శివరాత్రి రోజున తోట బావి వద్ద ఆలయ ఒగ్గు పూజారాల అధ్వర్యంలో 46 వరసులతో పంచరంగుల పెద్దపట్నం నిర్వ హించడం అనవాయితీ ఉగాదికి ముందు వచ్చే అదివారం 12వ అదివారం అగ్నిగుండాల ఘట్టంతో మల్లన్న జాతర పరిసమప్తం అవుతుంది.


28వ వర్ధంతి
26 జనవరి 2024



డాక్టర్ బి.వి. రావు
~ 1935 - 1996 ~

"ప్రతిఫలాపేక్ష లేకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తించిన వాడు జననమరణచక్రం నుండి విముక్తుడై, అనుబంధనాలలో అతీతమైన ఉత్తమ స్థితిని పొందగలడు..."
భగవద్గీత. 2వ అధ్యాయము, 51వ శ్లోకము

లక్షలాది కోళ్ళ పెంపకందారుల కుటుంబాలలో ఆనందం నింపిన కర్మయోగికి ఆయన 28వ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము మరియు ఆయన ఆశయాలకు పునరంకితమవుతున్నాము.

V H GROUP
వేంకటేశ్వర హేచరీస్ గ్రూప్
NECC
NATIONAL EGG CO-ORDINATION COMMITTEE
(Non-Govt. Public Charitable Trust)

వార్త

పది రూపాయల ఆదాయానికి వంద రూపాయలు ఖర్చు చేస్తే జీవితాంతం కష్టాలు తప్పవు.

- బెర్నార్డ్ షా

# పోలీసు సంస్కరణల అమలెప్పుడు?

మారిన పరిస్థితులకు అనుగుణంగా పోలీసు శాఖలో సంస్కరణలు తీసుకువచ్చి ముఖ్యంగా ఫ్రెండ్లీ పోలీసులను తయారు చేయాలనే ప్రయత్నాలు అంతగా ఆచరణరూపం దాల్చలేకపోతున్నాయి. ఉన్నవారిని చూస్తే భయం, లేనివారిని చూస్తే లోకువ అన్నట్టుగా వ్యవహరించడం పరిపాటిగా మారిపోయింది. ఇలాంటి వారు పోలీసుశాఖలో కొద్దిమంది మాత్రమే ఉన్నావారు చేసే వికృత చేష్టలు మొత్తం శాఖనే అప్రతిష్టపాలు చేస్తున్నాయి. పోలీసుశాఖలో సంస్కరణలు తీసుకురావాలని ప్రధానంగా ప్రజలతోవారి వ్యవహారశైలిలో మార్పులు తీసుకువచ్చి స్నేహపూర్వకంగా ఉండేలా చేయాలనే ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. తాజాగా హైదరాబాద్‌లో వ్యవసాయ యూనివర్సిటీలోని భూములను హైకోర్టుకు ఇవ్వొద్దంటూ ఆందోళనచేస్తున్న విద్యార్థులపై ఒకమహిళా పోలీసుకానిస్టేబుల్ వ్యవహరించిన తీరు సర్వత్రావిమర్శలకు తావిస్తున్నది. ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు ద్విచక్ర వాహనంపై వెళుతూ ఆందోళన చేస్తున్న ఒక విద్యార్థిని జుట్టుపట్టుకొని లాక్కెళ్లేందుకు ప్రయత్నించడంతో ఆమె కిందపడి స్వల్పగాయాలయ్యాయి. ఈ దృశ్యాలన్నీ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అన్ని స్థాయిల్లోనూ చర్చకు తెరలేపింది. ఇదే కాదు పోలీసు స్టేషన్లలో జరుగుతున్నహింస కూడా పెరిగిపోతున్నదనే చర్చ దేశవ్యాప్తంగా జరుగుతున్నది. మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయనే విమర్శలు వెల్లుబుకుతున్నాయి. పోలీసు చట్టంలో విధివిధానాల్లో కూడా మార్పులు తీసుకురావాలనే ప్రయత్నాలు ఏనాటి నుంచో జరుగుతున్నా అవి ఆచరణకు నోచుకోలేకపోతున్నాయి.1861లో బ్రిటిష్ పాలకులు తెచ్చిన పోలీసు చట్టాన్ని ఆధారం చేసుకొని మనదేశంలో నేటికీ పోలీసు వ్యవస్థ కొనసాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం అప్పుడప్పుడు కొన్ని మార్గదర్శక సూత్రాలు ఇవ్వడం మినహా, పూర్తిస్థాయి సంస్కరణలు అమలు చేసేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయడం లేదనిచెప్పొచ్చు.దీనిపై ఎన్నో అధ్యయనాలు, నివేదికలు సమర్పించినా అటకెక్కించారు. నేషనల్ పోలీసు కమిషన్ విధానాన్ని సమగ్రంగా పరిశీలించి 1981 నాటికే దాదాపు ఎనిమిది నివేదికలు కేంద్రానికి అందినా అనేక ప్రతిపాదనలు ఫైల్స్‌కే పరిమితమయ్యాయి. అంతేకాదు పోలీసు సంస్కరణల కోసం అనేక కమిషన్‌లు, కమిటీలు ఏర్పాటు చేశారు.1971లో ఏర్పాటు చేసిన గోరేకమిటీ, 1993లో ఏర్పాటు చేసిన రెబరో కమిటీ, 2000 సంవత్సరంలో ఏర్పాటు చేసిన పద్మనాభయ్య కమిటీ, 2001లో సెక్యూరిటీ మీద మంత్రుల బృందం ఇచ్చిన నివేదిక, 2003లో మలిమత్ తదితర కమిటీలు అధ్యయనం చేసి ఇచ్చిన నివేదికలు కాగితాల్లోనే ఉన్నాయి.ఆ తర్వాత 1996లో ప్రజాప్రయోజన వ్యాజ్యం విశ్రాంత ఐపిఎస్ అధికారి ప్రకాశ్ దాఖలు చేసిన పిటిషన్‌తో మళ్లీ చర్చలోకి వచ్చింది. చివరకు ఈవిషయంలో సుప్రీంకోర్టు కలిగించుకోవొచ్చో లేదో అనే విషయం తర్జనభర్జనలు జరిగాయి. అంతకుముందు వేసిన కమిషన్‌లు, కమిటీలు చేసిన సిఫార్సులను ప్రభుత్వం పెండింగ్‌లోపెట్టడం పోలీసు సంస్కరణలు మారిన కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అత్యవసరమని భావించి సుప్రీంకోర్టు 2006లో చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది. ఆ తీర్పు ప్రకారం ప్రతి రాష్ట్రంలో స్టేట్ సెక్యూరిటీ కమిషన్ ఏర్పాటు చేసుకొని పోలీసు వ్యవస్థ పనితీరును మెరుగుపరుచుకునేలా నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాల్సి ఉంటుంది. పోలీసు ఎస్టాబ్లిష్‌మెంట్ ఏర్పాటు చేసి శాఖలోని ఉన్నతాధికారుల నియామకాలు,బదలీలు, క్రమబద్ధీకరణ చేపట్టాలి. పోలీసులపైవచ్చే ఫిర్యాదులను విచారించేందుకు 'పోలీసు కంప్లైంట్స్ ఆథారిటీ'ని నెలకొల్పాలి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఎంత ఒత్తిడి తెచ్చినా అనేక రాష్ట్రాల్లో పోలీసు సంస్కరణలకు గూర్చి పట్టించుకోవడం లేదనే చెప్పొచ్చు. సుప్రీం తన ఆదేశాలను రాష్ట్రాలుపాటిస్తున్నాయా?లేదా?అని2008లో ముగ్గురుసభ్యులతో పరిశీలన కమిటీని కూడా నియమించింది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోసహా దాదాపు ఏ రాష్ట్రంలోనూ సుప్రీం ఆదేశాలను అమలుచేయడం లేదని వెలుగు చూసింది. ఆతర్వాత కొన్నిరాష్ట్రాల్లో కొంతమేరకు అమలు అవుతున్నా ఇప్పటికే దేశవ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలు కావడంలేదు. ఇక పోలీసు స్టేషన్‌లో నిందితులు చిత్రహింసలకు గురికాకూడదనే ఉద్దేశ్యంతో అన్ని పోలీసు స్టేషన్‌లు,వాటి పరిసరప్రాంతాల్లో నలుమూలలు కన్పించేలా సిసిటీవిలు ఏర్పాటు చేయాలని పరమవీర్ సింగ్ సైని వర్సెస్ బల్జీద్‌సింగ్ కేసులో సుప్రీం2020లో ఆదేశించింది. నేటికీ దేశంలో అనేక రాష్ట్రాల్లో పోలీసు స్టేషన్లలో పూర్తిస్థాయిలో సిసికెమెరాలు ఏర్పాటు చేయలేదనే చెప్పొచ్చు. కేంద్ర ప్రభుత్వం లెక్కలప్రకారం పోలీసు నేరాలపై యేటా మూడువేలకుపైగా ఫిర్యాదులు అందుతున్నాయి.ప్రస్తుతం కిందిస్థాయి పోలీసు అధికారులు తప్పు చేస్తే పైస్థాయి అధికారులకు ప్రజలు ఫిర్యాదుచేస్తున్నారు. వాటిపై ఉన్నతాధికారులు విచారణ జరుపుతున్నారు.అలా అంతర్గత విచారణలు సుదీర్ఘకాలం జరిగి ఆ తర్వాత శాఖాపరమైన నామమాత్రపు చర్చలతో ముగింపు పలుకుతున్నారు. తాము ఇచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో ప్రజలకు తెలియడంలేదు.సుప్రీంకోర్టు ఆదేశించినట్లుగా దేశంలోని అన్నిరాష్ట్రాలు పోలీసులఫిర్యాదుల ప్రాధికార సంస్థ (సిసిఎ) ఏర్పాటు చేస్తే పోలీసు నేరాలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేసే అవకాశం ఉంటుంది.ఇది పోలీసువ్యవస్థపై సామాన్యుల్లో సైతం నమ్మకాన్ని పెంచుతుంది. ఇప్పటికైనా పాలకులు ప్రజల హక్కులను, భద్రతలను దృష్టిలో పెట్టుకొని చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.



విద్య లేకపోయినప్పటికీ గర్వించేవాడు, దరిద్రుడైనప్పటికీ పెద్ద ఎత్తులు వేసేవాడు, పనులు చేయనప్పటికీ ధనాన్ని ఆశించేవాడు మూర్ఖుడు.

స్వామి వివేకానంద



కట్టెలు కొట్టేవాడు వచ్చినా చెట్టు తన నీడను ఇచ్చినట్లే, మీ ఇంటికి శత్రువు వచ్చినా ఆతిథ్యం ఇవ్వాలి.

ఫిలిప్స్

# ప్రజావాక్కు



## ప్రజాసంక్షేమమే ముఖ్యం

**ఇటీవల** కొందరు రాజకీయ నాయకులు ప్రజాసంక్షేమం కన్నా దేవుడు, భక్తి, గుళ్ల,గోపురాల వంటి వాటికే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారు.ఆర్భాటంగా దేవుడికి ఉత్సవాలు వేడుకలు చేస్తున్నారు. ఈ విషయంలో ఇతరులను విమర్శిస్తూ ఇబ్బంది పెడుతున్నారు. ఇది సమంజసంకాదు. పూజలు, పునస్కారాల వంటి ఆధ్యాత్మిక భావాలు పూర్తిగా వ్యక్తిగతమైన విషయాలు. వీటిని ఎవరిష్ట ప్రకారం వారు చేసుకోవచ్చు. వాటి గురించి ప్రశ్నించే హక్కు, అధికారం ఎవరికి ఉండవు.ఎన్నికల్లో గెలుపుశాశ్వత అధికారంకోసం పాకులాడే స్వార్థబుద్ధిగలవారికి అసలే ఉండవు.

-మిథునం, హైదరాబాద్

## అంతర్జాతీయ సంబంధాలు మెరుగుపడేనా?

భారత్ గత సంవత్సరంలో సాధించిన అంతర్జాతీయ ప్రగతిని స్థిరీకరణ చేసుకోవడం అవసరం. అంతేకాదు ఆసియా భారత్ యూరప్‌లను కలుపుతూ ప్రతిపాదించిన ఎకనామిక్ కారిడార్‌ను పట్టాలెక్కించడం అవసరం. అంతేకాదు చైనాతో ఉద్రిక్తతలు నెలకొనకుండా మన చుట్టూ ఉన్న బంగ్లాదేశ్ నేపాల్ లాంటి దేశాలతో ఆరోగ్యకరమైన సంబంధాలు నెరవేడం అవసరం.అంతేకాదు రష్యాతో ఉన్న సంబంధాలతో ఉక్రెయిన్ యుద్ధం ఆపడం కూడా అంతే ముఖ్యం. ఇజ్రాయెల్ పాలస్తీనా మధ్య జరుగుతున్న యుద్ధం ఆపుదలకు ప్రపంచ దేశాలతో కలిసి ప్రయత్నం చేయడం అవసరం. పెరిగినయువజనాభాకు ఉపాధిఅవకాశాలు కల్పించడం అవసరం. ఇన్ని పనుల మధ్య భారత్ తన కొత్త సంవత్సరపు ప్రస్థానం కొనసాగించవలసిన అవసరం ఉన్నది.

-బి. అవినాష్, జనగామ

## కేంద్రం సహకరించాలి

**ఇటీవల** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రజాపాలన పచ్చిమోసమని బిజెపి రాష్ట్రశాఖ విమర్శిస్తోంది. ఈ పథకంలో నిజంగా మోసం అనేది ఉండి ఉంటే అది ఎంతోకాలం దాగదు. ఎప్పుడో అప్పుడు ఆ మోసం బయటపడి తీరుతుంది. అప్పుడే విమర్శలు చేయాలి. అయితే విమర్శలు చేయడం కాదు ఇక్కడ ముఖ్యం. కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో కృషి చేయడం, ఆరు గ్యారెంటీల అమలులో తాము కూడా భాగస్వాములై పేద ప్రజలకు సేవ చేయడమే ముఖ్యం.

-ఎం.ఎస్.శర్మ, హైదరాబాద్

## పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయండి

**తెలంగాణ** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం ఎంతో మంది నవాబులు, రాజులు పరిపాలించిన చారిత్రక నేపథ్యం కలిగిన నగరం మన భాగ్యనగరం. చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, గోల్కొండ కోట, పబ్లిక్ గార్డెన్, మక్కామసీద్, టూమ్స్, ట్యాంక్‌బండ్ ఇలా ఎన్నో పర్యాటక స్థలాలు ఉన్నాయి. చిలుకూరు,బాలాజీ, కీసరగుట్ట, పెద్దమ్మగుడి లాంటి దేవాలయాలు ఉన్నాయి. హైదరాబాద్‌కు దేశ, విదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. ఇంకా పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయాలి. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, మునగాల,సూర్యాపేటజిల్లా

## అతిథి గృహాలను నిర్మించాలి

**కనీసం** పాత మండల కేంద్రాలలో అతిథి గృహాలను నిర్మించడానికి ప్రభుత్వం చొరవ చూపాలి. అతిథి గృహాల నిర్మాణం అవశ్యకతను గుర్తించాలి. జిల్లాస్థాయి అధికారులు, మంత్రులు వచ్చినప్పుడు వారు కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి, సేద తీరడానికి ఈ అతిథి గృహాలు ఉపయోగపడతాయి. ఇలా అమాత్యులు అతిథిగృహాల దగ్గర ఉన్న సమయంలో ప్రజలు తమ సమస్యలు సైతం విన్నవించుకోవచ్చు. కావున ప్రభుత్వం ప్రజాసంక్షేమం కొరకు ఎంతో ఖర్చుచేస్తుంది. కాబట్టి అతిథి గృహాల నిర్మాణానికి, నిధులు విడుదల చేసి అవి నిర్మితమయ్యే విధంగా చూడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## రైతులను ఆదుకోవాలి

గత సంవత్సరం 2023 వర్షాకాలంలో వానలు సరిగా పడక అనావృష్టి ఏర్పడింది. వర్షాలు సకాలంలో కురవకపోవడం వల్ల ప్రతికూల వాతావరణంలో పత్తి దిగుబడులు చాలావరకు తగ్గిపోయాయి. ప్రసుత్తం మార్కెట్లో పత్తిక్వింటాలుకు 6,500 రూపాయలుగా ఉంది. పెరిగిన పంట సాగు ఖర్చులకు ఈ ధరలు రైతులందరికీ ఏ మాత్రం గిట్టుబాటు కావడం లేదు. అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పనిచేసి పంటలు పండించే పంటల మద్దతు ధరలను మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం లేదు. పంట సాగు కోసం పెట్టిన పెట్టుబడిలో 50 శాతం కలిపి మద్దతు ధరను నిర్ణయించాలని 'స్వామినాథన్' కమిటీ సిఫార్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

-ఎం.నారాయణ, నల్గొండజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 75 వసంతాల భారత గణతంత్ర ప్రస్థానం

**ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్రాలు పరిపాలన సాగించాలి. 235 సంవత్సరాల చరిత్రగల అమెరికా రాజ్యాంగంలో ఇప్పటివరకు కేవలం 27సవరణలు మాత్రమే జరిగాయి. కేవలం 75 సం॥రాల భారత గణతంత్ర దేశంలో మన రాజ్యాంగం వందకుపైగా సవరణలకు గురైనది. దేశంలో జరిగే మార్పులకు అనుకూలంగా ప్రజాశ్రేయస్సు కోసం రాజ్యాంగాన్ని సవరించడం అవసరమేకాని, రాజకీయ ఉద్దేశాలతో చీటికీమాటికీ సవరణలు చేయడంవలన రాజ్యాంగ మౌలిక స్వరూపం దెబ్బతినే అవకాశ ముంది. రాజ్యాంగాన్ని సవరించడానికి దేశంలోని రాజ్యాంగ నిపుణులతో, మేధావులతో, ప్రజల భాగస్వామ్యంతో కూడిన రాజ్యాంగ సవరణ సభ ఏర్పాటు చేయాలి. వారి సూచనల మేరకే రాజ్యాంగ సవరణలు జరగాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ప్రజాస్వామ్య పద్ధతిలో దేశాన్ని సక్రమదిశలో నడిపించడానికి ఉద్దేశించిన మహోన్నతమైన శాసన గ్రంథమే 'భారత రాజ్యాంగం'. ఇలాంటి ఉత్కృష్టమైన రచనకు శ్రీకారం చుట్టిన రాజ్యాంగంలో మహామహులైన రాజనీతి కోవిదులు,అపారమైన మేధాశక్తి సంపన్నులు, బహుముఖ ప్రజ్ఞావంతులు, విద్యావంతులు ఎంతో మంది తమ అమూల్యమైన అభిప్రాయాలను క్రోడీకరించి భారతదేశ సార్వభౌమత్వ పరిరక్షణకు సమైక్యతకు భిన్నత్వంలో ఏకత్వ సాధనకు రాజ్యాంగాన్ని ఒక ప్రతి రూపంగా మలచి, దేశ ప్రజలకు అందించారు. అప్పట్లో దేశంలో నెలకొన్న పరిస్థితులను, అంటరాని తనాన్ని కుల వివక్షతను, మత సంఘర్షణలను అంచనావేసి మేధోమథనం జరిపి, సాంఘిక రుగ్మతలను రూపుమాపి, దేశాన్ని ఏకతాటిపై నడిపించాలన్న తపనతో అవిశ్రాంతమైన కృషితో, దేశహితాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా ఆలోచనలు సాగాయి.విస్తృతమైన చర్చలు, అనేక తర్జనభర్జనల అనంతరం భిన్న వైరుధ్యాలు గల సువిశాల భారతానికి అనువైన భారత రాజ్యాంగం రూపొందించాలన్న సంకల్పానికి అంకురార్పణ జరిగింది.డా.బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యులముసాయిదా కమిటీ రాజ్యాంగానికి తుది మెరుగులు దిద్దింది. అంబేద్కర్ మేధస్సుకు ప్రతిబింబమే భారత రాజ్యాంగం అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అందుకే ఆయనను భారత రాజ్యాంగ రూపశిల్పిగా అభివర్ణించడం జరిగింది. ప్రస్తుత భారత రాజ్యాంగం 448 ఆర్టికల్స్,25భాగాలు,12 షెడ్యూల్స్‌తో ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా పేరొందింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సుమారు రెండున్నర సంవత్సరాలకు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. స్వాతంత్ర్యానికి కొద్ది నెలల ముందు రాజ్యాంగ రచన కోసం రాజ్యాంగ సభ ఏర్పడింది. రాజ్యాంగ సభ ఏర్పడిన సుమారు మూడు సంవత్సరాలకు భారత రాజ్యాంగం ఆమోదం పొంది,ఆ తర్వాత రెండు నెలలకు అమల్లోకి వచ్చింది. 1950 జనవరి 26వ తేదీన భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద,లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా ఆవిర్భవించింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవం రిపబ్లిక్ డేగా యావద్భారతం జరుపుకుంటున్నది.ప్రజలు తమను తాము పాలించుకునే ప్రజాస్వామ్య ప్రక్రియను గణతంత్రం లేదా రిపబ్లిక్ అంటారు.భారతదేశంతోపాటు అమెరికా,ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, బ్రెజిల్, డెన్మార్క్, న్యూజిలాండ్ వంటి దేశాలు లిఖిత రాజ్యాంగాలను కలిగిఉన్నాయి. అమెరికాలో 235 సంవత్సరాల నుండి లిఖిత రాజ్యాంగం అమల్లో ఉంది. భారతదేశం 75 వసంతాల గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంలో భారత రాజ్యాంగ రచన ఎలా కొనసాగింది? రాజ్యాంగంద్వారా పౌరులకు ఎలాంటి హక్కులు లభించాయి?ప్రజాస్వామ్యాన్ని ఎలాకాపాడుకోవాలి? స్వాతంత్ర్యం వచ్చే నాటికి భారత జనాభా సుమారు 34కోట్లు.అప్పట్లో అదేఎక్కువ జనాభాగా భావించేవారు. బ్రిటిషు వారు దేశం వదలిపోయే నాటికి దేశప్రజలు కులాలవారీగా, మతాలవారీగా చీలిపోయారు.పాకిస్థాన్ మత ప్రాతిపదికన విడిపోయింది. దేశ విభజన అనేక విపరిణామాలకు దారితీసింది.ఎన్నో రకాల వైరుధ్యాలతో కూడిన భారతదేశాన్ని ఒక్కటిగా చేసి, దేశ సమైక్యత, సమగ్రత,సార్వభౌమత్వ పరిరక్షణకు, పటిష్టమైన యంత్రాంగం అవసరమైనది. అందుకోసం విశేషమైన కృషి జరిగింది. దేశాన్ని కాపాడేందుకు ఒక పటిష్టమైన రాజ్యాంగం అవసరం. అలాంటి రాజ్యాంగం రచన కోసం రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ స్వాతంత్ర్యానికి పూర్వమే పురుడుపో





నేడు గణతంత్ర దినోత్సవం

సుకుంది.దేశ ప్రజలమధ్య ఎలాంటి విబేధాలు లేకుండా శాంతియుత వాతావరణంలో జీవించడానికి అనేకఏర్పాట్లతో కూడిన చట్టబద్ధ మైన యంత్రాంగం అవసరమనే భావన రాజ్యాంగ రూప కల్పనకు దారితీసింది. ఎంతోమంది మేధావులు సూచించిన ఫలితంగానే రాజ్యాంగ సభ ఏర్పడింది. రాజ్యాంగ రచన కోసం ఎంతోమంది ప్రముఖులు అవిశ్రాంతంగా కృషిచేశారు.బ్రిటిష్,అమెరికా,రష్యా,కెనడా, ఐర్లాండ్, జర్మనీ లాంటి సుమారు 60 దేశాలకుపైగా రాజ్యాంగాలను సునిశితంగా పరిశీలించి, తీవ్ర కసరత్తు జరిపిన రాజ్యాంగ సభ ఆయా దేశాల రాజ్యాంగాలలోని కొన్ని ముఖ్యమైన అంశాలను మన రాజ్యాంగంలో చేర్చడం జరిగింది. భారత ప్రజల విస్తృతప్రయోజనాలకోసం జరిగిన సుదీర్ఘ కసరత్తు ఫలితమే భారత రాజ్యాంగ ఆవిర్భావం.1947 ఆగస్టు 15వ తేదీన భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. స్వాతంత్ర్యానంతరం ఎన్నో కుల,మత, ప్రాంత,భాషా, సంస్కృతులతో నిండిన భారతదేశాన్ని పటిష్టంగా నడపడానికి శక్తివంతమైన రాజ్యాంగం తయారు చేయబడింది. పలువు రు భారతీయ మేధావులు సభ్యులుగా గల రాజ్యాంగ్యసభ భారత లిఖిత రాజ్యాంగాన్ని సుదీర్ఘకసరత్తు తర్వాత 1949 నవంబరు 26వ తేదీన ఆమోదించింది. 1950 జనవరి 26వ తేదీ నుండి అమల్లోకి వచ్చింది.భారత రాజ్యాంగం 74 సంవత్సరాలు పూర్తి చేసుకొని 75వ సంవత్సరంలో ప్రవేశించింది. గణతంత్ర దేశంగా ఆవిష్కరించబడిన భారతదేశంలో రాజ్యాంగం పౌరులకు అనేక ప్రాథమిక హక్కులు,ప్రాథమిక బాధ్యతలు ఇవ్వడం జరిగింది. కాలా నుగుణంగా మనం రాజ్యాంగంలో మార్పులుచేర్పులు చేసు కుంటూ ముందుకు సాగుతున్నాం.ఎన్ని రాజ్యాంగ సవరణ లు జరిగినా అవి పాలకుల సౌలభ్యానికే తప్ప పాలితుల సౌకర్యానికి కాదన్న భావనప్రజల్లో గూడు కట్టుకుపోయింది. ప్రజా సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోతున్నాయి. చట్టబద్ధమైన వ్యవస్థలు నిర్వీర్యమవుతూనే ఉన్నాయి.స్వయం ప్రతిపత్తిగల సంస్థలన్నీ కుప్పకూలిపోతూనే ఉన్నాయి.ఎన్ని సవరణలువచ్చినా, ఎంతగా రాజకీయ చైతన్యం పెల్లుబికినా దేశం ఇంకా వెనుకబడే ఉండడం బాధాకరం.దేశంలో ఇంకా నిరక్షరాస్యత కొనసాగుతూనేఉంది.ప్రభుత్వాలు ఎన్నిసంక్షేమ పథకాలు ప్రకటించినా ఆర్థికఅంతరాల మధ్య పేద, మధ్య తరగతి ప్రజల జీవనం కడు దుర్భరంగాఉంది. 'గుడ్ గవ ర్నెన్స్' గగన కుసుమంలా మారింది. ప్రజలకు కావలసిన దీర్ఘకాలిక ప్రయోజనాలకై ప్రభుత్వాలు దృష్టిసారించాలి. అభివృద్ధితోనే ప్రజల అవసరాలు తీరుతాయి. తాత్కాలిక ప్రయోజనాల వలన ప్రజలజీవితాలు బాగుపడవు.ప్రగతికి ప్రతిబంధకంగా మారిన పథకాలకు అన్నిరాజకీయపక్షాలు స్వస్తివాక్యం పలకాలి. ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థలు కలుగచేసుకుని రాజకీయ పార్టీల ఎన్నికల వాగ్దానాలపై నిషేధం విధించాలి. దీర్ఘకాలిక అవసరాలపై దృష్టి సారించినట్టు అన్ని రాజకీయ పక్షాలకు దశాదిశా నిర్దేశించాలి. అవినీతి, ఆశ్రిత పక్షపాతం, ఓట్లకొనుగోలుతో ప్రజాస్వామ్యం పరిహాస ప్రాయమవుతున్న నేపథ్యంలోఅభివృద్ధిని ఆశించడం అత్యాశేకాగలదు.దశాబ్దాల తరబడి ఓట్లవేటలోపడి అన్ని పక్షాలు ఉచితానుచితాలు మరచి, అనుచితంగా ఉచిత పథకాలతో ప్రజలకు ఓట్లగాలం వేస్తున్నాయి.యథాశక్తి మనం కూడా తాత్కాలిక ఉపశమనం కోసం వెంపర్లాడుతున్నాం. రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా దేశ అభివృద్ధికి పాటుపడాలి.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగంలో తగిన మార్పులు చేయాలి. రాజ్యాంగాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. రాజ్యాంగం అందరికీ ఒకేవిధంగా వర్తించే విధంగా న్యాయ వ్యవస్థలు చొరవ తీసుకోవాలి. ఇతర రాజ్యాంగాల కంటే భారతదేశ రాజ్యాంగం అతివిశిష్టమైనది. మనదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. ప్రపంచంలో ఐదవ ఆర్థిక శక్తిగా,జనాభాలో ప్రపంచంలో మొదటిస్థానం ఆక్రమించింది. ఇంతటి జనాభా గలదేశాన్ని సమర్థవంతంగా పాలించడానికి రాజ్యాంగంలో పొందుపరచబడ్డ నియమనిబంధనలు సజావుగా కొనసాగాలి. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్రాలు పరిపాలన సాగించాలి. 235 సంవత్సరాల చరిత్ర గల అమెరికా రాజ్యాంగంలో ఇప్పటివరకు కేవలం 27సవరణలు మాత్రమే జరిగాయి.కేవలం 75 సం॥రాల భారత గణతంత్ర దేశంలో మన రాజ్యాంగం వందకుపైగా సవరణలకు గురైనది. దేశం లో జరిగే మార్పులకు అనుకూలంగా ప్రజాశ్రేయస్సు కోసం రాజ్యాంగాన్ని సవరించడం అవసరమేకాని, రాజకీయ ఉద్దేశాలతో చీటికీ మాటికీ సవరణలు చేయడం వలన రాజ్యాంగ మౌలిక స్వరూపం దెబ్బతినే అవకాశ ముంది. రాజ్యాంగాన్ని సవరించడానికి దేశంలోని రాజ్యాంగ నిపుణులతో, మేధావులతో, ప్రజల భాగస్వామ్యంతో కూడిన రాజ్యాంగ సవరణ సభ ఏర్పాటు చేయాలి. వారి సూచనల మేరకే రాజ్యాంగ సవరణలు జరగాలి. ●

# ఇజ్రాయెల్‌లోని భారతీయులను ఆదుకోవాలి

ఆళవందార్ వేణు మాధవ్

ఘోర యుద్ధం జరుగుతున్న ఇజ్రాయెల్‌లో వేలాది మంది భారతీయ కార్మికులు ఉద్యోగాల కోసం రిక్రూట్ అవుతున్నారు. జనవరి 16న, రోహ్‌తక్‌లో రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ప్రారంభించబడింది. అంతకుముందు డిసెంబరు 2023లో, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో నిరుద్యోగ అభ్యర్థులను ఇంటర్వ్యూలు, జాబ్ స్క్రీనింగ్‌లకు రావాలని నోటిఫికేషన్‌లు జారీ చేశాయి. హర్యానా ప్రభుత్వ ప్రకటనలు ఇజ్రాయెల్‌లో కార్పెంటర్లు, ఐరన్ బెండర్లు, సిరామిక్ టైల్స్‌ఫిక్సర్లు,మేసన్‌లు వంటి 10 వేలస్థానాలను భర్తీచేయాలని అభ్యర్థులకు ప్రత్యేకంగా పిలుపునిచ్చాయి. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ యుద్ధం చేస్తున్న తరుణంలో ఈరిక్రూట్‌మెంట్ డ్రైవ్ జరుగుతోంది.100 రోజులకుపైగా సాగిన యుద్ధంలో,కనీసం 25వేలమంది పాలస్తీనియన్ ప్రజలు ఇప్పటికే మరణించారు.వారిలో ఎక్కువమంది మహిళలు, పిల్లలు ఉన్నారు. కర్మాగారాలు, నిర్మాణ స్థలాలు, ఆస్పత్రులలో పనిచేస్తున్న పాలస్తీనా కార్మికులను భారతదేశం, ఇతర దేశాలకు చెందిన వ్యక్తులతో భర్తీ చేయడానికి ఇజ్రాయెల్ దీర్ఘకాలిక విధానాన్ని అనుసరిస్తోంది. ఈవిధానంలో భాగంగా 9మే,2023న ఇజ్రాయెల్ ప్రభుత్వం 42వేలమంది భారతీయ కార్మికులు ఇజ్రాయెల్‌లో పనిచేయడానికి అనుమతించే ఒక ఒప్పందం అమలు తాత్కాలికంగా నిలిచిపోయింది. నవంబర్ 2023లోభారతదేశం నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వశాఖ భారతీయ నిర్మాణ,నర్సింగ్ కార్మికులను తాత్కాలిక ఒప్పందాలపై ఇజ్రాయెల్‌లో నియమించడానికి మూడు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకున్నట్లు నివేదించబడింది.



రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టే ప్రకటనలను ఈఒప్పందం వెలుగులో చూడాలి. రిక్రూట్ అవుతున్న కార్మికులకు వారిపని విధానాలు, వారి భద్రత రిక్రూట్‌మెంట్‌ను నిర్వహిస్తున్న భారతదేశ ఒప్పందం గురించి ఎటువంటి సమాచారం లేదు. కొన్ని రాష్ట్రప్రభుత్వాలు ఇజ్రాయెల్‌లో ఉద్యోగాల కోసం దరఖాస్తులను ఆహ్వానించాయి. కార్మికులకు నైపుణ్య శిక్షణ అందించడమే మాకు ఉన్న ఆదేశం అని చెబుతున్నారు. ఈ నైపుణ్యశిక్షణ కోసం నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఒక్కో కార్మికుడి నుంచి రూ.10వేల వసూలు చేస్తోంది. ఈ అంశంపై కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ తన వైఖరిని వివరించలేదు. హర్యానా కార్మిక మంత్రి రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన అన్ని బాధ్యతలను తిరస్కరించారు. అటువంటి కార్మికుల వలసలను పర్యవేక్షిస్తున్న కేంద్ర, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖదే అని చెప్పారు. ఇజ్రాయెల్ లేబర్ ఏజెన్సీ వారు వలస కార్మికులకు ఎలాంటి హామీలు ఇచ్చారో తెలియడం లేదు. ఈ కార్మికులకు ఎవరు బాధ్యులని స్పష్టం చేయడానికి విదేశీ వ్యవహారాల శాఖ నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదు. భారతీయ కార్మికులు ఎదుర్కొంటున్న జీవనోపాధి, అభద్రత, విదేశాలలో అత్యంత ప్రమాదకరమైన, తాత్కాలిక ఉపాధికి వారిని ఆకర్షించడానికి ఉపయోగించబడుతోంది. అధికారులు, కేంద్రంలోని విదేశీ వ్యవహారాల శాఖ లేదా రాష్ట్ర ప్రభుత్వాల ఏజెన్సీలు, తమ బాధ్యతను గుర్తించి, కార్మికుల భద్రతకు జవాబుదారీగా ఉండేందుకు సిద్ధంగా లేరన్నది తీవ్ర ఆందోళన కలిగించే విషయం. అధికారుల నిర్లక్ష్యవైఖరిని నిరసిస్తూ, ఈ నియామకాలను నిలిపివేయాలని పలు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయెల్ అనూహ్యమైన నేరాలకు పాల్పడుతున్న తరుణంలో భారత ప్రభుత్వం ఇజ్రాయెల్‌కు కార్మికులను పంపకూడదు. ●

# కృత్రిమ మేధతో కొలువుల్లో కోత!

ఇస్కా రాజేష్‌బాబు

విదేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునే భారతీయ యువతకు కష్టాలు మొదలయ్యాయి. డాలర్ డ్రీమ్స్ ఇక వారికి కలగానే మిగలనుంది. ప్రముఖ కంపెనీలు భారీగా ఉద్యోగుల సంఖ్యను తగ్గించడమే ఇందుకు కారణం. అగ్రరాజ్యం అమెరికాను ఆర్థిక కష్టాలు చుట్టుముడుతున్నాయి. ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్ల పెంపు, ద్రవ్యోల్బణం వంటి అంశాలుజాబ్ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగాచిన్న చిన్న స్టార్టప్స్ నుంచి బడా బడా టెక్ కంపెనీల వరకూ ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయి. లేబర్ కాస్ట్ ఎక్కువ. కాబట్టే ఈయేడాది సైతం సంస్థలు పొదుపు మంత్రం జపిస్తున్నాయి. కొవిడ్ పరిణామాల్లో దాదాపు అన్ని రంగాల సంస్థలు, తమ కార్యకలాపాలను డిజిటలైజేషన్ చేశాయి. ఈ కామర్స్ కొనుగోళ్లు అధికంగా జరిగాయి. లాక్‌డౌన్‌ల కారణంగా, ఇళ్ల వద్ద ఖాళీగా ఉన్నవారు సామాజిక మాధ్యమాలను, యూట్యూబ్‌లో వీడియోలను ఎక్కువగా తిలకించారు. ఆన్‌లైన్ లోనే పాఠ్యాంశాలు బోధించే ఎడ్యుటెక్ సంస్థలకూ అమిత డిమాండ్ ఏర్పడింది. దీంతో సాంకేతిక నిపుణులకు ఒక్కసారిగాగిరాకీ పెరిగింది. ఇందువల్లే అంతర్జాతీయ సంస్థలైన మెటా,గూగుల్, అమెజాన్, యాక్సెంచర్, కాగ్నిజెంట్‌లాంటి వాటితోపాటు దేశీయంగా టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి సంస్థలతోపాటు చాలా స్టార్టప్ కంపెనీలు తమకు వచ్చిన ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అధిక సంఖ్యలో ఉద్యోగులను నియమించుకుంటున్నాయి.2023ఏ రంగాలకు ఎలా ఉన్నా టెక్ కంపెనీలకు, స్టార్టప్‌లకు కొంత నష్టమే వాటిల్లినట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే ఈ యేడాదంతా కూడా చాలా కంపెనీలు తమఉద్యోగులను తొలగిస్తూనే ఉన్నాయి.కొవిడ్-19వంటి సమయాల్లో ఓ వెలుగు వెలిగిన ఐటిరంగం కృత్రిమ మేధవంటి టెక్నాలజీ కారణంగా నేల చూపులు చూస్తోంది. ఆర్థిక మాంద్యం, ప్రాజెక్ట్ లేమీవంటి సమస్యల్ని ఎదుర్కొంటున్న ఆయా టెక్ కంపెనీలు ఖర్చుల్ని తగ్గించుకునే పనిలోపడ్డాయి. అందుకు ఏఐ టెక్నాలజీ అస్త్రంగా ఉపయోగించుకుంటున్నాయి.టెక్నాలజీ తర్వాత ఈ రంగాల్లో తొలగింపులుఎక్కువే.2023లో రీటైల్ కంపెనీలు 78,840 మందిని తొలగించాయి. అమెజాన్, మెటా బాటలో మరో ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ ఈబే వెయ్యిమంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది.ఖర్చులను తగ్గించుకునే ప్రక్రియలో భాగంగా వెయ్యి మందిని బయటకు పంపింది. సంస్థ మొత్తం ఉద్యోగుల్లో ఏకంగా 9శాతం మందిని ఒకేసారి వదిలించుకుంది. తొలగింపు విషయాన్ని ఈమెయిల్ ద్వారా



ఉద్యోగులకు తెలియచేసింది. రానున్న రోజుల్లో మరింత మంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమవుతోంది. వ్యాపార వృద్ధిని మించి ఉద్యోగులు, ఖర్చులు ఉన్నందున, ఆ సమస్యలను పరిష్కరించడానికి ఈ సంస్థాగత చర్యలు తీసుకున్నారు. కొవిడ్ తర్వాత ఈసంస్థ భారీ సంఖ్యలో ఉద్యోగులను నియమించుకుంది. అయితే అందుకు అనుగుణంగా వ్యాపారవృద్ధి మాత్రం జరగలేదు.ఓవర్ హైరింగ్ కారణంగా నష్టాలు మొదలయ్యాయి. ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ గూగుల్ కూడా గతేడాది వెయ్యి మంది ఉద్యోగులను తొలగించింది. ఆర్థికంగా అమెరికాను కష్టాలు చుట్టుముడుతున్నాయి. దీని కారణంగా చిన్నస్టార్టప్ కంపెనీలు మొదలుకొని పెద్ద పెద్ద కంపెనీల వరకు ఉద్యోగులను జాబ్ నుంచి తొలగిస్తున్నారు. 2022వ సంవత్సరంలో అమెరికన్ కంపెనీలు 3,63,832 మంది ఉద్యోగులకు లే ఆఫ్స్ ప్రకటించింది. 2023వ సంవత్సరంలో ఏకంగా 7,21,677 మంది ఉద్యోగులను ఉద్యోగాల నుంచి తొలగించింది. ఇప్పుడున్న పరిస్థితుల ప్రకారం లేబర్ కాస్ట్ ఎక్కువ ఉంది. కాబట్టి ఈ యేడాది సైతం సంస్థలు పొదుపు మంత్రాన్ని జపిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని అనిశ్చితులే అమెరికాలో ఉద్యోగుల తొలగింపునకు కారణం అని ఆదేశ ప్రముఖ స్టాఫింగ్ సంస్థ 'ఛాలెంజర్, గ్రే అండ్ క్రిస్మస్' నివేదిక తెలిపింది. ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్ల పెంపు, ద్రవ్యోల్బణం వంటి అంశాలతో అగ్రరాజ్యం అమెరికా వణికిపోతుంది. ముఖ్యంగా జాబ్ మార్కెట్‌పైవీటి ప్రభావం ఎక్కువగా పడింది. ఫలితంగా చిన్నచిన్న స్టార్టప్స్ నుంచి బడా బడా కంపెనీలు ఉద్యోగుల్ని విధుల నుంచి తొలగిస్తున్నాయి. టెక్ కంపెనీల్లో ఉద్యోగుల తొలగింపులు ఎక్కువగా ఉంటాయని, అందుకు ఆర్టిఫిషియల్‌ఇంటెలిజెన్స్ టెక్నాలజీని వినియోగించడమే అందుకు కారణమని నివేదిక పేర్కొంది. 2023లో రీటైల్ కంపెనీల్లో 78,840 మందిని తొలగించాయి.ఈమొత్తం అంతకుముందు యేడాదితోపోలిస్తే ఈ మొత్తం 274శాతం పెరిగినట్లు నివేదిక పేర్కొంది. ఈ యేడాది మొత్తం సంస్థలు ఆర్థికసామర్థ్యాలకు అనుగుణంగా ఉద్యోగుల్ని నియమించుకునేలా కసరత్తు చేస్తున్నట్లు ఛాలెంజర్ చెప్పారు.రీటైల్ తర్వాత హెల్త్‌కేర్, ప్రొడక్ట్ మ్యానిఫ్యాక్చరర్, హాస్పిటల్స్ సైతం ఉద్యోగుల తొలగింపులు ఉంటాయని పైన పేర్కొన్న విభాగాల్లో లేఆఫ్స్ 2022 కంటే 2023లో 91శాతం ఎక్కువగా ఉన్నట్లు వెలుగులోకి వచ్చిన నివేదిక హైలెట్ చేసింది.2023లో సుమారు100ఇండియన్ స్టార్టప్ కంపెనీలు 15వేలకంటే ఎక్కువ మంది ఉద్యోగులను తొలగించినట్లు తెలిసింది. ఆర్థిక పరిస్థితుల కారణంగా, మార్కెటింగ్ ఖర్చులను తగ్గించుకోవడం, వ్యయనిర్మాణాలను సరిచేయడం,కాస్ట్‌కటింగ్ వంటివాటిలో భాగంగా ఉద్యోగులను తొలగించాల్సివచ్చినట్లు కంపెనీలు స్పష్టం చేశాయి. ●

# బిజెపివైపు నితీష్ అడుగులు!



**పాట్నా, జనవరి 25:** బీహార్ రాజకీయ క్షేత్రంలో కీలక మలుపులు చోటుచేసుకోబోతున్నాయి. బీహార్ సిఎం నితీష్‌కుమార్ మరోసారి బబిజెపితో కలిసిపో నున్నారని సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న మహాకూటమి నుంచి వైదొలగనున్నారని విశ్వస నీయ వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లనున్నట్లు తెలు స్తోంది. ఇదే జరిగితే ఇండియా కూటమికి అతిపెద్ద షాక్ తగలనుంది. నితీష్‌కుమార్ 2013 నుంచి ఎన్డీయే, మహాఘట్‌బంధన్ మధ్య ఊగిసలాడు తున్నారు.

నిత్యం పొత్తులతో జిమ్మిక్కులు చేస్తూ సిఎం పదవిని చేజిక్కించుకుంటూ వచ్చారు. మహా కూటమి నుంచి వైదొలిగి ఎన్డీయేలో చేరిన రెండేళ్లకే చివరిసారిగా 2022లో ఆయన మళ్లీ మహాకూటమిని ఏర్పరిచారు. 2020లో బీహార్‌లో చివరిసారి అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. జెడియూ, ఆర్జెడీ, కాంగ్రెస్‌సహా స్థానిక పార్టీలతో కలిసి మహాకూటమి పేరుతో ప్రభుత్వం ఏర్పడింది. నితీష్‌కుమార్ సిఎం అయ్యారు. దివంగత సిఎం కర్పూరీ ఠాకూర్‌కు కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారత రత్న ప్రకటించడాన్ని నితీష్ ప్రభుత్వం స్వాగతించింది. అంతేకాకుండా వంశపారంపర్య రాజకీయాలను ఎత్తిచూపుతూ ఆర్జేడీ టార్గెట్‌గా నితీష్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. కర్పూరీ ఠాకూర్ చూపిన మార్గంలోనే తమ పార్టీ పయనిస్తోందని నితీష్ పేర్కొన్నారు. కొన్ని పార్టీలు తమ వారసులకు రాజకీయ భవిష్యత్ కోసం పోరాడుతారని విమర్శించారు. నితీష్ వ్యాఖ్యలపై ఆర్జేడీ నేత లాలూ కుమార్ కుమార్తె రోహిణీ ఘాటుగా స్పందించారు. కొందరు తమ సొంత లోపాలను చూసుకోలేరు. ఇతరులపై బురద జల్లుతారు అంటూ ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. ఈ పరిణామాలు బిజెపి వైపు నితీష్‌కుమార్ అడుగులు పడుతున్నాయనడానికి అనుమానాలను పెంచుతున్నాయి.

అటు జనవరి 30న బీహార్‌లో ప్రవేశించే కాంగ్రెస్ భారత్ జోడో న్యాయ్ యాత్రలో నితీష్‌కుమార్ హాజరుకాబోరని పార్టీ వర్గాలు తెలిపాయి. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు షకీల్ అహ్మద్ ఖాన్ ద్వారా నిన్న సాయంత్రం ఆహ్వానం అందిందని, అయితే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి సీట్ల పంపకాల చర్చల్లో జాప్యం జరగడంతో నితీష్ కుమార్ కలత చెందారని వెల్లడించాయి.

## కుటుంబ పార్టీలను ఓడించండి

### యువ ఓటర్లకు ప్రధాని మోడీ పిలుపు



**న్యూఢిల్లీ, జనవరి 25:** కుటుంబ పార్టీలను, రాజకీయాలను ఓడించేందుకు మీ ఓటు అనే శక్తిని ఉపయోగించాలని ప్రధాని నరేంద్రమోడీ యువ ఓటర్లను కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో కొత్త ఓటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువ ఓటర్లే అన్నారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతానికి వ్యతిరేకంగా యువత ఉన్నారన్నారు. కానీ ప్రతిపక్ష పార్టీల నేతల ఆలోచనలు విధానం మాత్రం యువతకు వ్యతిరేకంగా ఉంటోందన్నారు. కుటుంబ పార్టీలను మీ ఓటు బలంతో ఓడించాలని యువతకు పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో మీ పేర్లు నమోదు చేసుకోవడం ద్వారా ఇప్పుడు మీరు ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యభూమిక పోషించనున్నారని పేర్కొన్నారు. మనదేశం అమృత్‌కాల్ దిశగా వెళుతోన్న తరుణంలో మీరంతా ఓటరు జాబితాలో నమోదు చేసుకున్నారన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతాన్ని నిర్మించడంలో మీ బాధ్యత కొనసాగుతుందన్నారు. అభివృద్ధి భారతంలో మీ పేర్లను సువర్ణాక్షరాలతో లిఖించుకోవడానికి మీ అందరికీ ఇదో గొప్ప అవకాశమన్నారు. భారత అభివృద్ధి వేగం, దిశ, విధానం నిర్ణయించడంలో మీదే అసలైన పాత్ర అన్నారు. ఇందుకు ఓటు సరైన ఆయుధంఅన్నారు. కీలకమైన నిర్ణయాలు తీసుకోవడానికి స్థిరమైన, పూర్తి మెజారిటీ ప్రభుత్వం అవసరమన్నారు. మీ ఒక్క ఓటుకు చాలా పెద్ద శక్తి ఉంటుందని దేశంలో స్థిరమైన, పూర్తి మెజారిటీ ప్రభుత్వం ఉంటే దేశానికి మంచి జరిగే కీలక నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా, మౌలిక సదుపాయాల పెంపు, స్టార్టప్స్ వంటి వాటివల్ల యువతకు అపారమైన అవకాశాలు వస్తున్నాయన్నారు. మీ కలలే నా సంకల్పం ఇది నా హామీ. యువతే తన ప్రాధాన్యత అని ప్రధాని మోడీ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువతీ యువకులు పాల్గొనడం పట్ల ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు.

## ఆస్ట్రేలియాలో నీటమునిగి నలుగురు భారతీయులు మృతి

**మెల్‌బోర్న్, జనవరి 25:** ఆస్ట్రేలియాలో నలుగురు భారతీయులు దుర్మరణం చెందారు. విక్టోరియా రాష్ట్రంలోని ఫిలిప్ ఐలాండ్‌కు చెందిన బీచ్ వద్ద వారంతా నీట మునిగి మరణించారు. 20యేళ్లలో ఆ ప్రాంతంలో ఈ తరహా విషాదం చోటు చేసుకోవడం ఇదే తొలిసారని అధికారులు తెలిపారు. బుధవారం మధ్యాహ్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఫిలిప్ ఐలాండ్ బీచ్ సమీపంలో వారిని గుర్తించిన సిబ్బంది కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అక్కడే ముగ్గురు మరణించగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు మహిళలున్నారు. దీనిపై కాన్‌బెర్రాలోని భారత హైకమిషన్ స్పందించింది. 'ఆస్ట్రేలియాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. నీటమునిగి నలుగురు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలియచేస్తున్నాం. ఇతర సహాయచర్యల నిమిత్తం మెల్‌బోర్న్ అధికారులు మృతుల సన్నిహితులతో టచ్‌లో ఉన్నారు' అని వెల్లడించింది.

## బెంగాల్‌లోకి ప్రవేశించిన రాహుల్ యాత్ర



**కోల్‌కతా, జనవరి 25:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నేతృత్వంలో జరుగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర గురువారం పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోకి ప్రవేశించింది. అస్సాం నుంచి బెంగాల్‌లోని కూచ్ బెహార్ జిల్లాలోకి రాహుల్ అడుగుపెట్టారు. వయనాడ్ ఎంపికి స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా అక్కడికి చేరుకున్నారు. అయితే ఇండియా కూటమిలో కీలక భాగస్వామి అయిన టిఎంసి అధినేత్రి మమతాబెనర్జీ లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో తాము ఒంటరిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్‌తో సీట్ల పంపకంపై చర్చలు విఫలమయ్యాయని, దీంతో ఆ పార్టీతో ఎలాంటి పొత్తు ఉండదని ఆమె స్పష్టం చేశారు. అంతేగాక రాహుల్ యాత్ర రాష్ట్రంలోకి వస్తున్న సమయంలో దీనిపై తమకు కనీస సమాచారం ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో బెంగాల్‌లో పోటీ సీట్ల పంపకంపై కాంగ్రెస్, టిఎంసి మధ్య విభేదాలు నెలకొన్న వేళ రాహుల్ యాత్ర ఎలా సాగబోతుంది. ఆయన ఎలాంటి వ్యాఖ్యలు చేయనున్నారనే విషయాలపై ఉత్కంఠ నెలకొంది. బెంగాల్‌లో యాత్ర ప్రారంభమైన సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతోన్న అన్యాయానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష ఇండియా కూటమి పోరాడుతుందని తెలిపారు. దేశంలో అన్యాయం రాజ్యమేలుతోందని అందుకే తమ యాత్రకు 'న్యాయ' అనే పదాన్ని చేర్చినట్లు చెప్పారు.

పశ్చిమబెంగాల్‌కు రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల మాటలు వినడానికి, వారికి అండగా ఉండేందుకు ఇక్కడికి వచ్చినట్లు చెప్పారు. దేశంలో బిజెపి, ఆర్ఎస్సెస్ విద్వేషాలు పెంపొందిస్తుందని మండిపడ్డారు. హింస, అన్యాయాన్ని వ్యాప్తి చేస్తున్నాయని విమర్శించారు. అందుకే ఇండియా కూటమి సమష్టిగా అన్యాయంపై పోరాడబోతోందని తెలిపారు. జనవరి 14న ప్రారంభించిన రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర గురువారం 12వ రోజుకు చేరుకుంది. మణిపూర్, నాగాలాండ్, మేఘాలయా, అస్సాం రాష్ట్రంలో ఇప్పటి వరకు పర్యటించారు. అయితే బిజెపి పాలిత రాష్ట్రాల్లో రాహుల్ యాత్ర తీవ్ర ఉద్రిక్తతల నడుమ సాగుతోంది. మార్చి 20న ముంబైలో రాహుల్ యాత్ర ముగియనుంది. మొత్తం 15 రాష్ట్రాల గుండా 6,200 కిలోమీటర్లలు పర్యటించనున్నారు.

## ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌కు ఘనస్వాగతం



**జైపూర్, జనవరి 25:** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయెల్ మేక్రాన్ భారత్‌కు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం మధ్యాహ్నం ఆయన రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో అడుగుపెట్టారు. విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, రాష్ట్ర గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రా, సిఎం భజన్‌లాల్ శర్మ ఆయనకు స్వాగతం పలికారు. శుక్రవారం ఢిల్లీలో నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు మేక్రాన్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్న విషయం విదితమే.

జైపూర్ సమీపంలోని ఆమెర్‌కోటను మెక్రాన్ సందర్శించనున్నట్లు సమాచారం. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన 'జంతర్‌మంతర్' వద్దకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయనతో కలిసి రానున్నారు. తర్వాత అక్కడి నుంచి సంగనేరి గేట్ వరకు వీరిద్దరూ రోడ్ షోలో పాల్గొంటారు. మధ్యలో హవా మహల్ వద్ద జైపూర్ స్పెషల్ మసాలా చాప్ ఆస్వాదించనున్నట్లు తెలుస్తోంది. అక్కడే యుపిఐ చెల్లింపుల ద్వారా హస్తకళాకృతులు కొనుగోలు చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రాంబాగ్ ప్యాలెస్‌లో మెక్రాన్ కోసం ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు.

గణతంత్ర వేడుకలకు తొలుత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను ఆహ్వానించగా, వివిధ కారణాల వల్ల ఈ కార్యక్రమానికి హాజరుకాలేనని చెప్పినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్ అధ్యక్షుడిని ఆహ్వానించగా ఆయన అంగీకరించారు. గతేడాది జూలైలో పారిస్‌లో నిర్వహించిన ఫ్రాన్స్ జాతీయ దినోత్సవ 'బాస్టిల్ డే' పరేడ్‌లో ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## యూపిలో రోడ్డు ప్రమాదం

### 12 మంది మృతి

**లక్నో, జనవరి 25:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. షాజహాన్‌పూర్ జిల్లాలో ఆటోను ట్యాంకర్ ఢీకొన్న ఘటనలో 12 మంది మృతి చెందారు. దట్టమైన మంచు కారణంగా గురువారం తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల మేరకు జలలాబాద్ నుంచి ప్రయాణికులతో వస్తున్న ఆటోను ఎదురుగా రాంగ్ రూట్లలో వస్తున్న ఒక ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న 12 మంది అక్కడికక్కడే మరణించారు. బరేలీ–ఫరూఖాబాద్ రహదారిపై ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలు తెలియ రాలేదు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఇకపై బ్రహ్మోస్ క్షిపణుల ఎగుమతి!




**న్యూఢిల్లీ, జనవరి 25:** రక్షణ రంగంలో స్వావలంబన దిశగా ఎదుగుతున్న భారత్ మరో ఘనతను సొంతం చేసుకోబోతున్నది. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఈ యేడాది మార్చి నాటికి బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులను ఎగుమతి చేయనుంది. ఈ విషయాన్ని డీఆర్డీవో చీఫ్ సమీర్ వీ కామత్ ధృవీకరించారు. డీఆర్డీవో చీఫ్ గురువారం జాతీయ మీడియాతో మాట్లాడారు. డీఆర్డీవో రాబోయే పది రోజుల్లో క్షిపణుల గ్రౌండ్ సిస్టమ్‌లను ఎగుమతి చేయడం ప్రారంభిస్తుందన్నారు. అంతేకాకుండా డీఆర్డీవో అభివృద్ధి చేసిన, భారత్ ఫోర్జ్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ తదితర ప్రైవేట్ రంగ సంస్థలు తయారు చేస్తున్న ఎటిఎజిఎస్ 307 గన్స్‌కు విదేశాల నుంచి ఆర్డర్స్ ఈ ఆర్థిక సంవత్సరం నాటికి రావచ్చన్నారు. ఫిలిప్పీన్స్‌తో పాటు పలు దేశాలు బ్రహ్మోస్ క్షిపణిపై ఆసక్తి చూపుతున్నాయని డీఆర్డీవో చీఫ్ తెలిపారు. ఎగుమతికి సిద్ధంగా ఉన్న ఎటిఎజిఎస్ గన్స్ ట్రయల్స్ అన్నీ పూర్తయ్యాయని తెలిపారు. వాటికి మార్చి 31 వరకు ఆర్డర్ వస్తుందని ఆయన అంచనావేశారు. ఇప్పటి వరకు డీఆర్డీవో ఉత్పత్తి చేస్తున్న ఆయుధాలను త్వరలో సైన్యంలోకి మూడు విభాగాల్లో చేరనున్నాయని ఆయన వెల్లడించారు. ఎల్‌సిఎ ఎంకె , 1ఎ, అర్జున్ ఎంకె 1ఎ, క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్ తదితర క్షిపణులు త్వరలోనే సైన్యంలో భాగమవుతాయన్నారు.

## మూఢనమ్మకానికి బాలుడిమృతి

### కేన్సర్ నయమవుతుందంటూ.. చిన్నారిని గంగలో ముంచిన ఘటన

**డెహ్రాడూన్, జనవరి 25:** కాలం మారుతున్నా కొందరు మాత్రం ఇంకా మూర్ఖంగానే ప్రవర్తి స్తున్నారు. బ్లడ్ కేన్సర్‌తో బాధపడుతున్న ఐదేళ్ల బాలుడిని మూఢనమ్మకానికి బలి చేసింది ఓ కుటుంబం. ఈ ఘటన ఉత్తరాఖండ్‌లో బుధవారం చోటు చేసుకొంది. పోలీసుల వివరాల మేరకు, ఢిల్లీకి చెందిన ఓ ఐదేళ్ల బాలుడు బ్లడ్ కేన్సర్‌తో బాధపడుతున్నాడు. తల్లిదండ్రులు తమ కుమారుడిని కాపాడమంటూ ఎంతోమంది వైద్యు లను సంప్రదించారు. కానీ అతడి పరిస్థితి తీవ్రంగా ఉండడంతో బాలుడిని కాపాడలేమంటూ డాక్టర్లు చేతులెత్తేశారు. దీంతో తమ బిడ్డను కాపాడుకునేం దుకు ప్రయత్నించారు. బాలుడిని గంగలో ముంచితే రోగం నయం అవుతుందని అనుకు న్నారు. దీనిలో భాగంగా బాలుడిని తీసుకొని తల్లిదండ్రులతో పాటు అతడి అత్త హరిద్వార్‌కు బయలుదేరారు. ఒకవైపు తల్లిదండ్రులు పార్థనలు చేస్తుండగా, మరోవైపు అనారోగ్యంతో బాధపడు తున్న చిన్నారిని అతడి అత్త చల్లగా ఉన్న నది నీటిలో ముంచింది. ఇదంతా అక్కడున్న వారు గమనించారు. ఎంతకీ బాలుడిని బయటకు తీయకపోవడంతో ఆమెను అడ్డుకున్నారు. దీంతో ఆమె వారిపై దాడికి యత్నించింది. బాలుడిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి కుటుంబసభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు.

## దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 198

### ఒకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 198 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒక్కరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,24,548కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,89,342మంది కోలుకోగా 1764మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,33, 442కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,74,955కి చేరగా,80,25,996మంది వరకు కోలుకున్నారు.1,48,581 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,432కి చేరింది.అందులో 68,45,239మంది కోలుకున్నారు.72,097మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,94,798కి చేరింది.అందులో 40,54,020మంది కోలుకున్నారు.

## ప్రైమరీలో ట్రంప్‌కు మరో గెలుపు



**వాషింగ్టన్, జనవరి25:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వం కోసం జరుగుతున్న ప్రైమరీల్లో డొనాల్డ్ ట్రంప్ మరో కీలక ముందడుగు వేశారు. ఇప్పటికే అయోవా ప్రైమరీలో గెలిచిన ఆయన న్యూహాంఫ్‌షైర్ ప్రైమరీలో నెగ్గారు. అయితే భారతీయ అమెరికన్ నాయకురాలు నిక్కీ హేలీ ఆయనకు గట్టిపోటీ ఇచ్చారు. ట్రంప్‌కు 55 శాతానికిపైగా ఓట్లురాగా ఆమె 44 శాతం సాధించాడు. న్యూహాంప్‌షైర్ ప్రైమరీని మూడుసార్లు గెలిచిన తొలి రిపబ్లికన్ ప్రైమరీ అభ్యర్థిగా ట్రంప్‌చరిత్ర సృష్టించారు. తాజా ఫలితాలపై నిక్కీ హేలీ మాట్లాడారు. హ్యాంప్‌షైర్‌లో గెలిచిన ట్రంప్‌కు శుభాకాంక్షలు. అయినా ఇంకా డజన్ల కొద్దీ రాష్ట్రాల ప్రైమరీ ఎన్నికలు జరగాల్సి ఉంది. పార్టీ ఓటర్ల అంతిమతీర్పు వెలువడటానికి ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. ఈ పోటీలో నేను చిట్టచివరిదాకా పోరాడతా. రేస్‌లో కొనసాగుతా. ఈ పోరు మొదలైనప్పుడు రేసులో మొత్తం 14 మంది ఉండేవాళ్లం. నాకు రెండు శాతం ఓట్లు వచ్చేవి. ఇప్పుడు ట్రంప్‌కు గట్టిపోటీ ఇస్తున్నది నేను మాత్రమే అని హేలీ ప్రసగించారు. ట్రంప్‌కు రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిత్వం దక్కాలని డెమొక్రాట్లు కోరుకుంటున్నారు. ట్రంప్‌ను అయితే తేలిగ్గా ఓడించవచ్చని వారి ఆశ. నిజంగా ట్రంప్‌కు అభ్యర్థిత్వం దక్కితే బైడెన్, కమలాహారిస్‌ల విజయం తథ్యం అని హేలీ అన్నారు. మరోవైపు ఈ రోజు హేలీకి కాళరాత్రి. అయినా తానే గెలిచినట్లు ప్రసంగాలు దంచేస్తోంది అని ట్రంప్ ఎద్దేవా చేశారు. సౌత్ కరోలినాలో డెమొక్రటిక్ పార్టీ ప్రైమరీలో అధ్యక్షుడు బైడెన్ నెగ్గారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

### వంతెనపై ఢీకొన్న బహుళ వాహనాలు.. నలుగురు దుర్మరణం

**చెన్నై, జనవరి 25:** తమిళనాడులో ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. ధర్మపురం జిల్లాలోని తొప్పూరుఘాట్ రోడ్ వద్ద ఓ వంతెనపై బహుళ వాహనాలు ఢీకొన్నాయి. మూడు ట్రక్కులు, రెండు కార్లు ఢీకొనడంతో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో ఎనిమిది మందికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం వారిని వెంటనే దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు.

వేగంగా దూసుకొస్తున్న ట్రక్కు ఎదురుగా వెళ్తున్న రెండు ట్రక్కులను ఢీకొంది. దీంతో.. ఒక ట్రక్కు అదుపుతప్పి వంతెనలో పడి పోయింది. ఈ మూడు ట్రక్కుల మధ్య వెళ్తున్న ఒక కారు నుజ్జునుజ్జు అయ్యింది. ఇంతలోనే ఓ ట్రక్కుకు మంటు అంటుకున్నాయి. మరోవైపు.. ఈ ప్రమాదంలో అనుసరిస్తున్న మరో కారు కూడా ధ్వంసం అయ్యింది. ఫలితంగా.. ఇద్దరు మహిళలతో కలిపి మొత్తం నలుగురు మృతి చెందారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న తమిళనాడు సిఎం స్టాలిన్.. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అలాగే.. గాయపడిన వారికి రూ. 50 వేల సహాయాన్ని అందజేశారు.

ఈ ఘటనపై ధర్మపురి డిఎంకె ఎంపి సెంథిల్ కుమార్ స్పందిస్తూ.. పెండింగ్‌లో ఉన్న ఎలివేటెడ్ నేషనల్ హైవే పనులను వీలైనంత త్వరంగా పూర్తి చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటాయన్న భయంతోనే తాము తొప్పూరు ఘాట్ సెక్షన్ వద్ద మంజూరైన ఎలివేటెడ్ హైవేను సత్వరమే అమలు చేయాలని పట్టుబడుతున్నామని ఆయన అన్నారు.

## 'భారత్‌తో వివాదం మనకే ప్రమాదం'

### మాల్దీవుల అధ్యక్షుడికి ప్రతిపక్షాల హెచ్చరిక!



**మాలె, జనవరి 25:** చైనాకు దగ్గరయ్యే క్రమంలో భారత్‌తో కయ్యానికి కాలుదువ్విన మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జుకు దేశీయంగానూ వ్యతిరేకత ఎదురవుతోంది. ఈ వివాదం మాల్దీవుల అభివృద్ధికే చేటు చేస్తుందంటూ అక్కడి ప్రతిపక్షాలు ఆయన్ను హెచ్చరించాయి. చైనాకు చెందిన పరిశోధన నౌకను మాల్దీవుల తీరంలో నిలపడానికి అనుమతించిన తరుణంలో ప్రతిపక్షాల నుంచి హెచ్చరిక రావడం విశేషం. మాల్దీవుల అభివృద్ధిలో సుదీర్ఘ భాగస్వామ్యం ఉన్న మిత్రులను దూరం చేసుకోవడం దేశానికే హానికరం అంటూ 'మాల్దీవియన్ డెమొక్రటిక్ పార్టీ', ది డొమొక్రాట్స్ అక్కడి ప్రభుత్వాన్ని హెచ్చరించాయి.

భారత్‌ను దీర్ఘకాల మిత్రుడిగా అభివర్ణిస్తూ ఈ వ్యాఖ్యలు చేశాయి. ఎప్పటి నుంచో అనుసరిస్తున్నట్లుగా అన్ని అభివృద్ధి భాగస్వామ్య పక్షాలతో మాల్దీవులు కలిసి పనిచేయాలంటూ మారుతున్న 'విదేశాంగ విధాన వైఖరి'ని ఎత్తిచూపాయి. హిందూ మహా సముద్రంలో శాంతి, సుస్థిరత మాల్దీవుల భద్రతకు చాలా కీలకమని గుర్తుచేశాయి. ఎండిపి ఛైర్మన్ ఫయాజ్ ఇస్మాయిల్, పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ అహ్మద్ సలీమ్, డెమొక్రాట్స్ అధిపతి హసన్ లతీఫ్, పార్లమెంటరీ గ్రూప్ నేత అలీ అజీమ్ ఇటీవల నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మార్చి 15కల్లా తమ భూభాగం నుంచి భారత దళాలు వైదొలగాలని మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు ఇటీవల తుది గడువు విధించడంతో వివాదం మొదలైంది.

భారత సేన వెనక్కి తిరిగి వస్తే, ఆ స్థానంలో చైనా దళాలు ప్రవేశించే అవకాశం ఉంది. లక్షద్వీప్‌లో భారత ప్రధాని నరేంద్రమోడీ పర్యటనపై మాల్దీవుల మంత్రులు ముగ్గురు ఇటీవల విమర్శలు చేయడంతో వివాదంముదిరింది. చైనా పరిశోధన నౌకను మాల్దీవుల తీరంలో నిలపడానికి అనుమతించడం పైనా భారత్ అభ్యంతరం వ్యక్తం చేసింది.

## 'ఎన్నికల్లో విదేశీ జోక్యం'పై దర్యాప్తులో భారత్ పేరు

### మళ్లీ రెచ్చగొట్టిన కెనడా



**ఒట్టావా,జనవరి 25:** భారత్ విషయంలో కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో వ్యవహరిస్తోన్న తీరుతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారుతున్నాయి. నిజ్జర్ హత్య విషయంలో ఇప్పటికే దౌత్యపరమైన విభేదాలు కొనసాగుతున్న వేళ, తాజాగా ట్రూడో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఈ ఉద్రిక్తతలకు మరింత ఆజ్యం పోస్తోంది. ఎన్నికల్లో విదేశీ జోక్యంపై జరుగుతోన్న దర్యాప్తులో భారత్ పేరును కెనడా చేర్చడమే ఇందుకు కారనం. తమ దేశంలో ఎన్నికలను ప్రభావితం చేసేందుకు చైనా యత్నించిందంటూ వెలువడిన కథనాల నేపథ్యంలో వాటిపై విచారణ నిమిత్తం ట్రూడో ప్రభుత్వం గత సెప్టెంబర్‌లో ఒక స్వతంత్ర కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఇప్పుడు భారత్ పేరును ఆ దర్యాప్తులో చేర్చారు. ఈ క్రమంలో 2019–2021 ఎన్నికల్లో న్యూఢిల్లీ జోకనయం ఆరోపణలపై సమాచారం ఇవ్వాలంటూ ఆ కమిషన్ తమ ప్రభుత్వాన్ని అడిగింది. దీనికి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలను పరిశీలిస్తామని, అలాగే ప్రతిపాదనలు చేస్తామని కమిషన్ తెలిపింది. చైనా, భారత్‌తో పాటు రష్యా వంటి దేశాలపైనా కెనడా ఈ ఆరోపణలు చేసింది.

# రిపబ్లిక్ డే వేడుకలకు తెలంగాణ నుండి ఐదుగురు రైతులు

## వారి భార్యలకూ పాల్గొనే అవకాశం కల్పించిన కేంద్రం

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :** ఈ యేడాది ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు తెలంగాణ రైతులకు అరుదైన గౌరవం దక్కింది. రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనేందుకు రాష్ట్రం నుండి ఐదుగురు రైతులకు అహ్వానం లభించింది. వివిధ పంటలు పండించడంలో పేరు పొందిన సంగారెడ్డి జిల్లాకు చెందిన రైతు మహ్మద్ హనీఫ్, ఇదే జిల్లా జహీరాబాద్ మండలం బుర్దిపాడ్ గ్రామానికి చెందిన శ్రీరామ్, కొత్తగూడెం జిల్లా భద్రాచలం డివిజన్‌కు చెందిన గిరిజన రైతు బెనబల్లి గంగరాజు, వనపర్తి జిల్లాకు చెందిన విట్టా సూర్యచంద్రారెడ్డి, ఎం కృష్ణయ్య అనే రైతులకు కేంద్రం ఆధ్వర్యంలో జరిగే వేడుకల్లో పాల్గొనే అవకాశం చోటు చేసుకుంది. ఈ ఐదుగురు రైతులను గణతంత్ర దినోత్సవ సంబరాల్లో పాల్గొనాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం అహ్వానించింది. రైతులతో పాటు వారి భార్యలకు కూడా ట్రైన్ టికెట్ బుక్ చేసి మరీ రిపబ్లిక్ డే సంబురాల్లో పాల్గొనాలని కోరింది. వీరితో పాటు రాష్ట్రంలోని వనపర్తి జిల్లాకు చెందిన హార్టికల్చర్ అధికారి శ్రీకాంత్‌ను కూడా కేంద్రం అహ్వానించింది. కాగా కూరగాయలు పండిస్తున్న హనీఫ్ వ్యవసాయం చేస్తూ ఒక్క సంవత్సరంలో కోటి రూపాయలకు పైగా ఆదాయాన్ని సంపాదించారు. రాష్ట్రం మొత్తం మీద కూరగాయలు పండించడంలో మిగిలిన వారికి ఆదర్శంగా నిలిచారు. అలాగే శ్రీరామ్ తన వ్యవసాయ క్షేత్రంలో 28 రకాల మామిడి పండ్లు పండిస్తున్నారు. ఇందులో బంగినపల్లి, హిమాయత్, పెద్ద రసాలు, చిన్న రసాలు, పచ్చడ రకం, అల్ఫాన్సోతో పాటు, వివిధ రకాల మామిడిని పండిస్తున్నారు. రాష్ట్రంలోని విఐపీల్లో అధికంగా మంది ప్రతీ సంవత్సరం ఇక్కడ నుండే మామిడి పండ్లను తీసుకెళ్తుంటారు. చివరి మామిడి పండ్ల సీజన్లో తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందరాజన్ 100 డబ్బాల మామిడి పండ్లు ఇక్కడ కొనుగోలు చేసి రాజ్‌భవన్‌లో పనిచేసేవారందరికీ బహుమతిగా ఇచ్చారు. అగే గంగరాజు భద్రాచలం డివిజన్‌లో ఆయిల్‌పామ్ సాగులో ముందున్నారు. సేంద్రీయ వ్యవసాయ పద్దతుల ద్వారా ఉద్యాన పంటలను సాగు చేస్తున్నారు. ప్రధానంగా ఫెర్టిగేషన్ వంటి ఆధునిక పోషక నిర్వహణ పద్ధతులను ఉపయోగించి వివిధ పంటలను పండిస్తున్నారు. ఆయిల్‌పామ్‌తో పాటు, డ్రాగన్ ఫ్రూట్, యాపిల్ వేర్, తైవాన్ జామ, కూరగాయలు సాగు చేస్తున్నారు. మిగిలిన రైతులు సూర్యచంద్రారెడ్డి, చంద్రయ్యలు కూడా అత్యాధునిక పద్ధతుల్లో మేలైన పంటలను సాగు చేస్తు తమకంటూ ప్రత్యేకతను నిలుపుకొంటున్నారు.

# తెలంగాణకు 22, ఎపికి 9 పతకాలు

## 1,132 మంది పోలీసులకు మెడల్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 25:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోం శాఖ పోలీస్, ఫైర్ సర్వీస్, హోంగార్డ్, సివిల్ డిఫెన్స్ అధికారులకు వివిధ పోలీస్ పతకాలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా 1132 మందికి గ్యాలంట్రీ/సర్వీసు పతకాలు (అవార్డులు) అందజేయనుంది. ఈ మేరకు గురువారం అవార్డుల జాబితాను విడుదల చేసింది. ఇందులో 275 మందికి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ, 102 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 753 మందికి పోలీస్ విశిష్ట సేవా(మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) పతకాలను ప్రకటించింది. ఇందులో తెలంగాణ నుంచి 20 మందికి, ఏపీ నుంచి 9 మందికి అవార్డులు లభించాయి. గ్యాలంట్రీ పతకాలు దక్కించుకున్న 277 మందిలో అత్యధికంగా జమ్మూ కశ్మీర్ నుంచి 72 మంది పోలీసులు, చత్తీస్‌గఢ్ నుంచి 26, జార్కండ్ నుంచి 23, మహారాష్ట్ర నుంచి 18 మంది ఉన్నారు.

సిఆర్పీఎఫ్ నుంచి 65, సశస్త్ర సీమాబల్ నుంచి 21 మంది ఈ పతకాలు అందుకోనున్నారు. లెఫ్ట్ వింగ్ తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్న 119 మంది, జమ్ముకశ్మీర్‌లో పనిచేస్తున్న 133 మందికి ఈ మెడల్స్ దక్కాయి. ఈ పురస్కారాల్లో తెలంగాణ నుంచి 20, ఆంధ్రప్రదేశ్ నుంచి 9 మందికి పతకాలు దక్కాయి. ఏపీలో 9 మందికి పోలీస్ విశిష్ట సేవా పతకాలు ఇవ్వనున్నారు. తెలంగాణ నుంచి ఆరుగురు మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 12 మంది పోలీసు విశిష్ట సేవాలు పతకాలు అందుకోనున్నారు. ఇద్దరు కరెక్షనల్ సర్వీసెస్ మెడల్స్ అందుకోనున్నారు. తెలంగాణ అదనపు డిజీపీలు సౌమ్యా మిశ్రా, దేవేంద్ర సింగ్ చౌహాన్‌కు రాష్ట్రపతి వశిష్ట సేవా పతకాలు దక్కాయి.

ఈ పతకాలకు సంబంధించిన ఇప్పటికే ఆయా శాఖలకు రాష్ట్రపతి ఆఫీసు నుంచి సర్టిఫికేట్లు వచ్చాయి. వాటిని గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయా విభాగాధిపతులు అందించనున్నారు. తర్వాత డిజిపి ఆఫీసుకు వచ్చే మెడల్స్‌ను ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకోనున్నారు. స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని కేంద్ర హోం శాఖ ఏటా రెండుసార్లు ఈ పోలీస్ పతకాలను ప్రకటిస్తుంది.

# పారిశ్రామికాభివృద్ధి కోసం సమగ్ర మెగా మాస్టర్‌ప్లాన్

## 55 కిలోమీటర్ల మేర మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి

### సిఐఐ సదస్సులో ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు




గురువారం సిఐఐ తెలంగాణ హైదరాబాద్‌లో నిర్వహించిన మౌలిక సదుపాయాలు, రియల్ ఎస్టేట్ సదస్సులో ప్రసంగిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :** తెలంగాణను 2050 నాటికి పారిశ్రామికంగా గణనీయంగా అభివృద్ధి చేయడానికి సమగ్ర మెగా మాస్టర్ ప్లాన్ ఆవిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. అందులో భాగంగా 55 కిలోమీటర్ల మేర మూసి రివర్ ఫ్రంట్ అభివృద్ధి బ్యాతలను హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీకి అప్పగించినట్లు తెలిపారు. ప్రతిపాదిత రివర్ ఫ్రంట్‌లో అమ్యూజ్‌మెంట్ పార్కులు, జలపాతాలు, వాటర్ స్పోర్ట్స్, వీధి విక్రేత స్థలాలు, వ్యాపార కేంద్రాల వంటి వాటితో పాటు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య పద్దతిలో షాపింగ్ మాల్స్ కూడా వస్తాయన్నారు. ప్రముఖ ప్రైవేటు భాగస్వామ్య పద్దతిలో షాపింగ్ మాల్స్ కూడా వస్తాయని వివరించారు. ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో మూసి రివర్ ఫ్రంట్ అభివృద్ధిని చేపడుతున్నామని వివరించారు. దీని వల్ల స్థానికులతో పాటు పర్యాటకులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

గురువారం సిఐఐ తెలంగాణ హైదరాబాద్‌లో నిర్వహించిన మౌలిక సదుపాయాలు, రియల్ ఎస్టేట్ సదస్సులో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొని ప్రసంగించారు. రివర్ ఫ్రంట్‌లో భాగంగా వ్యాపార కేంద్రాలు, షాపింగ్ మాల్స్ ఉండడంతో ఆర్థిక అవకాశాలు పెరుగుతాయని, పెట్టుబడులు వస్తాయని పేర్కొన్నారు. తద్వారా స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని స్థానికులకు వ్యాపారావకాశాలు కూడా పెరుగుతాయని చెప్పారు. సాంస్కృతిక కార్యకలాపాలకు కూడా స్థలాలను కేటాయించడం వల్ల స్థానిక సంస్కృతికి వైభవం వస్తుందని, వీధి విక్రేతలకు స్థలాల కేటాయింపు ద్వారా వారి జీవనోపాధికి కలుగుతుందని వివరించారు. మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టడం వల్ల మెరుగైన నైపుణ్యాలు, వనరులను ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కూడా తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, ఈ ప్రాజెక్టు ద్వారా పర్యావరణానికి మంచి చేస్తుందన్నారు. పారదర్శకంగా ప్రాజెక్టును చేపట్టడానికి అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఏకో ఫ్రెండ్లీ నిర్మాణం ఉంటుందన్నారు. మూసి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు వల్ల టూరిజం, ఎంటర్‌టైన్‌మెంట్, హాస్పిటాలిటీ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని స్పష్టం చేశారు. సంబంధిత రంగాల్లో యువతకు నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వడానికి పలు సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకునే దిశగా వెళ్లున్నామని తెలిపారు. సమ్మిట్‌తో పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, సిఐఐ తెలంగాణ చైర్మన్ శేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సాయి డి ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# సీనియర్ ఐపిఎస్ అధికారి డిఎస్ చౌహాన్‌కు రెండు అవార్డులు

## ఇండియన్ పోలీసు మెడల్‌తోపాటు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** సీనియర్ పోలీసు అధికారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్‌కు ఒకేరోజు రెండు అత్యుత్తమ అవార్డులు లభించాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం కేంద్ర ప్రకటించే ఇండియన్ పోలీసు మెడల్‌కు డిఎస్ చౌహాన్ ఎంపిక అయ్యారు. దీంతో పాటు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టిసెస్ అవార్డు(2024) కూడా ఆయనకు లభించింది.

రాచకొండ పోలీసు కమిషనర్‌గా 2023 శాసనసభ ఎన్నికలు సజావుగా సమర్థవంతంగా నిర్వహించి నందుకుగానూ ఎన్నికల సంఘం ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డును గురువారం జెఎన్‌టియులో జరిగిన ఓటర్స్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ చేతలు మీదుగా బెస్ట్ ఎలక్టోరల్ ప్రాకిస్టెట్ అవార్డును డిఎస్ చౌహాన్ అందుకున్నారు.

ఒకే రోజు రెండు అవార్డులు రావడం పట్ల పౌరసరఫరాల శాఖ ఉద్యోగులు, సిబ్బంది ఆయను అభినందనలు తెలిపారు. సమిష్టి కృషి వల్లే ఇది సాధ్యం అయిందని డిఎస్ చౌహాన్ అన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిదిలో 2023 శాసనసభ ఎన్నికలు సజావుగా సాగడానికి సహకరించిన ప్రతి ఒక్క పోలీసు సిబ్బందికి దన్యవాదాలు తెలిపారు.

# దేవాదాయ శాఖలో ప్రక్షాళన షురూ

## యేళ్లుగా ఒకేచోట పనిచేస్తున్న ఇఒలకు త్వరలో స్థానచలనం

### జాబితా సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి కొండా ఆదేశం

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని దేవాదాయ శాఖ ప్రక్షాళనకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఏళ్ల తరబడి ఒకే ఆలయంలో పని చేస్తున్న ఈవోలకు త్వరలోనే స్థాన చలనం కలుగనుంది. ఈమేరకు అధికారుల జాబితాను సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో గుర్తింపు పొందిన దేవాలయాలు 12 వేలకు పైగా ఉన్నాయి. వీటిలో దాదాపు 1100 మంది ఈవోలు, ఇన్‌చార్జి ఈవోలు దీర్ఘకాలంగా ఒకే చోట విధులు నిర్వర్తిస్తున్నారు. ఉన్నారు. కొన్ని చోట్ల ఆలయ ఇన్స్‌పెక్టర్‌లకు ఈవోలుగా అదనపు బాధ్యతలు అప్పగించారు. మరికొన్ని చోట్ల ఆలయాలకు ఈవో స్థాయిలో పనిచేసే అధికారులు అందుబాటులో లేకపోవడంతో పైరవీలతో ఇతర విభాగాల అధికారులు అనధికార ఈవోలుగా వ్యవహరిస్తున్నారు. వీరిలో సుమారు 100 మంది వరకు ఆరేళ్లకు పైగా ఒకే దేవాలయంలో విధులు నిర్వర్తిస్తున్నారు. దీనికి తోడు ఉద్యోగుల కొరతతో గత ప్రభుత్వం ఒకే ఈవోకు రెండు మూడు దేవాలయాల ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించింది. ఈ సాకుతో చాలా మంది ఈవోలు పాతుకుపోయి విధులకు సైతం సరిగా హాజరు కావడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. స్థానికంగా అధికార పార్టీ నేతలతో పరిచయాలు పెంచుకుని తాము ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారు. గత కొన్నేళ్లుగా దేవాలయాలకు ఉత్సవ కమిటీలు సైతం లేకపోవడంతో వారి ఇష్టారాజ్యంగా మారింది. ఇటీవలే ప్రభుత్వం ఆలయ కమిటీల నియామకానికి శ్రీకారం చుట్టింది. దీంతో వారి అక్రమాలకు చెక్ పెట్టడానికి మార్గం సుగమమైంది. ఈ క్రమంలోనే గత కొన్నేళ్లుగా ఒకే చోట పని చేస్తున్న ఈవోలను బదిలీ చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఐదేళ్లకు పైగా ఒకే చోట పని చేస్తున్న ఈవోల జాబితాను ఈనెలాఖరులోగా అందజేయాలని మంత్రి కొండా సురేఖ ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని దేవాలయ ఉత్సవ కమిటీల నియామక ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఇటీవలే కొమురవెల్లి దేవాలయంలో మల్లన్న కల్యాణోత్సవం సందర్భంగా ఎన్నో ఏళ్ల తరువాత ఉత్సవ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే మిగతా దేవాలయాల ఉత్సవ కమిటీల నియామకాన్ని సైతం ప్రభుత్వం పూర్తి చేయనుంది. అలాగే, దేవాలయాల్లో పనిచేస్తున్న ఇతర విభాగాలకు చెందిన ఉద్యోగుల వివరాలను కూడా అధికారులు సేకరిస్తున్నట్లు సమాచారం.

# నేడు మద్యం దుకాణాలు, బార్లు బంద్

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం తెలంగాణవ్యాప్తంగా మద్యం దుకాణాలు, బార్లు, పబ్‌లు మూసివేయనున్నారు. ఈమేరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణలో అన్ని మద్యం దుకాణాలు, బార్లు మూసివేయాలని నిబంధనలు ఎట్టి పరిస్థితుల్లో ఉల్లంఘించవద్దని పేర్కొంది. నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. మరోవైపు, ప్రభుత్వ నిబంధనల మేరకు శుక్రవారం మద్యం దుకాణాలు మూత పడనుండటంతో మద్యం ప్రియులు ముందు జాగ్రత్త చర్యగా గురువారమే మందు కొనుగోలు చేశారు. దీంతో మద్యం దుకాణాల వద్ద భారీ రద్దీ నెలకొంది.

# మహిళల హక్కులకు రక్షణ కావాలంటే బిజెపి అధికారంలోకి రావాలి

## పార్టీ అధికార ప్రతినిధి రాణిరుద్రమ

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణలో సైతం మహిళల హక్కులకు రక్షణ కావాలంటే బిజెపి అధికారంలోకి రావాలని, రామరాజ్య స్థాపన తెలంగాణలో కూడా అప్పుడే సాధ్యం అవుతుందని బిజెపి అధికార ప్రతినిది రాణిరుద్రమ అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏబివిపి విద్యార్థి నాయకురాలు ఝాన్సీపై పోలీసులు చేసిన దాడిని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. విద్యార్థి హక్కుల కోసం పోరాటం చేస్తున్న మహిళలపైన రాష్ట్ర పోలీసులు వ్యవహరించిన తీరు కాంగ్రెస్ ప్రభుత్వం బాగా లేదు అన్నారు. హక్కుల కోసం పోరాడే వారిపై మరీ ముఖ్యంగా ఇలా వ్యవహరించడం అమానవీయం అన్నారు. ధర్నాచౌక్‌ను మూసేసి ప్రశ్నించే గొంతుకలను నొక్కేసిన దొర పాలనను అంతం చేసి ఒక ప్రత్యామ్నాయాన్ని కోరుకున్న తెలంగాణ ప్రజలు ఆశల మీద నీళ్లు చల్లి రేవంత్‌రెడ్డి మరో కొత్త దొరలాగా తయారరయ్యారన్నారు. రాష్ట్రపతి నుంచి గవర్నర్ వరకు మహిళలను నియమించి 12 మందిని కేంద్ర మంత్రులను చేసి ఎనిమిది మందిని గవర్నర్‌లను నియమించి, పార్టీ కమిటీలో సైతం రిజర్వేషన్ కల్పిస్తున్న బిజెపి దేశంలో మరోసారి అధికారంలోకి వస్తేనే భారత మహిళలకు శ్రీరామరక్ష అన్నారు.

### నిరసనకారులను క్రిమినల్‌గా చూడకూడదు: బంగారు శృతి

ప్రజాస్వామ్యంలో ఆందోళనలు ధర్నాలు నిరసన కార్యక్రమాలు సహజం అని, నిరసన కార్యక్రమాలు చేస్తున్న వారిని క్రిమినల్స్‌గా చూడకూడదని బిజెపి రాష్ట్ర కార్యదర్శి బంగారు శృతి అన్నారు. ఈమేరకు గురువారం ఒకనప్రకటన విడుదల చేశారు. ఏబివిపి రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీని పోలీసులు నిరంకుశంగా వాహనంపై వెళ్తూ పక్కనున్నది నాయకురాలని కూడా చూడకుండా జుట్టిపట్టి లాగి కింద పడేయటం చాలా తీవ్రమైన విషయం అన్నారు. చివరకు చేయిపై కాలుపెట్టి నిలబడటం సహించరాని విషయం అని, దీని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

# అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను కాపాడండి

## సిపిఐ ఎమ్మెల్యే కూనంనేనికి యూనివర్సిటీ విద్యార్థుల విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు నిర్మాణం కోసం అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములు ఇవ్వాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. గురువారం సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసిన విద్యార్థులు హైకోర్టు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటికీ చెందిన 100 ఎకరాల భూమిని కేటాయిస్తూ జీవో ఎంఎస్ నంబర్ 55ను జారీ చేసిందని విద్యార్థులు తెలిపారు. ప్రభుత్వానికి హైకోర్టు నిర్మాణం కోసం భూమి కావాలంటే ఇతర ప్రాంతాల నుంచి తీసుకోవాలని.. యూనివర్సిటీకి కేటాయించిన భూములను హైకోర్టు నిర్మాణం కోసం ఇవ్వకుండా .. ఇప్పటికే ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకునేలాగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసురావాలని విద్యార్థులు కోరారు. వ్యవసాయమే ప్రధాన వృత్తిగా ఉన్న భారతదేశంలో వ్యవసాయ యూనివర్సిటీకి ఇచ్చిన భూములను తిరిగి ప్రభుత్వ అవసరాల కోసమంటూ తీసుకోవడం దారుణమన్నారు. విద్యార్థులు వ్యవసాయ యూనివర్సిటీలో పరిశోధనలు చేయడానికి ఎకరాలకొద్ది భూములు అవసరం ఉంటాయన్నారు. వ్యవసాయ, ఉద్యానవన యూనివర్సిటీ నుంచి హైకోర్టు కేటాయించిన 100 ఎకరాల ఉత్తర్వులను వెంటనే వెనక్కిత తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని యూనివర్సిటీ విద్యార్థులు కూనంనేని కోరారు. అందుకు సీపీఐ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు యూనివర్సిటీ విద్యార్థులు తెలిపారు. తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని చెప్పినట్టు విద్యార్థులు చెప్పారు.

# అక్రమాస్తుల కేసులో హెచ్ఎండిఎ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అరెస్టు

## ఫిబ్రవరి 8 వరకు రిమాండ్..చంచల్‌గూడా జైలుకు తరలించిన పోలీసులు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :** ఆదాయానికి మించి ఉన్న ఆస్తుల కేసులో అరెస్టయిన హెచ్ఎండిఎ మాజీ డైరెక్టర్, తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరి అథారిటి (రెరా) కార్యదర్శి శివ బాలకృష్ణను నాంపల్లి క్రిమినల్ కోర్టులో గురువారం ఎసిబి అధికారులు హాజరుపర్చారు. కేసు పూర్వపరాలను పరిశీలించిన న్యా యాధికారి శివ బాలకృష్ణను ఫిబ్రవరి 8 వరకు 14 రోజులు రిమాండ్‌కు పంపారు. పోలీసులు ఆయనను చంచల్‌గూడా జైలుకు తరలించారు. ఇవాళ తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో పోలీసులు అరెస్టు చేశారు. శివ బాలకృష్ణపై అవినీతి నిరోధక చట్టం, 1988 లోని 13 (1) (బీ ), 13 (2) (బీ ) సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. ఆదాయానికి మించి ఉన్న ఆస్తులకు సంబంధించి బుధవారం అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు రాజేంద్రనగర్ మండలంలోని పుప్పాలగూడ పంచాయతీ పరిధిలోని సెక్రెటేరియట్ కాలనీలో ఉన్న ఆదిత్య ఫోర్ట్ వ్యూ విల్లా నంబర్ 25 లో ఉన్న శివబాలకృష్ణ నివాసంతో పాటు ఆయన బంధువులు, బినామీల ఇళ్లల్లో 16 చోట్ల సోదాలు జరపగా రూ. 100 కోట్లకు పైగా విలువ చేసే స్థిర, చరాస్తులకు చెందిన పత్రాలు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఆయన అక్రమంగా కూడబెట్టుకున్న ఆస్తుల విలువ రూ. 500 కోట్ల వరకు ఉంటుందని ఎసిబి అధికారుల అంచనావేస్తున్నారు . సోదాల్లో బాలకృష్ణ ఇంట్లో రూ. 99.60,850 లక్షల నగదు, 1988 గ్రాముల బంగారం , 6 కిలోల సిల్వర్ ఆభరణాలు, 70 ఎకరాలభూములకు సంబంధించిన పత్రాలు, ఇళ్లు, 60 ఖరీదైన చేతి గడియారాలు. 100 మొబైల్ ఫోన్లు, 4 కార్లు, పెద్ద సంఖ్యలో లాప్‌టాప్స్, రూ. 8.26,48,999 కోట్లు విలువైన ఆస్తుల పత్రాలతో పాటు, స్థిర, చరాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు ఉన్నాయి. వాటితో పాటు క్యాష్ కౌంటింగ్ మిషన్లు కూడా ఉన్నాయి. ఆయనతో పాటు కుటుంబ సభ్యులకు చెందిన బ్యాంకు లాకర్లు తెరిస్తే ఇంకేం బయటపడతాయో అని అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. శివబాలకృష్ణ 2018 - 23 మధ్య కాలంలో హెచ్ఎండిఎ డైరెక్టర్ (ప్లానింగ్) హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌గా పని చేశారు. అదే సమయంలో పురపాలన, పట్టణాభివృద్ధి (ఎంఎయూడి ) లో ఇంచార్జ్ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. డైరెక్టర్ హోదాలో ఆయనే ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చేవారనే ప్రచారం ఉంది. రంగారెడ్డి, కల్వకుర్తి, మేడ్చల్, మెదక్ , సంగారెడ్డి, భువనగిరి తదితర ప్రాంతాల్లో బినామి పేర్లపై అక్రమంగా స్థిరాస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలి

## అప్పడే జనం చెంతకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

### దిశా కమిటీ చైర్మన్ ఎంపి మాలోత్ కవిత, కో చైర్మన్ నామా నాగేశ్వరరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి మాలోత్ కవిత, వేదికపై దిశా కమిటీ కోచైర్మన్, ఎంపి నామా నాగేశ్వరరావు తదితరులు

**కొత్తగూడెం, జనవరి 25, ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధులు, అధికారులు ఒక టీమ్‌గా పనిచేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని మహబూబాబాద్ ఎంపీ, దిశా కమిటీ చైర్మన్ మాలోత్ కవిత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటీ కో చైర్మన్ నామా నాగేశ్వరరావులు అన్నారు. గురువారం ఐడీవోసీ సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రియాంక ఆల అధ్యక్షతన జరిగిన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై దిశ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీలు మాట్లాడుతూ... ఇల్లెందులో రైల్వే స్టేషన్ ఏర్పాటుపై 26.11.2022న నిర్వహించిన దిశ కమిటీ సమావేశంలో చర్చించామని, ప్రగతి తెలియజేయాలని రైల్వే అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేయాలని ఎంపీలు తెలిపారు. కొత్తగూడెం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్లు రద్దు చేయడంపై కమిటీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు రైల్వే అధికారులు సమాధానం ఇవ్వాలని చెప్పగా మార్చి నెలాఖరు వరకు అన్ని రైళ్ల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని రైల్వేశాఖ అధికారులను ఆదేశించారు. భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసూతి వైద్యుల నియామకానికి, ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో సదరం క్యాంపులు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

కరోనా సమయంలో వైద్యులు ప్రాణాలను తెగించి ఒక టీమ్‌గా ప్రజలకు వైద్య సేవలు అందించాలని అభినందించారు. కమిటీ సభ్యుల సలహాలు, సూచనలు పాజిటీవ్‌గా తీసుకొని ముందుకు పోవాలని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంలో మంజూరు చేసిన పనులు, చేపట్టిన పనులు, చేపట్టాల్సిన పనులపై సమగ్ర నివేదికలు అందజేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. తాలిపేరు ప్రాజెక్టుకు మూడు గేట్లు ఏర్పాటు చేయాలని, రానున్న సీజన్ నాటికి పంట కాలువలు పూడికతీత పనులు చేపట్టి సమృద్ధిగా పంటలకు నీరు అందించాలని వారు సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ... అటవీ అనుమతులు జాప్యం వల్ల గిరి వికాసం బోర్లు వేయడంలో ఆలస్యం జరిగిందని, మార్చి మాసాంతతం వరకు పూర్తి చేస్తామని అన్నారు. కొత్తగూడెం, మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారిపై ఆర్చీలు ఏర్పాటు చేయడానికి అనుమతులు జారీ చేయాలని, జాతీయ రహదారులు ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. సదరం క్యాంపులు నిర్వహణ సమాచారం వివిధ ప్రచారం మాధ్యమాల ద్వారా తెలియజేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. ఆళ్లపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో సౌకర్యాలను కల్పనకు ప్రతిపాదనలు అందజేయాలని చెప్పారు.

కార్యక్రమంలో భద్రాచలం, వైరా ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకటరావు, డాక్టర్ రాందాస్‌నాయక్, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# 'సుప్రీం' జస్టిస్‌గా ప్రసన్న బి వరాలె



**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా కర్నాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరాలె పదవీ స్వీకార ప్రమాణం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ గురువారం సుప్రీంకోర్టులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో న్యాయ మూర్తులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జస్టిస్ ప్రసన్న బి వరాలె ప్రమాణం చేయడంతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 34 కి చేరింది. జస్టిస్ ప్రసన్న వరాలె నియామకాన్ని ఈ నెల 19 న (శుక్రవారం) సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలో కొలీజియం సభ్యులు జస్టిస్ సంజీవఖన్నా, జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ అనిరుద్ధ బోస్‌తో కూడిన కొలీజియం జస్టిస్ ప్రసన్న నియామకానికి ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఎస్‌కె కౌల్ పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో జస్టిస్ ప్రసన్నను సిఫార్సు చేశారు. కొలీజియం సిఫార్సు చేసిన వారం రోజుల వ్యవధిలోనే కేంద్ర ప్రభుత్వం నియామకానికి ఆమోదం తెలపడం విశేషం. ప్రమాణం చేసిన తర్వాత జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనంలో కూ ర్చుని జస్టిస్ ప్రసన్న కేసులను విచారించారు. జస్టిస్ ప్రసన్న దేశం లోని హైకోర్టు ప్రధానన్యాయమూర్తుల సీని యారిటీలో 6వ స్థానంలో ఉన్నారు. షెడ్యూల్ కులా లకు చెందిన హైకోర్టున్యాయమూర్తుల్లో కూడా సీనియర్ మోస్ట్ న్యాయమూర్తి...దేశంలో ఉన్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల్లో జస్టిస్ ప్రసన్న ఒక్కరే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు. అంతేగాక నిబద్ధత, ఉన్నతమైన వృత్తిపర విలువలకు ప్రాధాన్యత ఇవ్వడం తదితర కారణాలతో జస్టిస్ ప్రసన్నను ఎంపిక చేసినట్లు జస్టిస్ చంద్రచూడ్ తెలిపారు. మహారాష్ట్రకు చెం దిన జస్టిస్ ప్రసన్న ఎస్సి సామాజిక వర్గానికి చెందిన వారు. 1985 ఆగస్టులో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. 2008 జూలై 18న బొంబై హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితు లయ్యారు. 2022 అక్టోబర్ 15న కర్ణాటక హై కోర్టు సిజెగా నియమి తులయ్యారు. అంతకు ముందు 23 యేళ్లపాటు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. జస్టిస్ ప్రసన్న నియామకంతో సుప్రీం కోర్టులో ఎస్సి న్యాయమూర్తుల జస్టిస్ బిఆర్ గవా య్, జస్టిస్ సిటిరాజశేఖర్‌తో కలిపి 3కి చేరుకుంది.

# ప్రజాస్వామ్యం బతకాలంటే ఓటు హక్కును అంతా వినియోగించుకోవాలి

## గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

## పాడి కౌశిక్‌రెడ్డి ఎన్నికల ప్రచారంపై సీరియస్





సమావేశంలో మాట్లాడుతున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), జనవరి 25, ప్రభాతవార్త :** ఓటు అనేది ప్రతి ఒక్కరి చేతిలో పవర్‌ఫుల్ ఆయుధమని, డెమొక్రసీ బతకాలంటే ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. కూకట్‌పల్లిలోని జెఎన్‌టియూసిజేఎన్ ఆడిటోరియంలో గురువారం జరిగిన 14వ జాతీయ ఓటర్స్ దినోత్సవ కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన మన హక్కు అని దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యం బ్రతకాలంటే అందరూ ఓటు వేయాలని అన్నారు. సాధారణ పౌరుడిని అసాధారణ శక్తిగా మార్చే శక్తి ఒక ఓటుకు మాత్రమే ఉందన్నారు. తమ వ్యక్తిగత విషయాల కోసం గంటల తరబడి క్యూలో నిలబడి ఎలాగైతే తమ అవసరాలను తీర్చుకుంటారో అలాగే తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూలో నిలబడాలని సూచించారు. ఎని ్నకల రోజు ఇచ్చే సెలవు ఓటు కోసమేనని సెలవుల్లో ఊర్లోకి వెళ్ళేందుకు కాదని ప్రతి ఒక్కరు ఇది గమనించాలని అన్నారు. ఓటర్లపై ఎవరు ఒత్తిడి చేయవద్దని పోలింగ్ కేంద్రాల వద్ద మరిన్ని సౌకర్యాలు కల్పించాలని గవర్నర్ సూచించారు. ఈ సందర్భంగా జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని గవర్నర్ సౌందర్యరాజన్ ఓటు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కొత్తగా ఓటు హక్కు పొందిన విద్యార్థికి గవర్నర్ ఓటరు గుర్తింపు కార్డును అందజేశారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారధి, తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ఏ.శాంతకుమారి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**పాడి కౌశిక్‌రెడ్డి ఎన్నికల ప్రచారంపై గవర్నర్ తమిళిసై సీరియస్**

గత అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ అసెంబ్లీ స్థానం నుండి పోటీ చేసిన అభ్యర్థి తనకు ఓటు వేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానని ఓటర్లను ప్రలోభ పెట్టడం జరిగిందన్నారు. ఇది సరైన పద్ధతి కాదని, ఎలక్షన్ కమీషన్ అలాంటి వాళ్ళపై చర్యలు తీసుకోవాలని గవర్నర్ ఎన్నికల సంఘాన్ని కోరారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మంచి అభ్యర్థికి ఓటు వేసి ఎన్నుకుంటే మంచి పాలన అందుతుందన్నారు.

# బట్టలూడదీసి కొడతామంటే బిఆర్‌ఎస్‌కు మా తడాఖా చూపిస్తాం

## మతం పేరుతో విద్వేషాన్ని చిమ్ముతున్న బిజెపి

## సామాజిక న్యాయం కోసం గడపగడపకు రాహుల్

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ నాయకులు బట్టలూడదీసి కొడుతామంటే మా కాంగ్రెస్ కార్యకర్తలు చేతులు ముడుచుకొని కూర్చోరని మా తడాఖా ఏందో చూపుతామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఎల్బీ స్టేడియంలో తెలంగాణ కాంగ్రెస్ బూత్ లీడర్స్ కన్వెన్షన్ సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ బిజెపి మతం పేరుతో అన్ని వ్యవస్థలను విడదీసి విద్వేషాలు చిమ్ముతూ రాజ్యాధికారం చేయాలని ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు. బిజెపి,బిఆర్‌ఎస్ హింసోన్మాదంగా మాట్లాడటం మానుకోవాలని ఆయన హితవు చెప్పారు. బిఆర్‌ఎస్ ఇలాగే రెచ్చిపోయి మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు కన్నెర్రజేస్తే ఒక్క కార్యకర్త కూడా బిఆర్‌ఎస్‌కుమిగులరని భట్టి హెచ్చరించారు. ప్రతిపక్షపార్టీలను గౌరవించడం చేతకానీ తనంగా బిఆర్‌ఎస్ భావించకూడదని ఆయన హితవు చెప్పారు. ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ అమలుచేసిందని మిగితా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని చెప్పారు. దేశంలో మతసామరస్యంను కాపాడాలని భారత్‌జోడో యాత్ర రాహుల్ చేశాడని ఇపుడు సామాజిక న్యాయం కోసం భారత్ న్యాయ యాత్ర చేస్తూ గడగడప వెళ్ళుతున్నాని అన్నారు దశాబ్దకాలం గత పాలకులు మన కార్యకర్తలను ఇబ్బందులు పెట్టినా మూడు రంగుల జెండాను భుజంపై మోసిన కార్యకర్తలకు అభినందనలు అని ఆయన అన్నారు. 17 పార్లమెంట్ నియోజకవర్గాలో మనం అత్యధిక స్థానాలు గెలిచేలా బూత్‌లెవల్ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు.

**ఎస్సీ, బిసిలు గెలిస్తే ఓర్చుకోని బిఆర్‌ఎస్ : మంత్రి పొన్నం**

ఎస్సీ ఎస్టీ బిసిలు గెలిస్తే కెటిఆర్ ఓర్చుకోలేక పోతున్నారు అని పొన్న ప్రభాకర్ అన్నారు. కవితకు బిసిలపై ప్రేమ ఉంటే ఎల్‌పి నాయకుడిగా మీ పార్టీలో బిసిని నియమించుమని అధ్యక్షుడి కోరాలని ఆయన సూచించారు. బట్టలూదీసి కొట్టడానికివస్తే మేం బట్టలువిప్పి చూపిస్తామని హెచ్చరించారు.

**ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులకు కార్పొరేషన్ పదవులు ఇవ్వాలి : విహెచ్**

ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులకు కాంగ్రెస్ పదవులు ఇవ్వాలని పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో చాలా ఇబ్బంది పడ్డాం ఒక్క హామి బిఆర్‌ఎస్ అమలు చేయలేదు. ఆంధ్రప్రదేశ్ సిఎం జగన్ మోహన్‌రెడ్డి కాంగ్రెస్‌ను తిడితే నీ అంతు చూస్తామని హెచ్చరించారు. మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ బూత్‌లెవల్ కార్యకర్తలు రక్తంను చెమటగా మార్చి శ్రమ చేయడం వల్లే కాంగ్రెస్ గెలిచిందని అన్నారు.

# కుట్రలు చేస్తున్న ప్రధాని మోడీ

## రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేస్తున్నారు

## ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే

**హైదరాబాద్, జనవరి 25,ప్రభాతవార్త:** తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు చాలా జాగ్రత్తగా ఉండాలి, మోడీ,షాలు రాష్ట్రప్రభుత్వాలు కూల్చే కుట్రలు చేస్తుంది, ఇడి, ఐటిలను ఉపయోగించి దాడులు చేసే ప్రమాదం ఉందని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హెచ్చరించారు. గురువారం ఎల్బీ స్టేడియంలో తెలంగాణ కాంగ్రెస్ బూత్ లీడర్స్ కన్వెన్షన్ సమావేశంలో ఆయన మాట్లాడుత బిజెపి భయపెట్టే ప్రయత్నం చేస్తోంది కానీ తెలంగాణలో గతకాలపు కాంగ్రెస్ కాదు ఇప్పుడు టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో సంస్థాగతంగా బలమైన కాంగ్రెస్ ఉంది, తెలంగాణలో ఎవరూ బిజెపికి బయపడరని ఆయన అన్నారు. బిజెపి బిఆర్‌ఎస్‌లను కాంగ్రెస్ ఇక్కడ ఓడించింది, అంటే కాంగ్రెస్ ఎంత బలంగా ఉందో ఈ పాటికి ఆ రెండు పార్టీలకుఅర్థమైందని ఆయన చెప్పారు. భారత రాష్ట్ర సమితి అధినేత కెసిఆర్ ఎప్పుడు బిజెపిపై ఆరోపణలు చేయలేదు వారిద్దరు ఒక్కటేనని ఖర్గే అభిప్రాయపడ్డారు. మోడీ పార్లమెంట్‌ను నిర్వీర్యం చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారని దుయ్యబట్టారు. ఆయన హయాంలో రాజ్యాంగ పరంగా ఉండే స్వతంత్రసంస్థల కూడా అస్థితత్వం కోల్పోయేలా చేశారని విమర్శించారు. దేశంలోని యువతను మోడీ మోసం చేస్తున్నారని, అగ్నివీర్ పేరుతో యువతకు నాలుగేళ్ళు పనిచేసాక రిటైర్డు అవుతారు తరువాత ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొనే ప్రమాదం వుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడీకి వ్యవసాయం గురించి ఏమీ తెలియదు అందుకే కనీస మద్దతు ధర కూడా వారికి ఇవ్వడంలేదని ఆయన హయాంలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయని చివరకు హామిలు ఇచ్చి రైతులను కూడా మోసం చేశారని ఖర్గే ఆరోపించారు. దేశంలో మోడీ పాలనలో ధనవంతులు మరింత ధనవంతులైతే పేదలు మరింత ఆర్థికంగా చితికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంను మోడీ అప్పుల్లో ముంచారు 155 కోట్ల రూపాయల అప్పులు చేశారు. మోడి తప్పుడు విధానాలు తప్పుడు ప్రచారాలతో గెలవాలని చూస్తున్నారు బూత్ లెవల్ కార్యకర్తలు కష్టపడి వీటిని ఎదుర్కొనాలని అని సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీ అన్ని హామిలపై ప్రశ్నిస్తామని ఖర్గే తెలిపారు. రాహుల్ జీ మణిపూర్ నుంచి భారత్ న్యాయ యాత్ర ప్రారంభించారు. దిగ్విజయంగా కొనసాగుతోంది. ప్రజలంతా బాగుండాలని యాత్ర సాగిస్తున్నారు. బూత్ లెవల్ కార్యకర్తలు కూడా రాహుల్ వలే కష్టపడి తెలంగాణలో పనిచేశారు అందుకే అధికారలోకి వచ్చాము అని ఆయన అన్నారు. తెలంగాణ ఫలితాలు దేశంలో పునరావృతం కావడానికి మీరు మళ్ళీ ఈ ఎన్నికలలో కార్యోణు ముఖులు కావలని ఆయన పిలుపు నిచ్చారు. నెహ్రూ గారు ఒకటి అన్నారు అది మీరు ఎప్పుడు మీ మనస్సులో ఉంచుకోవాలి 'మనం ప్రజల మధ్య ఉంటే గెలుస్తాం లేకపోతే ఓడిపోతాం' మనం ఎప్పుడు క్షేత్ర స్థాయిలో పనులు చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు అందుకోవాలని ఆయన సూచించారు.

# కోకాపేటలో బిఆర్‌ఎస్ పార్టీకి భూకేటాయింపు

## పిటిషన్ల విచారణకు హైకోర్టు నిర్ణయం

## దాఖలైన రెండు పిటిషన్లను కలిపి విచారణకు నిర్ణయం: రిజిస్ట్రీని ఆదేశించిన సిజె

**ప్రభాతవార్త ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 25 :** కోకాపేటలో బిఆర్‌ఎస్ పార్టీకి విలువైన భూములను తక్కువ ధరకే కేటాయించడాన్ని రద్దు చేయడమే గాక బాధ్యులపై కేసు నమోదు చేయాలని దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్ ్స) రెండింటిని కలిపి విచారించాలని హైకోర్టు నిర్ణయించింది. గతంలో దాఖలైన పిటిషన్‌తో పాటు తాజాగా దాఖలైన పిటిషన్‌ను కూడా కలిపి విచారిస్తామని, వాటికి నంబరింగ్ ఇవ్వాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధేతో కూడిన ద్విసభ్య ధర్మాసనం రిజిస్ట్రీని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. గండిపేట మండలం కోకాపేట పరిధిలో బిఆర్ ఎస్ పార్టీకి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్స్‌లెన్ ్స అండ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్ మెంట్ భవన నిర్మాణానికి సర్వే నంబర్ 239, 240 లలో 11 ఎకరాలను కేటాయిస్తూ గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి నిర్ణయించడాన్ని సవాల్ చేస్తూ న్యాయవాది ఎ.వెంకటరామిరెడ్డి దాఖలు చేసిన పిల్‌ను గురువారం సీజే నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది.

ఈ సందర్భంగా పిటిషనర్ తరపున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. బిఆర్‌ఎస్ పార్టీకి కేటాయించిన భూమి విలువ మార్కెట్ రేట్ ప్రకారం విలువ రూ. 1100 కోట్లు కాగా కేసిఆర్ ప్రభుత్వం కేవలం రూ. 37,43,25,000 లక్షలకు మాత్రమే కేటాయించిందని కోర్టుకు నివేదించారు. అప్పటి కలెక్టర్ ఎకరా రూ. 3.42 కోట్లు చొప్పున మొత్తం 11 ఎకరాలకు రూ. 37.52 కోట్లకు కేటాయించారని విన్నవించారు. ఈ మేరకు గత సంవత్సరం సిసిఎల్ఏ 12425 మెమో జారీ చేసిందని తెలిపారు. అక్రమంగా భూకేటాయింపులు జరిపినందుకు రెవెన్యూ కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, 7వ ప్రతివాదిగా ఉన్న అప్పటి సిఎం కేసిఆర్‌పై కేసు నమోదు చేయాలని అభ్యర్థించారు. గతంలో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్ ్స (సిజిజి ) కార్యదర్శి పద్మనాభరెడ్డి దాఖలు చేసిన పిల్‌ను న్యాయమూర్తి జస్టిస్ అభినందకుమార్ షావిలీ, జస్టిస్ ఎన్ రాజేశ్వరరావుతో కూడిన ధర్మాసనం విచారించి ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. విచారణను ఆగస్టు 16 కి వాయిదా వేసింది. పద్మనాభరెడ్డి తరపున సీనియర్ న్యాయవాది ఎస్ సత్యంరెడ్డి వాదనలు వినిపించారు. బిఆర్ ఎస్ పార్టీ విలువైన స్థలాన్ని ఇప్పటికే పార్టీ కార్యాలయం కోసం బంజారాహిల్స్‌లో తీసుకుందని, మళ్లీ మరోపేరుపై భూమిని తక్కువ ధరకే దక్కించుకున్నదని నివేదించారు.

కేవలం 5 రోజుల్లోనే భూకేటాయింపు ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేసిందని సత్యంరెడ్డి విన్నవించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున అదనపు అడ్వకేట్ జనరల్ వాదించారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు సిసిఎల్ఎకు లేఖ రాశామని, భూపరిపాలనాశాఖ సైతం తెలంగాణ స్టేట్ లాండ్ మేనేజిమెంట్‌కు లేఖ రాసింది.. పరిశీలన అనంతరం ఈ లావాదేవీలకు కొనసాగింపుగా 11 ఎకరాల కేటాయింపు జరిగింది. 2008 లో కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో తిరుమలగిరి మండలం బోయినపల్లిలో ఎకరా రూ. 2 లక్షలు చొప్పున కేటాయించిందని, ఆ విధంగానే కోకాపేటలో భూకేటాయింపులు జరిగాయి.

# మా ప్రభుత్వం తెలంగాణ పునర్నిర్మాణానికి సంసిద్ధం

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 25:** ప్రజాస్వామిక పాలన ద్వారానే రాజ్యాంగం ఆశించిన లక్ష్యాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. స్వేచ్ఛా స్వాతంత్ర్యం,సౌభ్రాతృత్వంతో పాటు అందరికీ న్యాయం అందాలనే మన భారత రాజ్యాంగ స్ఫూర్తి ఇప్పటికీ,ఎప్పటికీ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజున జరుపుకునే ఈ పండుగను ప్రజలందరూ సగర్వంగా జరుపుకోవాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాతలను,దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన మాహనీయులను గుర్తు చేసుకోవాలని అన్నారు. ప్రజల పోరాటంతో పాటు రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. తెలంగాణలో కొలువు దీరిన కొత్త ప్రభుత్వం రాజ్యాంగ ఆశయాలు,లక్ష్యాలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంటుందని అన్నారు. అధికారం చేపట్టిన మొదటి రోజు నుంచే తమ ప్రభుత్వం ప్రజాపాలనకు శ్రీకారం చుట్టిందని, ప్రజలే పాలకులనే జవాబుదారీతనంతో పని చేస్తుందని అన్నారు. నియంత పోకడలను పాతరపెట్టి, రాజ్యాంగబద్ధమైన విలువలు, విధానాలు, పద్ధతులను పునరుద్దరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తెలంగాణ పునర్నిర్మాణానికి సిద్దపడిందని ప్రతిన బూనారు.

# పాస్‌పోర్టు స్కామ్‌లో మరో ఇద్దరి అరెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 25:** తెలంగాణలో సంచలనం సృష్టించిన పాస్‌పోర్టుల కుంభకోణంలో తెలంగాణ సిఐడి దర్యాప్తును వేగవంతం చేసింది. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి అనర్హులకు పాస్ పోర్టులు జారీ చేసిన వ్యవహారంలో సిఐడి మరో ఇద్దరని అరెస్ట్ చేసింది.

అనంతపురానికి చెందిన ఏజెంట్‌తో పాటు మరొకరిని సిఐడి అధికారులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి పాస్‌పోర్టుల సహా పలు నకిలీ డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు ఈ కేసులో 12 మందిని సిఐడి అరెస్ట్ చేయగా.. తాజా అరెస్టులతో ఈ సంఖ్య 14కి చేరింది. మరో వైపు ఇప్పటికే 92 నకిలీ పాస్‌పోర్టులను గుర్తించి సిఐడి.. దేశంలోని అన్ని విమానాశ్రయాలను అప్రమత్తం చేయడంలో నిమగ్నమైంది. వీరిలో పలువురు ఇప్పటికే విదేశాలకు వెళ్లగా... మిగతావారినైనా దేశం దాటకుండా ఉండేందుకు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేస్తోంది.

అరెస్టయిన ఏజెంట్ల నుంచి సేకరించిన సమాచారంతో 35కి పైగా పాస్‌పోర్టులు రద్దు చేయించేందుకు ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయానికి సమాచారం ఇచ్చారు. పాస్‌పోర్టుల జారీలో కీలక పాత్ర పోషించిన స్పెషల్ బ్రాంచ్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు సిఐడి అధికారులు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. పాస్‌పోర్టు జారీ, ప్రక్రియ పూర్తయ్యేందుకు ఏజెంట్లు, అధికారులకు లంచాలు ఇచ్చారని సిఐడి ఆధారాలు సేకరించింది.

# పద్మశ్రీ అవార్డులు దక్కిన దాసరి కొండప్ప, గడ్డం సమ్మయ్యలకు సిఎం రేవంత్ అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 25:** తెలంగాణ రాష్ట్రం నుంచి పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన కళాకారులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకమైన పద్మ అవార్డులను ప్రకటించింది. తెలంగాణ నుంచి ఇద్దరు కళాకారులు పద్మశ్రీ అవార్డులను దక్కించుకున్నారు. పలు రంగాల్లో విశేష సేవలను అందించిన వారికి ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందిస్తుంది. నారాయణపేట జిల్లా దామరగిద్దకు చెందిన దాసరి కొండప్ప,జనగాంకు చెందిన గడ్డం సమ్మయ్య పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. 63 ఏళ్ల వయస్సు ఉన్న కొండప్ప బుర్రవీణ వాయిద్యకారుడు,తెలుగు కన్నడ తత్వాలు పాడుతూ బుర్ర వీణను వాయించటంలో సంగీత నిపుణునిగా స్థానికంగా అందరి గుర్తింపును అందుకున్నారు. గడ్డం సమ్మయ్య యక్షగాన కళాకారుడు,67 ఏళ్ల వయస్సున సమ్మయ్య ఐదు దశాబ్దాలుగా ఇదే రంగంలో తన ప్రావీణ్యాన్ని చాటుకున్నారు. దాదాపు 19వేల ప్రదర్శనలు ఇచ్చారు. చిందు యక్షకళాకారుల సంఘంతో పాటు గడ్డం సమయ్య యువ కళా క్షేత్రం ద్వారా ఈ కళను ఇతరులకు నేర్పించాడు. అద్భుతమైన కళా నైపుణ్యంతో వీరిద్దరూ తెలంగాణ సంస్కృతీ కళలను దేశమంతటికీ చాటి చెప్పారని ముఖ్యమంత్రి ప్రశంసించారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

# సిఎం రేవంత్‌రెడ్డి సాధించింది.. వారానికి రెండు ఢిల్లీ టూర్లు

## దావోస్‌కు వెళ్లి ప్రపంచ వేదికపై పచ్చి అబద్ధాలు చెప్పారు

## రేపటి నుంచి అసెంబ్లీ సెగ్మెంట్లలో బిఆర్‌ఎస్ భేటీలు

## మీడియాతో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చిట్‌చాట్





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 25:** కాంగ్రెస్ పార్టీపై మాజీ మంత్రి,బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మరోసారి ధ్వజమెత్తారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టి 45 రోజులైనా సాధించింది ఏమీ లేదని మండిపడ్డారు. సిఎం రేవంత్ సాధించింది ఏమైనా ఉందంటే అది వారానికి రెండు ఢిల్లీ టూర్లు మాత్రమేనని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలనంతా ఢిల్లీ నుంచే సాగుతుందని కెటిఆర్ విమర్శించారు. దావోస్‌కు వెళ్లి ప్రపంచ వేదికపై పచ్చి అబద్దాలే మాట్లాడారన్నారు.య గురువారం మీడియాతో ఆయన చిట్‌చాట్ చేశారు.' అనేక విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకుంటుంది. కెఆర్‌ఎంబీ విషయంలో ప్రాజెక్టులు కేంద్రం చేతుల్లోకి వెళ్లాయి. మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలు తీవ్రంగా నష్టపోతాయి. రేవంత్‌రెడ్డి,బండి సంజయ్ మాటలు ఒకేలా ఉన్నాయి. బిఆర్‌ఎస్ ప్రభుత్వం కొత్త సచివాలయం కడితే గగ్గోలు పెట్టిన కాంగ్రెస్... ఇప్పుడు కొత్త క్యాంపు ఆఫీసు, కొత్త హైకోర్టు ఎట్లా కడుతున్నారు? సిఎం మారినప్పుడల్లా కొత్త క్యాంపు ఆఫీసులు వస్తాయా?, మేము కట్టిన ప్రగతి భవన్‌ను ఈగోతో డిప్యూటీ సిఎం భట్టికి రేవంత్‌రెడ్డి ఇచ్చారు. క్యాబినెట్‌లో చర్చించకుండానే రేవంత్‌రెడ్డి నిర్ణయాలు తీసుకుంటున్నారు. భేషజాల వల్లే ప్రగతి భవన్‌ను సిఎం రేవంత్‌రెడ్డి వాడటం లేదు. మేము దావోస్ పర్యటనలకు వెళ్తే బోగస్ అన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి... సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనపై సమాధానం చెప్పాలి. సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనకు ఎందుకు వెళ్తారని భట్టి ప్రశ్నించినట్లు ఉంది. రేవంత్‌రెడ్డిపై భట్టి యుద్ధం చేస్తున్నట్లు అనిపిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ట్రైంపాస్ ప్రభుత్వం మారింది. బెల్టు షాపులు ఎత్తివేస్తామని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు.' కాళేశ్వరం ద్వారా చుక్క నీరు రాలేదన్నారు. మంత్రి కొండా సురేఖ లక్షా పదివేల ఎకరాలకు రంగనాయక సాగర్ నీళ్లను విడుదల చేసినందుకు ధన్యవాదాలు' అని పేర్కొన్నారు.

తెలంగాణ రైతులకు సిఎం రేవంత్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వంద రోజుల్లో హామీల అమలును నిలబెట్టుకోవాలి. కోటీ 57లక్షల మంది మహిళలకు మహాలక్ష్మీ ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలి. ఆరు గ్యారంటీల అమలుకు జీవోలు ఇవ్వండి. ఎన్నికల కోడ్ పేరుతో తప్పించుకోవాలని చూస్తున్నారు' అని కెటిఆర్ ఆరోపించారు. ఫిబ్రవరి 1తో సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తోందని... వారి పదవీకాలం పొడిగించాలి లేదా ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. పార్టీ అధినేత కెసిఆర్ కోటుకుంటున్నారని... ప్రస్తుతం స్టిక్ పట్టుకొని నడుస్తున్నట్లు తెలిపారు.

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ శ్రవణ్ కరెక్ట్ కాదా? కానీ ప్రొఫెసర్ కోదండరాం కరెక్టా? అని గవర్నర్ తమిళిసై కెటిఆర్ ప్రశ్నించారు. సన్నాహక సమావేశాల్లోకార్యకర్తలు మంచి ఫీడ్ బ్యాక్ ఇచ్చారని తెలిపారు. త్వరలో30వేల మంది సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశం కానున్నట్లు తెలిపారు. 27 నుంచి రోజుకు 10 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఫిబ్రవరి 10లోగా అసెంబ్లీ సెగ్మెంట్లలో బిఆర్‌ఎస్ పార్టీ భేటీలు పూర్తి చేస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికలపై పూర్తి స్థాయి సమీక్షతో పాటు క్షేత్ర స్థాయిలోని అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు.

# షాపింగ్ ప్రియులకు స్వాగతం.. ఫ్యూజన్ ఫ్లీ సీజన్-3





**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 25:** ఫ్యూజన్ ఫ్లీ మార్కెట్ సీజన్-3 జనవరి 28న ప్రారంభం కానుంది. ఎన్ కన్వెన్షన్‌లో ఉర్రూతలూగించే లైవ్ బ్యాండ్స్‌తో,విస్మయ పరిచే ఫైర్ వర్క్స్‌తో,ఆశ్చర్యంలో ముంచెత్తే డబుల్ హెడెడ్ ప్రదర్శనలతో మరో లోకంలో విహరింపజేయనుంది. నాన్‌స్టాప్ జుంబా,నియాన్ ప్లే రూమ్ వంటి అద్భుతమైన అంశాలతో రుచులను పంచే వంటకాలతో అభిరుచి తగ్గ షాపింగ్ వినోదంతో ముందుకు రానుంది. పిల్లలలో ఉత్సాహాన్ని పెంపొందించే కిడ్స్ జోన్ వినోదాలతో... కుటుంబంలోని ప్రతీ ఒక్కరికీ గ్యారంటీ వినోదాన్ని అందించనుంది. ఫ్లీ ఫ్యూజన్ సీజన్-3. రోజంతా సందడి చేస్తూ సంభ్రమాశ్చర్యాల్లో ముంచెత్తే వినోదం.. కేవలం రూ.350లతో... సరికొత్త అంశం... హ్యాపీ అవర్స్ షాపింగ్... ఉదయం 10 గం. నుంచి మధ్యాహ్నం 3 గం. వరకు సందర్శకులు తమకు నచ్చిన డిజైనర్ అవుట్ ఫిట్స్‌ను అతి తగ్గింపు ధరలతో సొంతం చేసుకునే అవకాశం. ప్రతీ అరగంటకు సరికొత్త వినోద భరిత అంశం. నియాన్‌ప్లే రూమ్,కిడ్స్ ప్లే జోన్, చూసి తీరాల్సిన ప్రదర్శనల్లో ఫైర్ షో, జగ్లింగ్ షో,టాల్ మ్యాన్ షో, డబుల్ హెడ్ షో,జుమ్బా వర్క్‌షాప్స్, విని ఆనందించాల్సినవి కూడా ఉన్నాయి. ఐదు లైవ్ బ్యాండ్స్ ఉన్నాయి. అందులో బ్యాండ్ ఎల్యూజియం, ఆర్‌జె ద బ్యాండ్, బ్యాండ్ అనంత్య,రైవల్ మాబ్ ఉండనుంది. సందర్శకుల నూరూరించే 20పై చిలుకు ఫుడ్ స్టాల్స్, ఉల్లాసాన్ని పెంపొందించే 70 పైచిలుకు షాపింగ్ స్టాల్స్ ఆన్‌లైన్ బుకింగ్ కోసం వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరుతున్నారు.

# ‘నా సామిరంగ’ను అందమైన పాటలా విజయ్ బిన్ని తీశాడు: నాగార్జున

కింగ్ నాగార్జున అక్కినేని తాజా చిత్రం నా సామిరంగ.. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకుడిగా పరిచమయ్యారు.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి భారీస్థాయిలో నిర్మించారు.. పవన్‌కుమార్ సమర్పించారు.. నాగార్జునకు జోడీగా ఆషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రంలో అల్లరి నరేష్, రాజ్‌తరుణ్ నటించారు.. జనవరి 14న విడుదలైన ఈచిత్రం మంచి చిత్రంగా బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది... ఈ నేపథ్యంలో తెలుగు ఫిల్మ్ అండ్ టివి డ్యాన్సర్స్ అండ్ డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ కంగ్రాట్స్ మీట్ నిర్వహించింది. కింగ్ నాగార్జున మాట్లాడుతూ, అందరి చిరునవ్వులు చూస్తుంటే ఆనందంతో మనసు




పొంగిపోతోం దన్నారు. విజయ్‌తో వర్క్ చేయటం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్ అన్నారు. మా అందరినీ చాలా జాగ్రత్తగా చూసుకుంటూ కళ్లు మూసి తెరిచేలోగా చక్కగా సినిమా ను పూర్తిచేశా డన్నారు. సినిమాను ఒక పాటలా చాలా అందంగా తీశారన్నారు.. కొరియోగ్రాఫర్ అన్పించుకున్నా రన్నారు.. ప్రతి షాట్‌ను మంచి ప్లాన్‌తో తీర్చిదిద్దాడని అన్నారు. తనకు ఏం కావాలో తెలుసు అని, సినిమాకు ఎంతకావాలో సరిగ్గా అంతే తీశాడన్నారు. తాను దాదాపు 95 సినిమాల్లో నటించానని, ఇందులో ఇలాంటి చక్కటి క్లారిటీతో ఉన్న కొద్దిమందిలో విజయ్ ఒకరు అని అన్నారు.. అలాగే డ్యాన్సర్స్ అసోసియేషన్‌కుఆల్‌ది బెస్ట్ అని తెలిపారు.. ఈ వేడుకకు రావటం గౌరవంగా భావిస్తు న్నానని అన్నారు. కార్యక్రమంలో విజయ్ బిన్ని మాట్లాడుతూ, నాగార్జున గారు తనను దర్శకుడిగా ఎంచుకోవటం నా అదృష్టమన్నారు.. మా అందరి తరపున నాగార్జున గారికి థాంక్స్ అన్నారు.. ఆయన ఇచ్చిన ప్రేమను మర్చిపోలేనని అన్నారు. నాగార్జునగానే నన్ను దర్శకుడిగా చేశారన్నారు.మేకర్స్‌కు కృతజ్ఞతలు అని అన్నారు. కార్యక్రమంలో హీరో అల్లరి నరేష్, శేఖర్ మాస్టర్ తదితరులుమాట్లాడారు.

# విశాల్ ‘రత్నం’ రిలీజ్‌కు రెడీ ..

మాస్ యాక్షన్ హీరో, పురుచ్చి దళపతి విశాల్ సినిమాకు కోలీవుడ , టాలీవుడ్‌లో మంచి డిమాండ్ ఉంటుందనే సంగతి తెలిసిందే.. విశాల్ అంటే అందరికీ యాక్షన్ చిత్రాలు గుర్తుకొస్తాఇ... అలాంటి యాక్షన్ డైరెక్టర్ హరితో విశాల్ మూవీ అటే యాక్షన్ మూవీ లవర్స్‌కు ఇక పండుగే.. దానికి తగ్గట్టుగానే -రత్నం అనే మూవీ ఫుల్ యాక్షన్ మూవీగా రాబోతోంది... అల్‌రెడీ ఇప్పటి వరకు విడుదలైన కంటెంట్ చూసి మాస్ లవర్స్‌లో ఈ మూవీపై అంచనాలు



పెరిగాయి... జీస్టూడియోస్‌తో పాటు స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంయుక్తంగా రత్నం అనేసినిమాను నిర్మిస్తున్నారు.. రత్నంచిత్రానికి హరి డైరెక్టర్‌గా , కార్తికేయన్ సంతానం నిర్మాతగా వ్యవహరిస్తు న్నారు.. కళ్యాణ్ సుబ్రహ్మణ్యం అలంకార్ పాండియన్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. టీజర్, పాటలు ఇప్పటికే ఆకట్టుకున్నాయి.. తాజాగా షూటింగ్ పూర్తయినట్టు తెలిపారు. ఏప్రిల్ 26న ఈచిత్రాన్ని రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. సమ్మర్‌కు ఈచిత్రం ప్రేక్షకులకు చేరువ కానుంది.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది..

# ‘అలనాటి రామచంద్రుడు’ టీజర్



కృష్ణవంశీ హీరోగా పరిచయం అవుతున్న సరికొత్త ప్రేమకథా చిత్రం అలనాటి రామచంద్రుడు... చిలుకూరి ఆకాష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తు న్నారు.. ఈచిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి, ఎరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. మోక్షన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చిం ది... తాజాగా టీజర్‌ను లాంచ్ చేశారు.. ప్రము ఖ నిర్మాత దిల్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై టీజర్‌ను రిలీజ్ చేశారు. కార్యక్రమంలో దర్శకుడు చిలుకూరి ఆకాష్‌రెడ్డి, హీరో కృష్ణవంశీ, హీరోయిన్ మోక్ష, నిర్మాత శ్రీరామ్ తదిత రులు పాల్గొన్నారు.




# కీలక సన్నివేశాల చిత్రీకరణ...



మాస్‌మహారాజా రవితేజ స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్, టాప్ ప్రొడక్షన్ పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ మ్యూజికల్ కాంబినేషన్‌లో రూపొందు తున్న క్రేజీ ప్రాజెక్టు మిస్టర్ బచ్చన్. రెగ్యులర్ షూటింగ్ కొద్ది రోజుల క్రితమే ప్రారంభమైంది... తాజాగా ఒక ఇంట్రెస్టిం గ్ షెడ్యూల్ కోసం టీం కరైకుడికి వెళ్లింది. ఈషెడ్యూల్‌లో కరైకుడి చుట్టుపక్కల ప్రాంతాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరించ నున్నారు.. రవితేజ పూర్తిగా డిఫరెంట్ లుక్‌లో కన్పించనున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత...పనోరమా స్టూడియోస్, టి.సిరీస్ సంయుక్తంగా ఈచిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నాయి. మిక్కీ జె.మేయర్ సంగీతం అందిస్తున్నారు.

# డ్రీమ్ ఫార్మర్స్ ప్రొడక్షన్ నెం.4 పూజా కార్యక్రమాలు

ప్రియమణి నటించిన భామాకలాపం, ఫ్రాంచైజీ విశ్వక్‌సేన్ అశోక వనంలో అర్జున్ కళ్యాణం సినిమాలో డ్రీమ్ ఫార్మర్స్ బ్రాండ్ పెరిగింది.. అలాంటి ప్రొడక్షన్ కంపెనీ నుంచి మరో కొత్త చిత్రం రాబోతోంది.. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్టును ప్రారంభించారు.. ఈటీవి విన్ సహకారంతో డ్రీమ్ ఫార్మర్స్ బ్యానర్‌పై బాపినీడు , సుధీర్ ఈదర ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈ ప్రాజెక్టులో సీనియర్ నటుడు నరేష్, రాగ్ మయూర్, ప్రియా వడ్లమాని ప్రధాన పాత్రలు పోషించనున్నారు.. లెజెండరీ



కమెడియన్ నటుడు బ్రహ్మానందం కీలకపాత్రలో కన్పించనున్నారు.. గురువారం వైభవంగా పూజా కార్యక్రమాలు జరిపారు.. దర్శకుడు రవికిరణ్ కోలా, రాధాకృష్ణ, భరత్ కమ్మ తదితరులు పాల్గొ న్నారు.. ప్రముఖ నిర్మాత తన్మయ్ కెమెరా స్విచ్చాన్ చేయగా, చిత్ర నిర్మాత రాధ క్లాప్ ఇచ్చారు.. అనురాగ్ పాలుట్ల దర్శకత్వం వహిస్తున్నారు. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# ‘ట్రూ లవర్’ ఫస్ట్‌లుక్ పోస్టర్ రిలీజ్

మణికందన్, శ్రీగౌరిప్రియ, కన్న రవి లీడ్‌రోల్‌సలో నటిస్తున్న చిత్రం ట్రూ లవర్... ఈసినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్‌పి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నజేరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు.. ఓ విభిన్న ప్రేమ కథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు.. ఈసినిమాకు తెలుగులో మాస్ మూవీ మేకర్స్ మారుతి టీం



ప్రొడక్షన్ పై స్టార్ డైరెక్టర్ మారుతి, నిర్మాత కెఎస్ రవికుమార్ ప్రజెంటర్స్‌గా వ్యవహరిస్తున్నారు.. గురువారం ట్రూ లవర్ సినిమా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఈ పోస్టర్‌లో గాయాలతో ఉన్న హీరో, ఆలోచిస్తూ ఎమోషనల్‌గా కన్పిస్తున్నారు.. ప్రేమికుల రోజున ఈ లవర్‌ను మర్చిపోకండి.. అంటూ క్యాప్షన్ పెట్టారు.. ఒక ఇంటెన్స్ లవ్‌స్టోరీగా సినిమాను ప్రేక్షకులకు చూపిస్తామని మేకర్స్ తెలిపారు.. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నామని తెలిపారు.

# చిన్నారులందరూ శివకార్తికేయన్‌కు ఫ్యాన్స్ అవుతారు

నా చిన్నపుడు కోయి మిల్‌గయా సినిమాచూసి హృతిక్ రోషన్ ఫ్యాన్ అయ్యా... అపుడీ అయలాన్ విడుదల తర్వాత తెలుగు రాష్ట్రాల్లో చిన్నపిల్లలు అంరదూ శివకార్తికేయన్‌గారికి అభిమానులు అయిపోతారని యువహీరో కార్తికేయ అన్నారు.. ఈచిత్రానికి సంబంధించి ప్రచారచిత్రాలు బాగున్నా యని, సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుందన్నారు. శివకార్తికేయన్ హీరోగా నటించిన ఫాంటసీ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ అయలాన్... రకుల్‌ప్రీత్‌సింగ్ హీరోయిన్‌గా నటించింది... శుక్రవారం తెలుగులో




గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత మహేశ్వర్‌రెడ్డి విడుదల చేస్తున్నారు.. ఈసందర్భంగా తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. కార్తికేయ, శివకార్తికేయన్ సందడి చేశారు.. దర్శకుడు గోపీచంద్ మలినేని, వశిష్ట ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. వీరిచే బిగ్ టికెట్‌ను విడుదల చేశారు.. కెజెఆర్ స్టూడియోస్ పతాకంపై కోటపాడి జె.రాజేష్ నిర్మిచంగా, ఆస్కార్ గ్రహీత సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు.. ఆర్ రవికుమార్ దర్శకత్వం వహించారు. కార్తికేయ మాట్లాడు తూ, శివకార్తికేయన్‌గారు తన స్నేహితులనుకూడ ఉన్నత స్థాయికి తీసుకొస్తున్నారన్నారు. ఆయన తాజా చిత్రం మహావీరుడు నా మోస్ట్ ఫేవరేట్ అన్నారు.. తమిళంలో ఆయన వరుస విజయాలను అందుకుంటున్నారని అన్నారు.. శివకార్తికేయన్ మాట్లాడుతూ, ఈచిత్రం ప్రేక్షకులకు నచ్చుతుందని అన్నారు.. పిల్లలు, ఫ్యామిలీ అందరూ కలిసి చూడొచ్చు అని అన్నారు.. మేకర్స్‌కు థాంక్స్ అని తెలిపారు.. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు గోపీచంద్‌మలినేని, వశిష్ట, గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత మహేశ్వర్‌రెడ్డి, చిత్ర దర్శకుడు రవికుమార్, రామజోగయ్యశాస్త్రి, కాకేందు మౌళి, విఎఫ్‌ఎక్స్ కాన్సెప్ట్ డిజైనర్ విజువల్ డెవలప్‌మెంట్ విశ్వనాథ్ సుందరం తదితరులు మాట్లాడారు.

# ‘కెప్టెన్ మిల్లర్’ ఎలిమెంట్స్ గొప్పగా ఉంటాయి..

**నేషనల్ అవార్డు విన్నింగ్ యాక్టర్, ధనుష్ కెప్టెన్ మిల్లర్ తమిళంలో ఇప్పటికే 100 కోట్ల వసూళ్లను దాటింది... జనవరి 26న ఈచిత్రం తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తోంది... ఈసందర్భంగా ఈచిత్రంలో హీరోయిన్‌గా నటించిన ప్రియాంక అరుల్ మోహన్ ఈచిత్రం విశేషాలను పంచుకున్నారు.**

**కొంత గ్యాప్ తర్వాత కెప్టెన్ మిల్లర్‌తో తెలుగులో కన్పించటం ఎలా అన్పిస్తోంది?**
నా గత చిత్రాలు వరుణ్ డాక్టర్, డాన్ తెలుగు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి... ఇపుడు కెప్టెన్ మిల్లర్‌తో తెలుగులోకి రావటం చాలా అనందంగా ఉంది.

**ఈచిత్రంలో ధనుష్ లాంటి అద్భుతమైన నటుడితో కలిసి పనిచేయటానికి మీరు ఎలాంటి హోం వర్క్‌చేశారు?**
దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ సినిమా పాత్ర గురించి వివరంగా చెప్పారు.. బాడీ లాంగ్వేజ్, క్యారెక్టరైజేషన్ విషయంలో దర్శకుడి విజన్‌ను ఫాలో అయాయం..



**మీరు ఎక్కువ నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంచుకుంటారు కదా?**
ఏదైనా కథను బట్టి ఉటుంది. కథ, నా పాత్ర నచ్చితేనే ఎంచుకుంటాను. కెప్టెన్ మిల్లర్ కథ, పాత్ర నాకు బాగా నచ్చాయి.

**అంత రగ్గడ్ రోల్ చేయటం ఎలా అన్పించింది?**
దర్శకుడు మునుపటి చిత్రం నాకు బాగా నచ్చింది... అతను స్పష్టమైన విజన్ ఉన్న సెన్సిబుల్ డైరెక్టర్.. ఇంత పెద్ద కాన్వాస్ సినిమాలో భాగం కావటం ఆనందం గా ఉంది.

**కెప్టెన్ మిల్లర్‌లో మీ పాత్ర ఎలా ఉంటుంది?**
సినిమా చాలా ఫ్రెష్‌గా ఉంటుంది... యూనిక్ ఉంటుంది.. 1930 నేపథ్యలో సాగే కథ.. సినిమాలో ప్రతి ఒక్కటి ప్రేక్షకులకు ఫ్రెష్‌గా కన్పిస్తుంది.. విభిన్న కత, పాత్రు కాస్ట్యూమ్స్ యూనిక్ స్టైల్, గ్రాండ్ ప్రొడక్షన్ వాల్యూస్ ఇవన్నీ ప్రేక్షకులను తప్పకుండా అలరిస్తాయి.

**మీరు ఇంకేమైనా తెలుగు సినిమాలు చేస్తున్నారా?**
పవన్‌కళ్యాణ్‌గారి ఓజీ సినిమా చేస్తున్నారు.

**స్టార్ హీరోలతో కలసి పనిచేయటం ద్వారా మీరు ఏమి నేర్చుకున్నారు?**
వారంతా కష్టపడి, అంకితభావంతో పనిచేస్తారు.. చాలా హంబుల్‌గా ఉంటారు.

**నటీమణుల ర్యాంకింగ్‌ల పరంగా ఇండస్ట్రీ నెంబర్ గేమ్‌ను ఎలా చూస్తారు?**
నాకు నంబర్ గేమ్ అర్థం కాదు.. దాని గురించి ఆలోచించను.ఇక్కడ ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేస్తారు. నాపనునా పనిని సమర్థవంతంగా చేయటంపైన మాత్రమే దృష్టిపెడతాను.

# ‘గేమ్ ఆన్’పై పూర్తి నమ్మకంతో ఉన్నా: నిర్మాత రవి కస్తూరి...

కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రవి కస్తూరి నిర్మించిన తొలి చిత్రం గేమ్ ఆన్... గీతానంద్, నేహా సోలంకి జంటగా నటించిన ఈచిత్రానికి దయానంద్ దర్శకత్వం వహించారు.. సీనియర్ నటులు సుధీర్‌బాబు, ఆదిత్య మీనన్, శుభలేఖ సుధాకర్ కీలకపాత్రల్లో నటించారు.. ఫి బ్రవరి 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది... ఈ సందర్భంగా నిర్మాత రవి కస్తూరి మాట్లాడారు.. కాలేజీ రోజుల నుంచే సినిమాలో ఆసక్తి ఉండేదన్నారు.. గీతానంద్ హీరోగా, నేను నిర్మాతగా సినిమా చేయాలనుకున్నామని, ఇపుడు మంచి కథ సెట్ అవ్వటంతో ఈ ప్రాజెక్టును స్టార్ట్‌చేశామన్నారు. ఈ జర్నీలో చాలా ఎక్స్‌పీరియన్స్ వచ్చిందన్నారు.. ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్ అని రియల్ టైం సాగే కథకు కమర్షియల్ ఎలిమెంట్స్ జోడించా మన్నారు.. యాక్షన్ ఎమోషన్‌తో పాటు ఫ్యామిలీ డ్రామా కూడ ఉంటుం దన్నారు. జీవితాన్ని చాలించాలనుకునే ఓ వ్యక్తి దాన్ని ఎలా అధిగమిం చాడనేది గేమ్ థీమ్‌లో చూపించా మన్నారు. సినిమా ప్రారంభం నుంచి కాన్ఫిడెంట్‌గానే ఉన్నామన్నారు. ఇందులోని అద్భుతమైన పాటలు ఆకట్టుకునేలా ఉంటాయన్నారు..



# మహిళా డ్రైవర్లకు శిక్షణ


అమృత

అమ్మాయిలకు వాహనాలు నడపడం రాదు..రోడ్డు మీదకి వస్తే ప్రమాదం ఖాయం.. ఈ కామెంట్లు ఎన్నిసార్లు వినింటాం? వాళ్లకు సరిగా నేర్పేవారే లేరు. ఎలాగోలా నేర్చుకున్నా ఇలాంటి మాటలు.. ఈ తీరునే మార్చాలనుకున్నారు వీళ్లు. ఈ నిర్ణయం ఎంతోమంది మహిళలకి ఉపాధినీ చూపిస్తోంది.

ఓ రోజు రోడ్డు మీద వెళ్తున్న అమృతని ఓ సంఘటన ఆకర్షించింది భర్త.. భార్యకి బండి నేర్పుతున్నాడు. నేర్పేది తక్కువ, రావడం లేదంటూ కోప్పడటం ఎక్కువ. భయంతో మరింత బిగుసుకుపోతోందామె. అది ఈ ముంబయి అమ్మాయిని ఆలోచనలో పడేసింది. అబ్బాయిలతో పోటీపడి ఆడటం.. అన్నయ్య ప్రభావం వల్ల వాహనాలంటే పిచ్చి ఏర్పడింది. తన సాయంతోనే నేర్చుకున్నా. సాహసయాత్రలూ చేస్తుంటా. సినిమాలు, సీరియళ్లకు 'బైకర్ యాక్షన్ ఆర్టిస్ట్'గానూ చేశా. బీఎస్‌సి పూర్తయ్యాక ఏదైనా సొంతంగా చేయాలనుకున్నా. ఈ సంఘటనతో డ్రైవింగ్ స్కూలు ఆలోచన వచ్చింది. బండ్లు, ముఖ్యంగా ఆడవాళ్లకు ప్రత్యేకంగా నేర్పించేవే లేవు. అందుకే ఆసక్తి ఉన్నా కొందరు భద్రత దృష్ట్యా వెనకడుగేయడం చూశా. 21 ఏళ్ల వయసులో 2018లో 'విమన్ ఆన్ వీల్స్' ప్రారంభించా. నేర్పేదీ ఆడవాళ్లే' అనే అమృత ఎన్నో సవాళ్లు ఎదుర్కొంది. 'అమ్మాయి నేర్పడం సురక్షితం కాదనేవారు. తట్టుకొని నిరూపించుకున్నా. ఇంతలో కొవిడ్. నా దగ్గర నేర్చుకున్నవారే చాలా మంది ఇన్‌స్ట్రక్టర్లుగా చేరారు. ఒక్కసారిగా ఉపాధి పోయింది. చేతిలో డబ్బు లేదు. కొన్ని బండ్లు వృథాగా పడి ఉన్నాయి. అప్పుడు కొందరు వృద్ధులు కావాల్సినవి తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడటం చూశా. కొన్ని సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని 2021లో 'వావ్ డెలివరీస్' ప్రారంభించా. మా దగ్గర నేర్చుకుని ఆసక్తి ఉన్నవారికి దీనిలో అవకాశమిస్తున్నా. మూడేళ్లలో పెద్దగా ఫిర్యాదులేం లేకుండా సాగుతున్నాం సరిగా నడపలేరన్న పేరును చెరిపేస్తూ.. సకాలంలో అందిస్తున్నారన్న గుర్తింపు తెచ్చుకోవడం ఆనందంగా ఉంది' అంటోన్న అమృత వేలమందికి నేర్పింది. 'షీ కెన్ రైడ్' పేరుతో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. 2022లో 'ఇన్‌స్పైరింగ్ ఉమన్' సహా పలు పురస్కారాలు అందుకున్న తను మోటివేషనల్ స్పీకర్ కూడా. ఈ సేవలను దేశవ్యాప్తం చేయాలన్నది ఆమె కల అట!

**బైకర్నిగా** బండి మీద దూసుకెళ్లడం తనకు సాధారణ విషయమే! కానీ చాలామంది అమ్మాయిలకు రాదని గ్రహించారు జయభారతి. నేర్చుకోవాలనుండీ వీలు లేనివారికి సాయం చేయాలనుకున్నారీ హైదరాబాదీ. 'బైకు మీద దేశవిదేశీలు ప్రయాణించా. ఓసారి వియత్నాం వెళ్లినప్పుడు ఇద్దరు మహిళాలు బైక్ ట్యాక్సీ డ్రైవర్లను చూశా. మన దగ్గర నలభయ్యేళ్ల మహిళలు ఇలాంటి వృత్తులను చేయడం ఊహిస్తామా? ఇక్కడా అలా ఉంటే బాగుంటుంది అనిపించింది. అందుకే 2019లో 'మోవో' (మూవింగ్ విమెన్) ప్రారంభించా. వాహనాలు మావే. ఉచితంగా నేర్పిస్తాం. అయితే లైసెన్స్ తీసుకోవాలి. ఇన్‌స్ట్రక్టర్లను నియమించుకొని ఏడాదిలోనే 1200 మందికి నేర్పా. ఇంతలో కొవిడ్ రావడంతో శిక్షణ ఆపాల్సొచ్చింది. లాక్‌డౌన్ సడలించాక అమ్మాయిలు వాహనాలు నడపడంపై ప్రచారం కల్పించాలనుకున్నా. దేశంలోని పలు ప్రాంతాలను కలుపుతూ 40 రోజుల్లో 11000 కి.మీ. రైడ్ ప్లాన్ చేశా. ఆ విశేషాలన్నీ సోషల్ మీడియాలో పంచుకుని చాలామందికి చేరువయ్యాం. కొన్ని సంస్థలూ వాహనాలిచ్చాయి. ఈసారి నేర్పడమే కాదు. తమ కాళ్లపై తాము నిలవాలనుకునే మహిళలకు ఉపాధిని చూపించాలని 'మోవో ఫ్లీట్' ప్రారంభించా. బ్లూడార్ట్. ఈటివో మోటార్స్ వంటి సంస్థలతో ఒప్పందాలు చేసుకొన్నాం. పరిశోధన చేసి, అంతా బాగున్నాకే సంస్థను సిఫారసు చేస్తాం. అలా 200 మందికి పైగా ఉపాధి చూపించాం. ప్రస్తుతం కూకట్‌పల్లి


జయభారతి.

మహిళా శిశువికాస కేంద్రం ప్రాంగణంలో శిక్షణిస్తున్నాం. క్యాంపులూ నిర్వహిస్తుంటాం. ఎలక్ట్రిక్ ఆటోలు నడపడమూ నేర్పుతున్నాం. ఇప్పటివరకూ 3 వేల మందికిపైగా మెలకువలు అందించాం. హైదరాబాద్ బిట్స్‌లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, చిరు ఉద్యోగులతోపాటు, ఢిల్లీలోని ఓ యూనివర్సిటీలోనూ నేర్పాం. చార్మినార్‌లో మావద్ద శిక్షణ తీసుకున్న కొందరు మహిళలు ఎలక్ట్రిక్ ఆటోలను నడుపుతున్నారు. ఇన్‌స్ట్రక్టర్లూ అయ్యారు. 2030కల్లా పది లక్షల మంది మహిళలను డ్రైవర్లుగా చూడాలన్నది కోరిక అంటారీమె. ❑



# జెండా రంగుల పుట్టు

**పొరుగు రుచి:** తమ పార్టీ జెండా రంగుకు జతయ్యేలా దుస్తులను ధరించే కార్యకర్తలను చూసుంటారు. కానీ కేరళలో జెండాకు జతయ్యే రంగులున్న 'పొలిటికల్ పుట్టు'ను ఎంతో ఇష్టంగా తింటున్నారు. పుట్టు తెలుసుగానీ కొత్తగా ఈ పొలిటికల్ పుట్టేంటని అనుకుంటున్నారు కదూ.. తిరువనంతపురంలోని హోటల్ యజ మాని జుల్ఫికర్ రంగురంగుల పుట్టును ప్రత్యేకంగా అందిస్తున్నాడు. మిగతా వారికంటే భిన్నంగా పుట్టును అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టాడు. క్యారెట్, బీట్‌రూట్, బీన్స్, రాగి, మొక్కజొన్నల సహజ సిద్ధమైన రంగులనే పుట్టుకు ఉపయో గిస్తాడు. భార్య సహకారంతో ఆరు రకాల పుట్టులనురుచికరంగా వండి వడ్డిస్తున్నాడు. రేటు కూడా ఇరవై నుంచి నలభై రూపాయలే. ❑

మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పనివేళల్లో మార్పులు.. కారణాలు ఏమైనా కావొచ్చు. బరువు పెరగడం పెద్ద సమస్యగా మారిపోయింది. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ దీని బారిన పడుతున్నారు. బరువు తగ్గాలనుకునే చాలామంది ఆడవాళ్లు చేసేపని నోరు కట్టేసుకోవడమే! బదులుగా ఈ త్రియాక కటి ఆసనం వేయండి. సులువుగా తగ్గొచ్చు.

# బరువు తగ్గించే ఆసనాలు



**ఎలా చేయాలి?** ముందుగా నిలబడి రెండు కాళ్లను కాస్త వెడల్పు చేసి ఉంచాలి. నిటారుగా నిలబడినప్పుడు కాళ్ల భుజాలకి సమాంతరంగా కాకుండా, కాస్త దూరంగా ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు ఎడమచేతిని ఎడమవైపను నడుముపై ఉంచి, కుడిచేతిని ముందుకు చాపాలి. నెమ్మదిగా శ్వాస వదులుతూ ఫొటోలో చూపిన విధంగా ఎడమవైపునలకు తిరగేలా చూసుకోవాలి. ఈ ప్రక్రియలో నడుము, శరీరమంతా ఎడమ వైపునకు తిరగాలి. ఎడమ మోకాలిని ముందుకు నెడుతూ.. కుడి కాలిని వెనక ఆధారంగా చేసుకోవాలి. ఈ భంగిమలో వీలైనంతసేపు ఉండాలి. తర్వాత నెమ్మదిగా శ్వాస తీసుకుంటూ యథాస్థితికి రావాలి. అదే పద్ధతిలో కుడివైపునకీ ప్రయత్నించాలి. ఇలా రోజుకి 20 సార్లు చేయాలి. అలవాటయ్యాక సంఖ్య పెంచుకుంటూ వెళ్లొచ్చు.

**ఉపయోగాలు ...** నడుము, పొట్ట, తొడలు, చేతుల దగ్గర పేరుకున్న కొవ్వు కరుగుతుంది. కావాల్సిన దానికంటే అధికంగా బరువు ఉన్నవాళ్లు ఈ ఆసనంతో వేగంగా తగ్గుతారు.

**జాగ్రత్తలు ..** ఆసనంతోపాటు కొన్ని ఆహార నియమాలు పాటించాలి. రోజుకి రెండుసార్లు భోజనం తినాలి. అదీ ఉదయం 10 గంటలలోపు, రాత్రి భోజనం 7గం.లోపు ముగించాలి. మధ్యాహ్నం కూరగాయలతో చేసిన సూప్, పల్చటి మజ్జిగ తీసుకోవాలి. శరీరం డీహైడ్రేషన్‌కి గురి కాకుండా బార్లీ, మంచి నీటిని తీసుకుంటూ ఉండాలి. నియమాలు పాటిస్తూ ఈ ఆసనం వేస్తే తప్పక బరువు తగ్గుతారు అనారోగ్య సమస్యలూ దరిచేరవు. ❑

## చెలి చిట్కా

గాజు సీసాలు మురికిపట్టి ఉంటే అందులో బంగాళదుంపలని ఉడికించిన నీటిని వేసి కడిగితే మెరిసిపోతాయి. ❑

# సురక్షితమైన వాటర్‌బాటిల్

భిన్న రంగులు, ఆకారాల్లో దొరుకుతాయి. మోయడమూ తేలిక అని ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లను వాడుతుంటాం. వేడి చేస్తేనే ప్రమాదం అనుకుంటున్నాం కానీ.. సాధారణంగా వాడినా ప్లాస్టిక్ రేణువులు పొట్టలోకి చేరుతున్నాయంటున్నాయి అధ్యయనాలు. కాబట్టి.. ప్రత్యామ్నాయాలన



**కాపర్..** ఆరోగ్యానికి మంచిదని చాలామంది వీటిని ఎంచుకుంటున్నారు. దీనిలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేగరా గుణాలు రోగనిరోధకతను పెంచడంలో సాయపడతాయి. కాపర్ సీసాలో ఉంచిన నీళ్లు జీర్ణవ్యవస్థ సవ్యంగాసాగేలానూ చూస్తాయి. అయితే దీనిలో ఎసిడిక్ గుణాలున్నవి పోయకూడదు. అనారోగ్యాలు కొని తెచ్చుకున్నట్లు అవుతుంది.

**స్టీల్..** నాన్ రియాక్టివ్ దీంతో హాని కలిగించేవా ఏవీ పొట్టలోకి చేరవు. వేడివి, ఎసిడిక్ పానీయాలు వేటిని పోసినా ఏమీకాదు. ఎక్కువ కాలం మన్నుతాయి కూడా, కాకపోతే శుభ్రత విషయంలోనే కాస్త జాగ్రత్త వహించాలి. ఇంకా.. స్టీల్ కదా అని ఏది పడితే అది తీసుకోవద్దు.. ఫుడ్ గ్రేడ్‌వే ఎంచుకోవాలి.

**గ్లాస్..** నీటిని తాజాగా ఉంచుతాయి. చర్య, ప్రతిచర్యలకు ఆస్కారమే ఉండదు. కొంతవరకూ వేడినీ తట్టుకుంటాయి. శుభ్రత ఎక్కడికైనా తీసుకెళ్లేప్పుడే కాస్త జాగ్రత్తగా ఉండాలి. నిజానికి వాటిని సురక్షితంగా ఉంచేలా బ్యాగులూ, ఇతర అమరికలూ దొరుకుతున్నాయి. వాటిని ప్రయత్నిస్తే సరి. ❑

# ఒత్తైన కురులకు ఉల్లి నూనె !

వాతావరణ మార్పులు, కాలుష్యం, తీసుకునే ఆహారం, తెలియకుండానే చేసే కొన్ని పొరపాట్ల కారణంగా జుట్టు రాలిపోవడం, పొడిబారిపోవడం, నెరిసిపోవడం, చుండ్రు, ఇలా పలు రకాల సమస్యలు తలెత్తుతుంటాయి. ఫలితంగా జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. ఈ క్రమంలో కొంతమంది బయటి ఉత్పత్తుల కంటే సహజ చిట్కాలకే అధిక ప్రాధాన్యమిస్తుంటారు. ఉల్లిపాయ నూనె కూడా ఇదే కోవలోకి వస్తుంది. జుట్టుకు ఎన్నో ప్రయోజనాలను అందించే ఈ నూనెను తయారుచేసుకోవడం కూడా ఎంతో సులువు.

**ఇలా తయారుచేసుకోవచ్చు....**

**కావాల్సినవి :** ఎర్ర ఉల్లిపాయలు-2 , కొబ్బరినూనె-కప్పు, నువ్వుల నూనె-కప్పు, **తయారీ ..** ముందుగా ఉల్లిపాయలపై పొట్టు తొలగించి పెద్ద పెద్ద ముక్కలు చేసుకోవాలి. వీటిని మిక్సీ జార్‌లో వేసి పేస్ట్‌లా మిక్సీ పట్టుకోవాలి. ఈ క్రమంలో కావాలంటే కొద్ది కొబ్బరి నూనెను వేసుకోవచ్చు.

- ఇప్పుడు స్టౌ మీద ప్యాన్ పెట్టి.. అందులో ఈ ఉల్లిపాయ పేస్ట్, మిగతా కొబ్బరి నూనె, నువ్వుల నూనె వేసి బాగా కలుపుకోవాలి.
- పెద్ద మంట పైన పెట్టి ఒక పొంగు వచ్చాక.. సిమ్ చేసి ఓ అరగంట పాటు మరిగించుకోవాలి. తద్వారా ఉల్లిపాయలోని సుగుణాలన్నీ నూనెలోకి చేరతాయి.
- ఆపై ఒక శుభ్రమైన క్లాత్ సహాయంతో ఈ నూనెను వడకట్టుకోవాలి. దీన్ని గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకుంటే ఆరు నెలల పాటు ఉపయోగించుకోవచ్చు.



**కుదుళ్లు దృఢంగా జుట్టు ఒత్తుగా...**

- ఉల్లిపాయ నూనెను కుదుళ్లపై వేసి మునివేళ్లతో గుండ్రంగా తిప్పుతూ మర్దన చేసుకోవాలి. తద్వారా కుదుళ్లలో రక్తప్రసరణ మెరుగవుతుంది. నూనెలోని పోషకాలూ కుదుళ్లలోకి ఇంకుతాయి. ఫలితంగా కుదుళ్లు దృఢమై జుట్టు రాలే సమస్య తగ్గు ముఖం పడుతుంది. ఉల్లిపాయలో అధికంగా ఉండే సల్ఫర్ జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది.
- కుదుళ్లు పొడిబారిపోవడం, అక్కడి చర్మం ప్యాచుల్లాగా రాలిపోవడం, చుండ్రు.. వంటి సమస్యల నుంచి విముక్తి పొందాలంటే ఉల్లిపాయ నూనె ఉపయోగించాల్సిందే. ఈ నూనెలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు ఇలాంటి కుదుళ్ల సమస్యల్ని తగ్గించి జుట్టుఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి.
- చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోవడం ఇప్పుడు చాలామందిలో కామనైపోయింది. అయితే ఉల్లిపాయ నూనె వాడిగే ఈ సమస్య తగ్గుతుందంటున్నారు నిపుణులు. ఈ నూనెలోని విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లే దీనికి కారణమంటున్నారు.
- ఉల్లిపాయ నూనె క్యారియర్ ఆయిల్‌లా ఉపయోగపడుతుంది. అంటే ఏదైనా అత్యవసర నూనె వాడాలనుకున్నప్పుడు దాన్ని ఈ నూనెలో చేర్చుకొని ఉపయోగిస్తే.. రెండు నూనెల్లో ఉన్న సుగుణాలు కుదుళ్లకు, జుట్టుకు సంపూర్ణంగా అందుతాయి.
- ఉల్లిపాయ నూనె జుట్టుకు కండిషనర్‌లా కూడా ఉపయోగపడుతుంది. రోజూ ఈ నూనెతో మర్దన చేసుకుంటే కేశాలు పొడిబారిపోవడం, నిర్జీవమైపోవడం, గడ్డిలా మారిపోవడం.. వంటి సమస్యలకు చెక్ పెట్టచ్చు.
- పేల సమస్య ఉన్న వారికీ ఈ నూనె మేలు చేస్తుందుంటున్నారు సౌందర్య నిపుణులు. అలాగే కుదుళ్లలో వచ్చేచ బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లనూ ఈ నూనెతో తగ్గించుకోవచ్చట.
- ఉదయాన్నే తలస్నానం చేయాలనుకున్న వారు రాత్రి పడుకునే ముందు ఈ నూనెను కుదుళ్లు. జుట్టుకు పట్టించి రాత్రంతా అలాగే ఉంచుకోవాలి. ఉదయాన్నే గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ❑

# ఆవాకుతో ఆరోగ్యం

తాలింపులో వేసే అర చెంచా ఆవాలు కూర, చారుల రుచిని అమాంతం పెంచేస్తాయి. ఆవాల పొడి వేయడం వల్లే ఊరగాయ పచ్చళ్లు గొప్పగా ఘుమాయిస్తాయి. ఇలా మన ప్రాంతాల్లో ఆఆనలు ఎక్కువగానే ఉపయోగిస్తాం. కానీ ఆవాకు తినే అలవాటు పెద్దగా లేదు. నిజపానికి ఇది చాలా మంచిదంటున్నారు ఆహార నిపుణులు, పాలకూర, మెంతికూరల్లా ఆవాకు కూడా శ్రేష్ఠమైందని, వీలైనప్పుడల్లా ఏదో ఒక రూపంలో తినేందుకు ప్రయత్నించమని చెబుతున్నారు. ఆవాకును కంది, పెసర, శనగ పప్పులతో కలిపి వండొచ్చు. దీన్ని ఆలివ్ నూనెలో వేయించి.. కారం, ఉప్పు, వెల్లుల్లి, నిమ్మరసం వేస్తే సైడ్ డిస్ అయిపోతుంది. సలాడ్ రూపంలో అయి పిల్లలూ పెద్దలూ అందరికీ నచ్చేస్తుంది. ఉడికించి, ఉప్పు, నిమ్మరసంకలిపి తాగితే రుచికి రుచి, బలానికి బలం దీంతో చేసే బజ్జీలు పాలకూర పకోడీల్లానే ఘుమాయిస్తాయి. ఆవాకులో ఎ,బి1, బి3, బి6, సి,ఇ,కె విటమిన్లు, ప్రొటీన్లు, కాపర్‌ఇలా శరీరానికి అవసరమైనవెన్నో ఉన్నాయి. రోగనిరోధక శక్తి పెరరుగుతుంది. వ్యాధులను తరిమికొట్టే యాటీఆక్సిడెంట్స్ ఆవాకులో విస్తారంగా ఉన్నాయి. ఇది టైప్-2 దయాబెటిస్, గుండెజబ్బులను నిరోధిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఒత్తిడి, ఆందోళనల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. రక్తం గడ్డకుండా చేస్తుంది. ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతుంది. కంటిచూపును మరుగుపరుస్తుంది. ఆవాకు మతిమరపును కూడా తగ్గిస్తుందని ఇటీవలి పరిశోధనల్లో తేలింది. ఇన్ని లాభాలున్న ఈ ఆకును మనమూ తిందామా! ❑



# అల్యూమినియం ఫాయిల్‌తో ఉపయోగాలు

సిల్వర్ రోల్ లేదా పేపర్‌ని ఆహారాన్ని ప్యాక్ చేయడానికి మాత్రమే వినియోగిస్తున్నారా? దీంతో చాలా ప్రయోజనాలున్నాయి. అవేంటో తెలుసుకుందామా?




- కిచెన్‌లో కత్తెరలు, చాకులు కొంతకాలానికి అవి పదును కోల్పోతాయి. తిరిగి పదునెక్కాలంటేన ఈ సిల్వర్ కాగితాలని పొరలుగా ఉంచి.. వాటిని కత్తిరించడం లేదా కోస్తే సరి.
- వంటగట్టు బాగా జిడ్డుగా ఉందా? అల్యూమినియం ఫాయిల్‌ను ఉండలా చుట్టి జిడ్డుగా ఉన్న చోట రుద్దితే సరి.
- వైఫై యాంటీనా నుంచి సిగ్నల్ అందక ఇబ్బంది పడుతున్నారా? అయితే అల్యూమినియం పేపరును యాంటీనా దగ్గర ఉంచితే వైర్‌లెస్ సిగ్నల్స్ మెరుగుపడతాయి. పనికి అంతరాయం ఏర్పడదు.
- వంటగదిలో వంట యుపుటప్పుడె నూనె మరకలు పడి జిడ్డు పట్టేస్తుంటాయి. స్టౌ వెనక భాగంలో, పై సీలింగుకు కూడా దీనిని అంటించాలి. ఇది జిడ్డును గ్రహించడంలో సాయపడుతుంది. కొన్ని రోజుల తర్వాత మార్చుకుంటే సరి గోడలు పాడవకుండా ఉంటాయి.



- గార్డెన్‌లో ఎలుకల బెడద ఎక్కువగా ఉంటే అల్యూమినియం కవరును ముక్కలుగా కత్తిరించి, కుండీలోని మట్టిలో చుట్టూ పెట్టాలి. ఇలా చేస్తే ఎలుకలు, కీటకాలు మొక్కల దరికి చేరవు.
- వెండి వస్తువులను శుభ్రం చేయడానికి ఒక గిన్నెలో నీటిని వేసి అందులోనే చెంచా ఉప్పువేసి అల్యూమినియం కవర్‌ను కప్పి నీటిని మరగనివ్వాలి. తర్వాత ఆ నీటిలో వెండి పాత్రలను ఐదునిమిషాలు నాననిచ్చి మెత్తని స్క్రబ్బర్‌తో తుడిస్తే సరి. మెరుస్తాయి. ❑

# అరిషడ్వర్గాలు..



కామ, క్రోధ, లోభ, మద్య, మోహ, మాత్సర్యం ఈ ఆరు మనిషికి అసలైన శత్రువులు. ఈ అరిషడ్వర్గాలు మనిషిని ఎదగనీయకుండా అడ్డుపడుతూ ఉంటాయి. ఒక్కసారి ప్రశాంతంగా ఆలోచిస్తే మన ఇతరులతో పెంచుకుంటున్న వైరానికి, వ్యతిరేకతలకు కారణం మనమే అనిపిస్తుంది. మనలో ఏదో లోపం లేనిదే ఎవరితోనూ మనకు వైరుధ్యం ఏర్పడదు. కామ, క్రోధ, లోభ, మోహాల్ని వదలినవారే ఆత్మను తలుసుకోగలరు. ఆత్మజ్ఞానం లేనివారు నరకబాధలను అనుభవిస్తారు. అందుకే అరిషడ్వర్గాలను అదుపులో పెట్టుకోవాలి. కామం వల్ల రావణుడు నేల కూలాడు. క్రోధం వలన దుర్వాసుడు చెడిపోయాడు. లోభం వల్ల హిరణ్యాక్షుడు మరణించాడు. మొహం వలన భస్మాసురుడు బ్మమయ్యాడు. మదం వల్ల హిరణ్యకశిపుడు మట్టి కరిచాడు. మాతర్యం వల్ల దుర్యోదనుడు మరణిచాడు. అందుచేత ఈ ఆరింటినీ అదుపులో ఉంచుకోవాలి. మనిషి మనస్సుకు ఈ ఆరుగురే ప్రధాన శత్రువులుగా ఆవహించి ఆడిస్తున్నాయి. మిత్రులను కూడా శత్రువులుగా ఆవహించి ఆడిస్తున్నాయి. మిత్రులను కూడా శత్రువులను చేసి చూపెడుతున్నాయి. మానవత్వం ఉన్న మనిషిలో రాక్షసత్వం నింపుతున్నాయి.

- కాయల నాగేంద్ర,

ఆధ్యాత్మికం



# తొలిరోజు ఆటలో జైస్వాల్ దూకుడు!

## ఇంగ్లండ్ బౌలర్లకు చుక్కలు చూపించినయువబ్యాటర్

## ఆటముగిసే సరికి భారత్ 126 పరుగుల వెనుకబాటు

**ఉప్పల్(హైదరాబాద్):** ఇంగ్లాండ్‌కు భారత బ్యాటర్ యశస్విజైస్వాల్ బజ్‌బాల్ ఆటేంటో చూపించాడు. ఉప్పల్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో మొదటిరోజు ఇంగ్లండ్‌పై భారత్ ఆధిపత్యం ప్రదర్శించింది. పర్యాటక జట్టును తొలి ఇన్నింగ్స్‌లో 246 పరుగులకు ఆలౌట్‌చేసిన టీమిండియా ఆటముగిసే సమయానికి తన మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 23 ఓవర్లలో 119 పరుగులుచేసింది. క్రీజులో యశస్విజైస్వాల్ 76 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 70 బంతుల్లోనే తొమ్మిది ఫోర్లు, మూడు సిక్స్‌లుసాధించాడు. శుభ్‌మన్‌గిల్ 14 పరుగులతో క్రీజులో కొనసాగారు. ఓపెనక్ భారత కెప్టెన్ రోహిత్‌శర్మ 24 పర్వాలేదనిపించాడు. తొలి బంతినుంచేయశస్వి దూకుడుగా బ్యాటింగ్‌చేసాడు.చాతడిని కట్టడిచేయడం ఇంగ్లండ్ బౌలర్ల వల్లకాలేదు. రోహిత్‌ను జాక్‌లీచ్ ఔట్‌చేసాడు. భారత్ ఇంకా 127 పరుగులు మాత్రమే వెనకబడి ఉంది. ఇప్పటికే ఇంగ్లండ్ మూడు డిఆర్ఎస్‌లను వినియోగించుకోవడంగమనార్హం. అవన్నీ వృధా కావడంతో ఆజట్టు ఆటగాళ్లు నిరాశకు గురయ్యారు. యువబ్యాటర్ ఆపై ఇంగ్లండ్‌వంటిక రినమైన ప్రత్యర్థి అయినా సరే తన టి20 ఫారునమలాతో పర్యాటక జట్టు బజ్‌బాల్‌క్రికెట్‌కు సవాల్ విసిరాడు. తొలి రెండు ఓవర్లలో ఒక్క బంతినికూడా భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ ఎదుర్కోనీయకుండా యశస్వినే ఆడేశాడు. రెండో ఓవర్‌లోనే రెండు సిక్స్‌లు కొట్టి తన ఉద్దేశ్యం ఏమిటో చెప్పేసాడు. అదేదూకుడు ఆటముగిసేవరకూ కొనసాగింది. జట్టుస్కోరు 80కి చేరుకుంటే అందులో యశస్వివే 53 పరుగులు కావడం విశేషం. రోహిత్ ఔట్ అయిన తర్వాత కఠినమైన బంతులను వదిలేసూనత అడపాదడపా బౌండరీలతో ఇన్నింగ్స్‌ను నడిపించాడు. రెండోరోజు తొలిసెషన్‌లో కాసేపు క్రీజ్‌లో ఉంటే సెంచరీ కొంట్టడం ఆతడికి పెద్ద కష్టమేం కాదు. ఇక హైదరాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుందని పేరు. రెండోరోఎజు లేదా మూడోరెఓజునుంచి స్పిన్‌కు అనుకూలంగా మారుతుందని అంతా భావించారు. కానీ తొలిసెషన్‌నుంచేస్పిన్నర్ల ప్రభావంచూపించారు. అశ్విన్ 68 పరుగులిచ్చి మూడు, జడేజా 88 పరుగులతో మూడు వికెట్లు, అక్షర్‌పటేల్ 33 పరుగులిచ్చి రెండు వికెట్లు మొత్తంఎనిమిది వికెట్లు పడేసారు. ఇంగ్లండ్‌ఓపెనర్లు డకెట్ 35, జాక్‌నరకాలే 20, తొలివికెట్‌కు 55పరుగులుజోడించారు. దీనితో రంగంలోకి స్పిన్నర్లను దించిన రోహిత్‌మంచి ఫలితంసాధించాడు. అశ్విన్, జడేజా స్వల్ప వ్యవధుల్లో వికెట్లు తీసి భారత్‌కు బ్రేక్ అందించారు. బెయిర్‌స్టో 37, రూట్ 29 కుదురుకుని పరుగులుచేయడంతో ఒకదశలో ఇంగ్లండ్ 120/3 స్కోరుతో ఉంది. మళ్లీ స్పిన్నర్లు విజృంబించి వికెట్లుతీసారు. ఒక పక్క క్రీజులో పాతుకుపోయిన ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ 70 పరుగులచేసి అర్ధశతకం అధిగమించాడు. దూకుడుగా ఆడి పరుగులు రాబట్టాడు. చివరికి బుమ్రా 28 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసి అద్భుతమైన బంతితో స్టోక్స్‌ను బౌల్డ్‌చేసి ఇన్నింగ్స్‌ముగించాడు.

# ప్రపంచ క్రికెట్‌లో ఒకే ఒక్కడు కోహ్లీ





**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ టీమ్ మాజీ సారథి, రన్నింగ్ మిషన్ విరాట్ కోహ్లీ మరో ఘనత సాధించాడు. ఇప్పటికే లెక్కలేనన్ని రికార్డులను తన పేరిట కైవసం చేసుకున్నాడు. సుమారు దశాబ్దంన్నర కాలంగా భారత క్రికెట్ బ్యాటింగ్‌కు వెన్నుముకగా ఉండి రికార్డుల సునామీ సృష్టిస్తున్న కింగ్ కోహ్లీ ప్రపంచ క్రికెట్‌లో ఒకే ఒక్కడుగా అరుదైన గౌవరాన్ని సంపాదించాడు. గత ఏడాదికి గాను కోహ్లీ ఐసీసీ మెన్స్ ఓడీఐ (వన్డే) క్రికెటర్ ఆఫ్ ది ఈయర్ అవార్డును సొంతం చేసుకున్నాడు. ఈ మేరకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) గురువారం ట్విట్టర్ ద్వారా దీనికి సంబంధించి ఒక ప్రకటన చేసింది. కోహ్లీకి ఈ అవార్డు రావడం ఇది నాలుగోసారి. తద్వారా కోహ్లీ ప్రపంచ క్రికెట్‌లో నాలుగు సార్లు ఈ అవార్డును సొంత చేసుకున్న తొలి క్రికెటర్‌గా నిలిచాడు.

గతంలో కోహ్లీ 2012, 2017, 2018 సంవత్సరాల్లో కూడా ఈ అవార్డును సంపాదించాడు. భారత్ క్రికెటర్లు శుభమన్ గిల్, మహ్మద్ షమీల నుండి గట్టి పోటీ ఎదుర్కొన్నా చివరికి అంతర్జాతీయ క్రికెట్ మండలి కోహ్లీకే ఈ అవార్డుకు ఎంపిక చేసింది. కాగా 2023లో కోహ్లీ వన్డేలో తన విశ్వరూపాన్ని చూపాడు. 27 మ్యాచ్‌లు ఆడిన విరాట్ 24 ఇన్నింగ్స్‌లలో 1,377 పరుగులు చేశాడు. బౌలర్‌గా ఒక వికెట్ తీయడంతో పాటు, ఫీల్డర్‌గా 12 క్యాచ్‌లు అందుకున్నాడు. అక్టోబరు, నవంబరు నెలలో భారత్ వేదికగా ముగిసిన వడ్డే వరల్డ్ కప్‌లో అయితే కోహ్లీ ఆట నెక్స్ట్ లెవల్‌కు చేరింది. ఈ టోర్నీలో 11 ఇన్నింగ్స్‌లలో కోహ్లీ ఏకంగా 765 పరుగులు చేశాడు. ప్రపంచ కప్‌లో కోహ్లీ మూడు సెంచరీలు సాధించాడు. ఈ క్రమంలో అతడి బ్యాటింగ్ సగటు ఏకంగా 95.62గా ఉంది. ఈ టోర్నీలో కోహ్లీ వన్డేలలో సచిన్ ఖాతాలో ఉన్న 49 సెంచరీల రికార్డును అధిగమించి 50 సెంచరీలు పూర్తి చేశాడు.

**కిమిన్స్‌కు క్రికెటర్ ఆఫ్ ది ఈయర్ అవార్డు**

కాగా కోహ్లీతో పాటు, మిగిలిన అవారులనూ అంతర్జాతీయ క్రికెట్ మండలి ప్రకటించింది. గత ఏడాది ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు రెండు ఐసీసీ ట్రోఫీలు, యాషెస్ ట్రోఫీని అందించడంలో కీలక భూమిక పోషించిన ఆస్ట్రేలియా క్రికెట్ టీమ్ సారథి పాట్ కమిన్స్‌కు ఐసీసీ మెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఈయర్ అవార్డు దక్కింది. ఈ రేసులో కోహ్లీ కూడా నిలిచినా కమిన్స్‌కే వరించింది. ఆసిస్‌కే చెందిన టెస్ట్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాకు ఐసీసీ మెన్స్ టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఈయర్ అవార్డు వరించింది. 2023లో ఖవాజా 13 మ్యాచ్‌లలో 1,210 పరుగులు సాధించాడు. రవిచంద్రన్ అశ్విన్, జో రూట్, ట్రావిస్ హెడ్ వంటి క్రికెటర్ల నుండి పోటీని తట్టుకుని ఖవాజా ఈ వార్డును సొంతం చేసుకోవడ విశేషం.

## డోప్ పరీక్షల్లో క్రికెటర్లపై నిషేధం విధించిన జింబాబ్వే

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** డోప్ పరీక్షలో దొరికిన ఇద్దరు ఆటగాళ్లపై జింబాబ్వే క్రికెట్ బోర్డు నిషేధం విధించింది. డోప్ పరీక్షలో పట్టుపడిన ఆల్ రౌండర్‌లు వెస్లీ మధేవెరె, బ్రాండన్ మవుతాపై నాలుగు నెలల పాటు నిషేధం విధస్తూ జింబాబ్వే క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. అంతేకాకుండా వీళ్ల మూడు నెలల జీతంలో సగం కోత వేయనున్నట్లు తెలిపింది. ఈ నెల నుండి నిషేధం అమల్లోకి వస్తుందని క్రికెట్ బోర్డు వెల్లడించింది. డోప్ పరీక్షలో దొరికపోయిన మరో ఆటగాడు కెవిన్ కసుంజాను ఇప్పటికే అన్న క్రికెట్ కార్యకలాపాల నుండి తప్పించింది. అతడు త్వరలోనే క్రమ శిక్షణ కమిటీ ముందు హాజరుకానున్నాడు. ఆ తర్వాతే అతడిపై నిషేధం విధించే అవకాశం ఉంది. ప్రస్తుతం వెస్లీ, మవుతా లు రిహాబిలిటేషన్‌లో ఉన్నారు. అక్కడ ఈ ఇద్దరినీ జింబాబ్వే క్రికెట్ వైద్య సిబ్బంది పర్యవేక్షించనున్నారు. అక్కడ ఈ ఇద్దరు క్రికెటర్లు కఠినమైన శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే వీళ్లు ఆ నిషేధిత డ్రగ్ వాడడం మానేశారు. అందుకని వాళ్లపై కొన్ని నెలల మాత్రమే నిషేధ విధించామని ఈ సందర్భంగా జింబాబ్వే క్రికెట్ బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. వెస్లీ జింబాబ్వే తరపున అన్ని ఫార్మట్లలో కలిపి 98 మ్యాచ్‌లు ఆడాడు. ఈ ఆల్ రౌండర్ స్వదేశంలో డిసెంబరు నెల 10వ తేదీన ఐర్లాండ్‌తో చివరి టీ 20 ఆడాడు. ఇక యంగ్‌స్టర్ మవుతా మాత్రం 26 వన్డే మ్యాచ్‌ల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాడంతే.



## నేనెక్కడా రిటైర్మెంట్ ప్రకటించ లేదు

### బాక్సర్ మేరీకోమ్ క్లారిటీ

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తాను ఆటకు ఎక్కడా రిటైర్మెంట్ ప్రకటించ లేదని స్టార్ బాక్సర్ మేరీకోమ్ స్పష్టం చేసింది. తాను రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు వస్తున్న వార్తలపై స్పందిస్తూ వాటిలో నిజం లేదని వెల్లడించింది. ఆటకు వీడ్కోలు పలికినట్లు తాను ఎక్కడా చెప్పలేదని పేర్కొంది. "నేను రిటైర్మెంట్ ప్రకటించినట్లు కొన్ని కథనాలు వస్తున్నాయి. అవన్నీ అబద్ధం. నేను అటువంటి ప్రకటన ఏదీ చేయలేదు. ఆటకు గుడ్ బై చెప్పాలనుకున్నప్పుడు నేనే మీడియా ముందుకు వచ్చి చెబుతా. రీసెంట్‌గా ఓ స్కూల్ ఈ వెంట్‌లో పాల్గొన్నప్పుడు పిల్లలను ప్రోత్సహిస్తూ నాకు స్పోర్ట్స్‌లో ఇంకా అనేక ఘనతలు సాధించాలని ఉంది. కానీ ఏజ్ లిమిట్ వల్ల నేను ఒలింపిక్స్‌లో పాల్గొనే చాన్స్ లేదు. అయినప్పటికీ నేను నా ఫిట్‌నెస్‌పైనే దృష్టి సారిస్తున్నా అని చెప్పారు. దాన్ని ఈ విధంగా అర్థం చేసుకున్నారు. రిటైర్మెంట్ ప్రకటించాల్సి వచ్చినప్పుడు అందరికీ చెబుతా" అని మేరికోమ్ చెప్పింది. కాగా 41 ఏళ్ల మేరీ కోమ్ రెండు దశాబ్దాలకు పైగా కెరీర్‌లో కొనసాగుతోంది. 2001లో అరంగేట్రం చేసిన ఈ మణిపూర్ బాక్సర్ తన కెరీర్‌లో పలు అత్యుత్తమ పురస్కారాలు అందుకుంది. 2003లో అర్జునా అవార్డు అందుకున్న మేరీకోమ్ 2009లో భారత ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఖేల్‌రత్న అవార్డుతో సత్కరించింది. దీంతోపాటు 2006లో పద్మ శ్రీ అవార్డు, 2013లో పద్మ భూషణ్, 2020లో పద్మ విభూషన్ అవార్డులు దక్కాయి. మరోపక్క బాక్సింగ్‌లో ఎవరికీ సాధ్యం కాని రీతిలో మేరికోమ్ విజయాలు సాధించింది. కెరీర్‌లో ఏకంగా ఐదుసార్లు ఆసియా చాంపియన్, ఆరుసార్లు 2005, 2006, 2008, 2010, 2018 సంవత్సరాల్లో ప్రపంచ చాంపియన్‌గా నిలిచింది. 2014 ఆసియా క్రీడల్లో భారత్‌కు తొలిసారి పసిడి పతకానిన సాధించి పెట్టింది. 2010 తర్వాత కెరీర్‌లో చినన బ్రేక్ తీసుకున్న మేరీ 2012 లండన్ ఒలింపిక్స్‌లో కాంస్యం నెగ్గి సత్తా చాటింది. 2022 కమాన్‌వెల్త్ పోటీల సెలక్షన్ ట్రయల్స్‌లో మేరీకోమ్ గాయపడింది. ప్రాక్టీస్‌లో ఆమె మోకాలికి గాయమైంది. ఇక అప్పటి నుండి మేరీ బరిలోకి దిగ లేదు.

# వాణిజ్యం

## స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు

**ముంబై, జనవరి 25:** గడచిన నాలుగు రోజులుగా పసిడి ధరలు దేశంలో క్షీణతను నమోదు చేస్తున్నాయి. దీంతో పసిడి ప్రియులు పెళ్లిళ్ల వంటి శుభకారానయలకు అవసరమైన ఆభరణాలను షాపింగ్ చేసేందుకు ఎగబడుతున్నారు. గురువారం 22క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.50 మేర తగ్గింది. ఈ క్రమంలో చెన్నైలో రూ.58,300, ముంబైలో రూ57,700, ఢిల్లీలో రూ.57,850, కోల్‌కతాలో రూ.57,700, కేరళలో రూ.57,700, వడోదరలో రూ.,57,700, జైపూర్‌లో రూ.57,850, కోయం బత్తూరులో రూ.58,300, మంగళూరులో రూ.57,700, నాసిక్‌లో రూ.57,730, బళ్లారిలో రూ.57,700,గురుగావ్‌లో రూ.57,850, నోయిడాలో రూ.57,850, అయోధ్యలో రూ.57,850గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.50 మేర తగ్గుదలను నమోదు చేసింది.



చెన్నైలో రూ.63,600, ముంబైలో రూ.62,950, ఢిల్లీలో రూ.63,100, కోల్‌కతాలో రూ.62,950, కేరళలో రూ.62,950, వడోదరలో రూ.63వేలు, జైపూర్‌లో రూ.63,100, కోయం బత్తూరులో రూ.63,600, మంగళూరులో రూ.62,950, నాసిక్‌లో రూ.62,980, బళ్లారిలో రూ.62,950, గురుగావ్‌లో రూ.63,100, నోయిడాలో రూ.63,100, అయోధ్యలో రూ.63,100గా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌ల లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,700గా ఉండగా, 24 క్యారెట్ల పసిడి ధర రూ.62,950గా ఉంది. ఇదే క్రమంలో వెండి కేజీ ధర రూ.77,500గా కొనసాగుతోంది.

## సెన్సెక్స్, నిఫ్టీలకు మరోసారి నష్టాలు

**ముంబై, జనవరి 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు సెన్సెక్స్,నిఫ్టీల్లో అమ్మకాల ఒత్తిడి పెరిగి మరో సారి నష్టాలు చవిచూసా యి. ఐటి స్టాక్స్‌లో అమ్మకాలు, అంతర్జాతీ య మార్కె ట్ల ప్రతి కూల సంకేతాలు సూచీల నష్టాలకు కారణ మయ్యాయి. టెక్ మహీంద్రా నిరాశా జనక ఫలితాలు ఇతర ఐటిషేర్ల పైనా ప్రభావంచూపించింది. ఒకదశలో భారీ నష్టాల్లోకి వెళ్లిన సూచీలు చివరిలో కొనుగోళ్ల మద్దతుతో గట్టెక్కాయి. ఉదయం 71,022.10 పాయింట్ల వద్ద ప్రారంభం అయిన సూచీలు సెన్సెక్స్‌పరంగా రోజంతా నష్టాల్లోనే కొనసాగాయి. ఇంట్రాడేలో 70,319.04 వద్ద కనిష్టం సూచించిన సూచి



చివరిలో కొనుగోళ్ల మద్దతుతో కొంత మెరుగు పడింది. చివరికి 3590.64 పాయింట్ల నష్టంతో 70,700.67 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 101.35 పాయింట్ల నష్టంతో 21,352.60 వద్ద ముగిసింది. ఇక డాలరుతో రూపాయి విలువ 83.12గా ఉంది. సెన్సెక్స్‌లో టెక్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎన్టీపీసీ, ఇండస్ ఇండ్ బ్యాంకు ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్‌షేర్లు లాభపడ్డాయి. బలహీన ఫలితాలు వెల్లడించిన టెక్ మహీంద్రా షేర్లు ఒక దశలో ఆరు శాతం మేర క్షీణించాయి. ఇతర ఐటి స్టాక్స్ ప్రభావం కూడా ఉంది.

మరో వైపు అమెరికా బాండ్ రాబడులు పెరగడం విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల విక్రయాలు కొనసాగడం సూచీలపై ప్రభావం చూపింది. డెరివేటివ్ కాంట్రాక్టుల గడువు నేటితో ముగుస్తున్నా లాంగ్ వీకెండ్ కారణంగా ట్రేడర్లు పొజిషన్లు తీసుకోడంతో అప్రమత్తంగా వ్యవహరించడం కూడా మరో కారణంగా నిలిచింది. ఆసియా మార్కెట్లు మిశ్రమ ఫలితాలతో ముగిసాయి.

మూరోప్ మార్కెట్లలో కూడా ఇదే ధోరణి కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్‌క్రూడ్ 81.13 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతుండగా బంగారం ఔన్స్ 2018 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## రూ.500 కోట్లు విలువైన షేర్లు గిఫ్ట్ విప్రో!

**ముంబై, జనవరి 25:** విప్రో ప్రస్తుతం దేశంలోని టాప్ ఐటి సేవల కంపెనీల్లో ఒకటిగా ఉన్న సంస్థ ఇతర వ్యాపారాలను కూడా కొనసాగిస్తోంది. ఐటి కంపెనీ స్థాపించిన వ్యవస్థాపకుడు అజీమ్ ప్రేమ్‌జీ తాజాగా సంచలననిర్ణయం తీసుకున్నారు. రూ.500 కోట్లు విలువైన షేర్లను బహుమతిగా ఇస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఇది కంపెనీ మొత్తం ఈక్విటీ షేర్లలో దాదాపు 0.2 శాతం మాత్రమే. వీటిని తన ఇద్దరు కుమారులైన రిషద్, తారిఖ్‌లకు అందిస్తున్నట్లు స్టాక్ మార్కెట్లకు వెల్లడించడంతో విషయం వెలుగు లోకి వచ్చింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ప్రేమ్‌జీ తన ఇద్దరు కుమారులకు ఒక్కొక్కరికి 51 లక్షల విప్రో ఈక్విటీ షేర్లను తాజా గిఫ్ట్ రూపంలో అందించినట్లు వెల్లడైంది. ప్రస్తుతం కుమారులు రిషద్ ప్రేమ్‌జీ విప్రోచైర్మన్‌గా కొనసాగుతుండగా, విప్రో ఎంటర్‌ప్రైజెస్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తారిఖ్‌ప్రేమ్‌జీ ఉన్నారు. తాజా బదిలీ తర్వాత అజీమ్‌ప్రేమ్‌జీకి కంపెనీలో 4.3శాతం, రిషద్ అండ్ తారిఖ్‌లకు 0.03శాతం చొప్పునవాటాలున్నాయి. గతవారం విప్రోకంపెనీ తన మూడోత్రైమాసిక ఆర్థిక ఫలితాలను వెలువరించింది. అంతర్జాతీయంగా కొనసాగుతున్న వ్యాపారమందగమనం నేపథ్యంలో కంపెనీ మార్కెట్లు ఊహించిన అంచనాలను అందుకోలేకపోతున్నాయి. ఈ క్రమంలో గురువారం స్టాక్ ధర ఎన్ఎస్ఇలో స్వల్ప నష్టంతో రూ.473.80 వద్ద ట్రేడింగ్ కొనసాగించింది.

## 3 లక్షల కోట్ల డాలర్ల క్లబ్‌లోకి మైక్రోసాఫ్ట్..

**వాషింగ్టన్, జనవరి 25:** ప్రముఖ టెక్ సంస్థ మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ మూడు లక్షల కోట్ల డాలర్లు దాటింది. ప్రపంచంలో ఈ కీలక మైలురాయిని దాటిన రెండో కంపెనీ ఇది. కంపెనీ షేరు విలువ బుధవారం 1.3 శాతానికిపైగా పెరిగి 404 డాలర్లకు చేరడంతో ఈ రికార్డు నమోదైంది. ఐఫోన్ల తయారీ సంస్థ యాపిల్ గతేడాది జూన్‌లో మూడు లక్షల కోట్ల డాలర్ల మార్కెట్ విలువ సాధించిన తొలి కంపెనీగా నిలిచింది. బుధవారం ఓ దశలో ఆపిల్‌ను దాటేసిన మైక్రోసాఫ్ట్, షేర్లు కుంగడంతో తిరిగి దిగొచ్చింది. 2023లో మైక్రోసాఫ్ట్ షేరు ధర 57శాతానికిపైగా పుంజుకుంది. ఆ జోరు ఈ యేడాది కూడా కొనసాగుతోంది. జనవరిలో ఇప్పటి వరకు ఏడు శాతానికిపైగా లాభపడింది. అదే సమయంలో నాస్‌డాక్ 100 సూచీ 4.6శాతం పెరిగింది. కృత్రిమ మేధపై మైక్రోసాఫ్ట్ పెట్టుబడులే స్టాక్ రాణించ డానికి కారణమని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఓపెన్ ఏఐతో కలిసి ఇప్పటికే ఈ కంపెనీ కొత్త ఏఐ టూల్స్‌ను తీసుకొచ్చిన



విషయం విదితమే. రానున్న రోజుల్లో మరిన్ని అత్యాధునిక ఏఐ ఆవిష్కరణలపైనా పరిశోధనలు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు కంపెనీ పనితీరుపై బలమైన విశ్వాసంతో ఉన్నారని నిపుణుల అంచనా. త్వరలో మైక్రోసాఫ్ట్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించనుంది.

## మూడు రెట్లు పెరిగిన పిఎన్‌బి నికరలాభం

**ముంబై, జనవరి 25:** పంజాబ్ నేషనల్ బ్యాంకు మూడోత్రైమాసికంలో మంచి లాభాలు ఆర్జించింది. మూడురెట్లు పెరిగి 2223 కోట్ల రూపాయలు ఆర్జించినట్లు బ్యాంకు ప్రకటించింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో బ్యాంకు కేవలం 629 కోట్లు మాత్రమే ఆర్జిస్తే ఈఏడాది మూడురెట్లు పెరిగాయి. బ్యాంకు మొత్తం ఆదాయం 29,962 కోట్ల రూపాయలుగా ఉంది. అదేగత ఏడాది ఇదే కాలంలో 25,722 కోట్లరూపాయలకు చేరింది. బ్యాంకు నికరవడ్డీ ఆదాయం కూడా 22,384 కోట్లనుంచి 27,289 కోట్ల రూపాయలకు పెరిగినట్లు బ్యాంకు స్టాక్ ఎక్చేంజిలకు నివేదిక ఇచ్చింది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 6.24శాతంపెరిగి డిసెంబరు త్రైమాసికంలో మంచి పరిపుష్టినిసూచించాయి. అదే గత ఏడాది మూడో త్రైమాసికంలో 9.76 శాతంగా ఉంది. అలాగే నికర నిరర్థక ఆస్తులు లేదా రానిబాకీలు కూడా 3.30 శాతం నుంచి 0.96 శాతానికి దిగివచ్చాయని బ్యాంకు తెలిపింది. బ్యాంకు చేపట్టిన ఆర్థిక క్రమశిక్షణ, హేతుబద్ధీకరణ కార్యాచరణ మంచి ఫలితాల నిచ్చింది.








Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.